మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు ri.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 18 బుధవారం | డిసెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 93





# జేపీసీకి జమిలి

- బిల్లుల అధ్యయనానికి జేపీసీకి పంపుతామని కేంద్రం ప్రతిపాదన
- జమిలి ఎన్నికల బిల్లులను వ్యతిరేకిస్తూ విపక్షాల నిరసన
- సభా కార్యక్రమాలను అడ్డుకున్న విపక్ష ఎంపీలు
- విపక్ష ఎంపీల నిరసనల మధ్య ఓటింగ్ నిర్వహించిన స్పీకర్
- జేపీసీ పంపడానికి అనుకూలంగా 269,వ్యతిరేకంగా 198 ఓట్లు

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

జమిలి ఎన్నికల నిర్వహణ కోసం రాజ్యాంగ సవరణకు ఉద్దేశించిన రెండు బిల్లుల్ని మంగళవారం ఉదయం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లోక్ సభలో ప్రవేశపెట్టారు. అనంతరం నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. జమిలి ఎన్నికల బిల్లుల్ని వ్యతిరేకిస్తూ విపక్షాలు నిరసనలకు దిగాయి. సభా కార్యకలాపాల్ని అడ్డుకున్నాయి. అయితే ప్రభుత్వం జేపీసీకి పంపుతామని ప్రతిపాదించింది. దీన్ని కూడా విపక్షాలు వ్యతిరేకించాయి. దశలో బిల్లులు ప్రవేశపెట్టడం, జేపీసీకి పంపడంపై డివిజన్ ఓటింగ్ కోరాయి.

దీంతో స్పీకర్ ఓటింగ్ నిర్వహించారు. ఇందులో లోక్ సభలో జమిలి బిల్లు ప్రవేశపెట్టడం, జేపీసీకి పంపడానికి అనుకూలంగా 269 ఓట్లు రాగా.. వ్యతిరేకిస్తూ 198 మంది ఎంపీలు ఓటేశారు. అనంతరం

# ఏపీలో రిజిస్ట్రేషన్ విలువల పెంపు

- కొత్త సంవత్సరం నుంచి ప్రజలపై బాదుడు
- జనవరి 1 నుంచే అమలుకు రెడీ..!
- రిజిస్ట్రేషన్ విలువలను వాస్తవ పరిస్థితుల ఆధారంగా సవరించేందుకు నిర్ణయం
- జిల్లా జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలోని కమిటీల ప్రతిపాదనల స్వీకరణ
- రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువలు 10 నుంచి 15 శాతం పెరిగే ఛాన్స్

2



అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీలో ఆరు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సవరించేందుకు పలు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా గత ప్రభుత్వంలో అడ్డగోలుగా మార్చేసిన రిజిస్ట్రేషన్ విలువలను వాస్తవ పరిస్థితుల ఆధారంగా సవరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రభుత్వం ఇప్పటికే రిజిస్ట్రేషన్ల విలువలపై కసరత్తు ప్రారంభించింది. ఈ కసరత్తు నెలాఖరు కల్లా పూర్తి చేసి జనవరి 1 నుంచి కొత్త విలువలను అమల్లోకి తీసుకురానుంది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ విలువలు ప్రస్తుతం అశాస్త్రీయంగా ఉన్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా గత ప్రభుత్వంలో తమకు నచ్చిన ప్రాంతాల్లో వైసీపీ నేతలు రిజిస్ట్రేషన్ల విలువను వాస్తవ పరిస్థితులకు భిన్నంగా పెంచేసినట్లు భావిస్తోంది. దీంతో అలా జరిగిన చోట తిరిగి వాస్తవ పరిస్థితుల ఆధారంగా పెంచడం లేదా తగ్గించడం చేయాలని నిర్ణయించిది. ఇందుకోసం జిల్లా జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలోని కమిటీలు ఇచ్చే ప్రతిపాదనల ఆధారంగా మార్పులు చేస్తారు. ‘ ఇలా జిల్లా కమిటీలు ఆమోదించిన ప్రతిపాదనలు ఈ నెల 20 కల్లా సబ్ రిజిస్ట్రార్

# ఏ క్షణమైనా.. కేటీఆర్ అరెస్ట్?



- హైదరాబాద్‌లో కార్ రేసుకు సంబంధించి ఉల్లంఘనలు
- నిర్వహణ సంస్థకు విదేశీ కరెన్సీ రూపంలో, ఒప్పందానికి ముందే నిధులు చెల్లింపు
- కేటీఆర్ సూచన మేరకే నిర్వహణ సంస్థకు నిధుల మళ్లింపు
- కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ న్యాయ నిపుణుల సలహా
- కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు గవర్నర్ ఆమోదం
- సిఐడీ విచారణ జరిగితే కేటీఆర్ అరెస్ట్ ఖాయమేనన్న ప్రచారం
- మంత్రులు కూడా అరెస్టు పక్కా అని ప్రకటనలు

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం నమోదు కాబోతుందా అంటే అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు.
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

# నేడు టీడీపీలోకి ఆళ్ల నాని

- ఏలూరులో టీడీపీ శ్రేణుల్లో అసంతృప్తి జ్వాలలు..!
- భగ్గుమంటున్న ఏలూరు టీడీపీ శ్రేణులు
- టీడీపీ ఎమ్మెల్యే చంటి సైతం ఆగ్రహం
- భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కాపునేత అయిన ఆళ్లనానికి టీడీపీ శ్రేణులు రెడ్ కార్పెట్

2



ఏలూరు-నవభూమిబ్యూరో

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా పనిచేసిన ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని.. అధికారం కోల్పోయాక ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. వ్యక్తిగత కారణాలతో రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. అయితే తాజాగా మనసు మార్చుకుని టీడీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు టీడీపీ అధిష్టానంతో జరిపిన చర్చలు కూడా ఫలించడంతో రేపు ఆ పార్టీలో చేరబోతున్నారు.

## నాకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే

- బాంబు పేల్చిన కీలక నేత అంజన్‌కుమార్ యాదవ్
- ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలోనే వ్యాఖ్యలు
- వివాదం పెద్దది కావడంతో వెళ్లిపోయిన దీపాదాస్

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

కాంగ్రెస్ పార్టీ అంటేనే మహాసముద్రం. కాంగ్రెస్ పార్టీలో ఎవరైన ఉన్నది ఉన్నట్టు మాట్లాడే స్వేచ్ఛ ఉంటోంది. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కూడా ఇలాంటి ఘటనే ఒకటి వెలుగు చూసింది. తనకు మంత్రి పదవి కావాలని కీలక నేత ఒకరు బహిరంగంగానే వ్యాఖ్యానించడం ఇప్పుడు సంచలనంగా మారింది. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ మంత్రి పదవి కావాలని చెప్పి తన మనసులోని మాట బయటపెట్టారు. ఇంకా చెప్పాలంటే ఆయన తనకు మంత్రి ఇవ్వాల్సిందే అని పట్టుబట్టారు. గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో అంజన్ కుమార్ యాదవ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. ఆయనకు కుమారుడు అనిల్‌కు రాజ్యసభ పదవి అప్పగించారు. అయినప్పటికీ అంజన్ కుమార్ యాదవ్ మంత్రి పదవి కావాలని డిమాండ్ చేస్తున్నారు. కుమారుడుకు రాజ్యసభ ఇస్తే తనకు మంత్రి పదవి ఇవ్వరా అంటూ అంజన్ కుమార్ యాదవ్ పార్టీ అధిష్టానాన్ని ప్రశ్నిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ముఖ్య

## ఆళ్లగడ్డ కేంద్రంగా మంచు పాలిటిక్స్

- అత్తారింటికి వచ్చిన మంచు మనోజ్
- ఆళ్లగడ్డలో వివిధ కార్యక్రమాల్లో మనోజ్ దంపతులు
- జనసేనలో చేరేందుకు సన్నాహాలు
- వివాదాల నేపథ్యంలో కొద్దిరోజులు ఆగాలని జనసేన నేత పవన్ సూచించినట్లు వినికిడి

2



కర్నూలు-నవభూమిబ్యూరో

ప్రముఖ నటుడు మంచు మనోజ్.. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో అడుగు పెట్టారు. భార్య భూమా మౌనిక రెడ్డి, కుమార్తె దేవసేనతో కలిసి సుదీర్ఘ విరామం తరువాత అత్తగారింటికి వచ్చారు. మాజీ మంత్రి భూమా శోభా నాగిరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆమె సమాధికి నివాళి అర్పించారు. ఈ ఉదయం ఆళ్లగడ్డ సమీపంలోని ప్రఖ్యాత అహోబిళం లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయాన్ని సందర్శించారు మంచు మనోజ్- భూమా మౌనిక రెడ్డి. పిల్లలతో కలిసి ఆలయానికి వెళ్లారు. దిగువ అహోబిళంలో లక్ష్మీనరసింహుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆ సమయంలో వారి వెట భూమా విఖ్యాత్ రెడ్డి ఉన్నారు. మంచు మనోజ్- మౌనిక రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం చేయబోతోన్నారంటూ వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. వారిద్దరూ జనసేన పార్టీలో చేరుతారని, వచ్చే ఎన్నికల్లో మనోజ్ లేదా మౌనిక రెడ్డి జనసేన అభ్యర్థిగా పోటీ చేయడం దాదాపుగా ఖాయం కావచ్చనే ప్రచారం నంద్యాల జిల్లా రాజకీయాల్లో జోరుగా సాగుతోంది. జనసేనతో భూమా కుటుంబానికి సత్సంబంధాలు సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న విషయం తెలిసిందే. 2009 నాటి ఎన్నికల్లో శోభా నాగిరెడ్డి.. ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా

## త్వరలోనే పల్లాకు మంత్రి పదవి!

2

- ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు మంత్రి యోగం
- పార్టీ పరంగా చూపించిన దూకుడు, సభ్యత్వాల నమోదులో సాధించిన రికార్డు
- బీసీ నాయకుడుగా ఉన్న పల్లాకు మంత్రి పదవి ఇవ్వాలన్న ఆలోచన
- పార్టీపరంగా మరింత జోష్ పెంచేందుకు అవకాశం ఉంటుందని సీఎం భావన



అమరావతి-నవభూమిబ్యూరో

పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు మంత్రి పదవి దక్కనుందని తెలుస్తోంది. ఆయనను కూడా నాగబాబుతో పాటే మంత్రివర్గంలోకి తీసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం. ఆశ్చర్యకరంగా ఉన్నా.. ఇది నిజమేనని అంటున్నారు టీడీపీ నాయకులు. రాష్ట్ర మంత్రి వర్గంలోకి కొత్తగా కొందరిని తీసుకునేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించినట్టు పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. వాస్తవానికి మంత్రి వర్గంలో సీఎం చంద్రబాబు కాకుండా.. 25 మంది మంత్రులు ఉంటారు. అయితే.. మొత్తంగా 25 మంది ఉన్నారు. దీంతో ఒక సీటు ఖాళీగా ఉంది. దీనిని ఇప్పుడు జనసేన నాయకుడు నాగబాబుతో ఫిల్ చేయనున్నారు. అంటే.. ఇక, మంత్రి వర్గం పూర్తిగా ఫిల్ అయిపోయింది. అయినప్పటికీ.. పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా

## హైడ్రా వచ్చాక వెలిసిన అక్రమ కట్టడాలపైనే నజర్

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజా ప్రకటన..!!
- మూసాపేట కాముని చెరువు,మైసమ్మ చెరువులసందర్శన. వీటిపై అక్రమకట్టడాలపై ఆరా
- పూర్తిస్థాయి నివేదికలను అందజేయాలని అధికారులకు ఆదేశం



హైదరాబాద్-నవభూమిబ్యూరో

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్.. ఈ మధ్యాహ్నం హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఆక్రమణలకు గురవుతున్నాయంటూ ఫిర్యాదులు అందిన చెరువులను సందర్శించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులతో కలిసి అక్కడి తాజా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపటి కిందటే మూసాపేట్‌లోని కాముని చెరువు, మైసమ్మ చెరువులను సందర్శించారు. చెరువు స్థలం, బఫర్ జోన్, ఫుల్ ట్యాంక్ లెవెల్ పరిధి వంటి నిబంధనలను ఉల్లంగిస్తూ నిర్మించిన కట్టడాల గురించి ఆరా తీశారు. దీనికి సంబంధించిన పూర్తిస్థాయి నివేదికలను అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువు ఆక్రమణలకు గురవుతోందని నిర్ధారించారు. ’ అనంతరం విలేకరులతో మాట్లాడారు. కాముని చెరువు ఆక్రమణలకు గురవుతోందంటూ అందిన ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని దీన్ని సందర్శించడానికి వచ్చామని అన్నారు. చెరువు పక్కనే గుడిని నిర్మించారని, అలాగే- భవన నిర్మాణాలకు సంబంధించిన వ్యర్థాలను తెచ్చి చెరువును పూడ్చుతున్నారని రంగనాథ్ చెప్పారు. కాముని చెరువును ఆనుకుని గతంలో నిర్మితమైన ఇళ్లను తాము ఎట్టి పరిస్థితుల్లనూ కూలగొట్టబోమని, ఈ ఏడాది జులై తరువాత అంటే- హైడ్రా మనుగడలోకి వచ్చిన తరువాత వెలిసిన కట్టడాలను మాత్రం కూల్చివేస్తామని రంగనాథ్ తెలిపారు. ఈ విషయంలో అనుమతులు ఉన్నప్పటికీ కూల్చివేతలు తప్పవని తేల్చి చెప్పారు. అనుమతులు ఉన్నా కూడా ఈ ఏడాది జులై తరువాత నిర్మించిన కట్టడాలను కూల్చివేయాల్సిందేనంటూ ప్రభుత్వం స్పష్టం చేసిందని, ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న వాటినీ తొలగించక తప్పదని రంగనాథ్ అన్నారు. చెరువులను పరిరక్షించడానికి ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలకు అనుగుణంగా తాము పని చేస్తామని పేర్కొన్నారు.

## శబరిమల సన్నిధానంలో భక్తుడి ఆత్మహత్య



శబరిమల-నవభూమిబ్యూరో

స్వామివారిని దర్శించుకోవడానికి ఏపీ, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు శబరిమలకు తరలి వెళ్తోన్నారు. ఈ పరిణామాల మధ్య శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానంలో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. మాలధారణ చేసిన ఓ భక్తుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆయన పేరు కుమారస్వామి. వయస్సు 40 సంవత్సరాలు. కర్ణాటకలోని దక్షిణ బెంగళూరు జిల్లా కనకపురకు చెందిన భక్తుడాయన. సోమవారం సాయంత్రం సన్నిధానం నుంచి మాలికాపురం వైపు వెళ్లే ఫ్లైఓవర్ పైనుంచి కిందికి దూకి బలవన్మరణానికి పాల్పడ్డారు. సుమారు 30 అడుగుల పైన ఉన్న ఈ ఫ్లైఓవర్ పైనుంచి కిందికి దూకడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన కాళ్లు, చేతులు విరిగాయి. ఎముకలు చిట్లిపోయాయి. తోటి భక్తుల సహాయంతో ఆలయ భద్రత సిబ్బంది హుటాహుటిన ఆయనను సన్నిధానంలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్య సహాయం కోసం కొట్టాయం మెడికల్ కాలేజీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అర్ధరాత్రి దాటిన తరువాత మరణించారు. %=వఞశీఎఎవఅవమ ఖీశీతీ<sup></sup>శీబ% “త్వరలో నవ పంచమ రాజయోగం ఇస్తుంది వీరికి అఖండ ధనయోగం!” చాలాకాలంగా కుమారస్వామి అనారోగ్యంతో బాధపడుతున్నాడని, మానసిక స్థిరత్వాన్ని కోల్పోయారని తెలుస్తోంది. అయ్యప్ప స్వామిని దర్శించుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందనే ఉద్దేశంతో ఆయన అయ్యప్ప మాల ధరించారని, ఆయనతో పాటు వచ్చిన కర్ణాటక భక్తులు చెబుతున్నారు.



## సంధ్య థియేటర్ ఇక గతమేనా..



హైదరాబాద్-నవభూమి:సంచలనంగా మారిన సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు ఊహించని మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆ తర్వాత మధ్యంతర బెయిల్ రావడంతో విడుదల చేశారు. బన్నీ బెయిల్ రద్దు కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించాలని హైదరాబాద్ పోలీసులు నిర్ణయించారు. ఇదే సమయంలో కేసులో ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. సంధ్యా థియేటర్ యాజమాన్యానికి చిక్కడపల్లి పోలీసులు షాక్ ఇచ్చారు. థియేటర్ లైసెన్స్ పై షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

ఇక క్లోజేనా?

సంధ్య థియేటర్ నిర్వహణ లోపాలపై వివరణ ఇవ్వాలంటూ షోకాజ్ నోటీసు జారీ చేశారు పోలీసులు. ఒక మహిళ మరణానికి దారి తీసిన ఘటనపై సినిమాటోగ్రాఫ్ లైసెన్స్‌ను ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని అడిగారు. 10 రోజుల్లోపు వివరణ ఇవ్వాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. సంధ్య 70ఎంఎంతో పాటు సంధ్య 35ఎంఎం థియేటర్లు ఒకే ప్రాంగణంలో ఉన్నాయి. వీటి ఎంట్రీ, ఎగ్జిట్ కూడా ఒకే వైపు ఉన్నాయి. ఎంట్రీ, ఎగ్జిట్‌లను సూచించే సరైన సైన్ బోర్డులు లేవు. దీంతో పాటు థియేటర్ నిర్వహణలో పలు లోపాలను గమనించారు పోలీసులు. తాజా నోటీసులతో థియేటర్ క్లోజేనా అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## సంధ్య థియేటర్ ఇక గతమేనా..



హైదరాబాద్-నవభూమి: సంచలనంగా మారిన సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు ఊహించని మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆ తర్వాత మధ్యంతర బెయిల్ రావడంతో విడుదల చేశారు. బన్నీ బెయిల్ రద్దు కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించాలని హైదరాబాద్ పోలీసులు నిర్ణయించారు. ఇదే సమయంలో కేసులో ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. సంధ్యా థియేటర్ యాజమాన్యానికి చిక్కడపల్లి పోలీసులు షాక్ ఇచ్చారు. థియేటర్ లైసెన్స్ పై షోకాజ్ నోటీసులు ఇచ్చారు.
ఇక క్లోజేనా?..సంధ్య థియేటర్ నిర్వహణ లోపాలపై వివరణ ఇవ్వాలంటూ షోకాజ్ నోటీసు జారీ చేశారు పోలీసులు. ఒక మహిళ మరణానికి దారి తీసిన ఘటనపై సినిమాటోగ్రాఫ్ లైసెన్స్‌ను ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని అడిగారు. 10 రోజుల్లోపు వివరణ ఇవ్వాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. సంధ్య 70ఎంఎంతో పాటు సంధ్య 35ఎంఎం థియేటర్లు ఒకే ప్రాంగణంలో ఉన్నాయి. వీటి ఎంట్రీ, ఎగ్జిట్ కూడా ఒకే వైపు ఉన్నాయి. ఎంట్రీ, ఎగ్జిట్‌లను సూచించే సరైన సైన్ బోర్డులు లేవు. దీంతో పాటు థియేటర్ నిర్వహణలో పలు లోపాలను గమనించారు పోలీసులు. తాజా నోటీసులతో థియేటర్ క్లోజేనా అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## విద్యార్థులే టీచర్లుగా మారి పాఠాలు.. ఈ స్కూల్‌లో ఈ వింత పరిస్థితికి కారణం ఇదే

**యాదాద్రి భువనగిరి-నవభూమి:** జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేజీబీవీ స్కూల్‌లో విద్యార్థులే టీచర్ల అవతారం ఎత్తారు. ఉపాధ్యాయులుగా మారి పిల్లలకు పాఠాలు భోదిస్తున్నారు. మోడల్ స్కూల్ టీచర్లు సమ్మెకు దిగడంతో.. క్లాస్ లీడర్లు తరగతి గదులు నిర్వహిస్తున్నారు. పై క్లాస్ విద్యార్థులు దిగువ క్లాస్ విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు.ఆ స్కూల్‌లో విద్యార్థులే టీచర్లుగా మారారు. పదో తరగతి విద్యార్థులు.. తొమ్మిదో తరగతి విద్యార్థులకు.. తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఇలా పై క్లాస్ స్టూడెంట్స్.. దిగువ తరగతి విద్యార్థులకు పాఠాలు భోదిస్తున్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్‌లో ఈ దృశ్యాలు కనిపించాయి. అయితే స్కూల్‌లో సెల్ఫ్ గవర్నమెంట్ డే నో.. మరో ఈవెంట్‌లో భాగంగానో పిల్లలు టీచర్లుగా మారలేదు. అక్కడ స్కూల్ టీచర్లు సమ్మెకు దిగటంతో ఆ పరిస్థితి ఎదురైంది.గత వారం రోజులుగా.. కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు సమ్మెకు దిగారు. దీంతో దిగటంతో గత్యంతరం లేక విద్యార్థులే టీచర్లుగా మారి పాఠాలు చెబుతున్నారు. పరీక్షలు దగ్గర పడుతుండటం, అకాడమిక్ సిలబస్ పూర్తి చేసేందుకు పై తరగతుల విద్యార్థులు దిగువ తరగతుల విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. ఉపాధ్యాయులు సమ్మె విరమించి పాఠాలు చెప్పే పరిస్థితి లేకపోటంతో విద్యార్థులే టీచర్లుగా మారారు.

**ఉపాధ్యాయుల సమ్మె ఎందుకు..?**

తెలంగాణ మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న కో ఆర్డినేటర్లు, ఈఐఆర్పీలు, మెసెంజర్లు, స్కూళ్లలో పనిచేస్తున్న సీఆర్పీలను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగభద్రత కల్పించాలని ఉపాధ్యాయులు సమ్మెకు దిగారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు నుంచి గత 20 ఏళ్లుగా.. అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తున్నామని వారు వాపోతున్నారు. కనీస పే స్కేల్, ఆరోగ్య భీమా కల్పించి, విధి నిర్వహణలో మరణించిన వారికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించటంతో పాటుగా.. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వేతనం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎక్కడిక్కడ సమ్మె చేస్తున్నారు. గత వారం రోజులుగా ఉపాధ్యాయులు సమ్మె చేస్తుండగా.. వారికి ఉపాధ్యాయులు మద్దతు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే పాఠశాలల్లో తరగతులు జరగటం లేదు. దీంతో కొన్ని రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులే టీచర్లుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు.

## భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాం: హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్య

**హైదరాబాద్-నవభూమి:**మల్లు భట్టి విక్రమార్క తెలంగాణకు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నామని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ఆయన సీఎం అవుతారని జోస్యం చెప్పారు. లగచర్ల ఘటనకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈరోజు నల్లటి దుస్తులు ధరించి, చేతులకు బేడీలు వేసుకొని అసెంబ్లీకి వచ్చారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హరీశ్ రావు శాసనసభ ప్రాంగణంలో మాట్లాడుతూ... గత పదేళ్లలో తమ ప్రభుత్వం రూ.7 లక్షల కోట్ల అప్పు చేసినట్టు కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ ఈ ఒక్క ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. ఇలాగే చేస్తూ వెళితే ఐదేళ్లలో రూ.6.36 లక్షల కోట్ల అప్పు అవుతుందన్నారు.

## రేవంత్ రెడ్డి పేరు మరిచిపోయినంత మాత్రాన అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్

**హైదరాబాద్-నవభూమి:**పుష్ప-2 విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును మరిచిపోవడమే సినీ నటుడు అల్లు అర్జున్ చేసిన తప్పా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సీఎం పేరును మరిచిపోయినంత మాత్రాన అరెస్ట్ చేస్తారా? అని నిలదీశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాలను 15 రోజులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తొలుత ప్రజాసమస్యలపై చర్చిద్దామని ప్రభుత్వానికి సూచించారు.స్కాములు, ఫార్ములా (ఈ-కార్ రేసింగ్‌ను ఉద్దేశించి) అంటున్నారని వాటిపై కూడా చర్చిద్దామన్నారు. వీటిని చర్చించాల్సింది కేబినెట్ సమావేశంలో కాదని... అసెంబ్లీలో అన్నారు. రాష్ట్రంలోని ప్రతి సమస్యపై చర్చించేందుకు తాము సిద్ధమన్నారు. ఇందులో భాగంగా అవినీతి ఆరోపణలపై చర్చకు కూడా సిద్ధమే అన్నారు.

## ఆ ఘటనపై శాసన మండలిలో మాట్లాడతా: తీన్మార్ మల్లన్న..



**హైదరాబాద్-నవభూమి:** సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్‌ను చూసేందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , హైదరాబాద్ సీపీ ఆనంద్ విడివిడిగా కిమ్స్ ఆస్పత్రికి చేరుకున్నారు. బాలుడి పరిస్థితి గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. సీపీ ఆనంద్‌తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ సెక్రటరీ క్రిస్టినా సైతం ఆస్పత్రికి వెళ్లారు. కాగా, డిసెంబర్ 04న పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్యా థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో శ్రీతేజ్ తల్లి రేవతి తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ రేవతి మృతి చెందగా.. బాలుడు ప్రాణాలతో పోరాడుతున్న సంగతి తెలిసిందే.

రేపే మాట్లాడతా..

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. " శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా క్రిటికల్‌గానే ఉంది. బాలుడు ఇంకా స్పృహలోకి రాలేదు. చికిత్స గురించి వైద్యుల్ని అడిగితే ఎప్పుడు కోలుకుంటాడో చెప్పలేమని అంటున్నారు. అందరూ నటుడు అల్లు అర్జున్‌ను కలుస్తున్నారు గానీ, అసలు కలవాల్సింది గాయపడిన శ్రీతేజ్‌ను కదా. అల్లు అర్జున్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరెస్టు చేయించారని ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి అవాస్తవ ప్రచారాలను సినిమా వాళ్లు బంద్ పెట్టాలి. రేపు (బుధవారం) శాసన మండలిలో ఈ విషయంపై మాట్లాడతాను. అందుకే ఇవాళ శ్రీతేజ్ కుటుంబసభ్యులను కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నా. పుష్ప-2కు భారీ కలెక్షన్లు వచ్చాయని విన్నా. అందులో 10 శాతమైనా శ్రీతేజ్ కుటుంబానికి ఇవ్వాలి. ఇక మీదట బెనిఫిట్ షో విషయంలో ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంటుంది. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాని" చెప్పారు.

బన్నీకి షాక్..

కాగా, సంధ్యా థియేటర్ తొక్కిసలాట కేసులో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు హైదరాబాద్ పోలీసులు మరో షాక్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బన్నీకి హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టుకు పోలీసులు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో క్వాష్ పిటిషన్‌పై వాదనల్లోనే బన్నీకి హైకోర్టు బెయిల్ ఇచ్చింది. దీంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. దీనిపై పోలీసులు నేరుగా సుప్రీంకోర్టుకు వెళ్లనున్నారు. ఒకవేళ అత్యున్నత న్యాయస్థానానికి పోలీసులు వెళ్తే అల్లు అర్జున్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేడి చూడాల్సిందే.

## పేర్ని జయసుధ గోడౌన్‌లో 3 వేల బస్తాలు కాదు: 4,840 బస్తాలు మాయం

- **తెనాలిలో నాదెండ్ల మనోహర్ ప్రెస్ మీట్**
- **జేఎస్ గోడౌన్‌లో బియ్యం మాయంపై లోతుగా విచారణ చేస్తున్నట్టు వెల్లడి**
- **రేషన్‌బియ్యం స్మగ్లింగ్ చేస్తే పిడియాక్ట్ కింద కేసులు పెడతామని హెచ్చరిక**



**తెనాలి-నవభూమి:** వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని భార్య పేర్ని జయసుధ యజమానిగా ఉన్న జేఎస్ గోడౌన్ లో రేషన్ బియ్యం మాయం ఘటనలో పోలీస్, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖలు లోతుగా విచారణ జరుపుతున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహారం శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్రజలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి ఆధారాలను నాశనం చేయాలని చూస్తున్నారని తెలిపారు.

మాయమైన బియ్యానికి డబ్బు కడితే సరిపోతుందని అనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. పేర్ని జయసుధ పేరిట ఉన్న గోడౌన్ లో 3 వేల బస్తాలు కాదు... 4840 బస్తాలు మాయం అయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వంలో బాధ్యత కలిగిన పదవిలో ఉండి... ప్రజలు అప్పగించిన బాధ్యత ఎంత దారుణంగా నిర్వర్తించారో సాక్ష్యాధారాలతో ప్రజల ముందుపెడతామని అన్నారు.

**ముగ్గురు సభ్యులతో కమిటీ వేశాం**

అసలు జేఎస్ గోడౌన్స్ లో స్టాక్ ఎంత ఉంది...? అనే సమాచారాన్ని స్టాక్ రిజిస్టర్ బట్టి ప్రాథమిక సమాచారాన్ని జాయింట్ కలెక్టర్ నుంచి డిసెంబర్ 4వ తేదీన తెప్పించుకున్నాం. డిసెంబర్ 10న సివిల్ సప్లైస్ ఎండీ చట్టప్రకారం డబుల్ పెనాల్టీ వేయాలని, జేఎస్ గోడౌన్ ను బ్లాక్ లిస్టులో ఉంచాలని నిర్ణయించి, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**రిజిస్టర్ ట్యాంపర్ చేసే ప్రయత్నం**

వేబ్రిడ్జ్ లో టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల పొరపాటున స్టాక్ తగ్గింది అని జేఎస్ యాజమాన్యం చెబుతోంది. వీళ్లు మరిచిపోయారో... లేక విచారణలో బయటకు రాదని అనుకుంటున్నారో కానీ... విచారణలో అన్నీ బయటికి వస్తాయి. పక్కనే ఉన్న సత్య వేర్ హౌస్ టెక్నికల్ ప్రాబ్లమ్ ఉందనిగానీ, స్టాక్ తగ్గిందని చెప్పలేదు.

స్టాక్ రిజిస్టర్, లారీ వేబ్రిడ్జ్ ను ట్యాంపర్ చేసి ఆధారాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దీనిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ రిజిస్టర్ అయింది. అందిన రిపోర్టు ప్రకారం 243 మెట్రిక్ టన్నులు అంటే 4840 బస్తాలు తగ్గాయని నిర్ధారణ అయ్యింది. జేఎస్ గోడౌన్ 2021లో పౌర సరఫరాల శాఖకు అప్పగించారు. అటువంటి గోడౌన్ లో 243 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దారి మళ్లించారు. లెక్కలతో సబంధం లేకుండా ప్రజల సొమ్ము స్వలాభం కోసం దారి మళ్లించారు... అని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు.

## విష్ణుపై మనోజ్ ఆరోపణలు నిజం కావు

- **పోలీసులకు మోహన్‌బాబు సతీమణి నిర్మల లేఖ**

**హైదరాబాద్-నవభూమి:**జనరేటర్‌లో పంచదార కలపలేదంటూ మోహన్ బాబు భార్య సంచలన లేఖ! ఈ సందర్భంగా... ఎస్.హెచ్.ఓ., పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ కు లేఖ రాస్తూ.. కాపీ టు అసిస్టెంట్ కమిషనర్, మహేశ్వరం.. మహేశ్వరం డిప్యూటీ కమిషనర్, రాచకొండ పోలీస్ కమిషనర్ అని వెల్లడించారు. మోహన్ బాబు ఫ్యామిలీ వ్యవహారం ఇప్పటికే అటు మీడియాలోనూ, ఇటు ఇండస్ట్రీలోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అంటున్న వేళ.. మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... జనరేటర్‌లో పంచదార వేశారంటూ విష్ణుకో పై మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు ఆసక్తికరంగా మారిందని అంటున్న వేళ మోహన్ బాబు భార్య ఎంట్రీ ఇచ్చారు. అవును... మోహన్ బాబు ఫ్యామిలీలో వివాదాల వ్యవహారం ఇప్పుడు అత్యంత హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. మొన్నటికి మొన్న తనపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని.. తనకు ప్రాణహాని ఉందని మనోజ్ ఫిర్యాదు చేయగా.. తనకు మనోజ్ వల్ల ప్రాణహాని ఉందంటూ మోహన్ బాబు ఫిర్యాదు చేయడం తీవ్ర సంచలనం సృష్టించింది. అనంతరం ఎన్నో ట్విస్టులు చోటు చేసుకున్నాయి. లైసెన్స్ రివాల్వర్లు సరెండర్ చేయడం.. జర్నలిస్టుపై దాడి కేసులో మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదవ్వడం.. ఇటీవల తమ తల్లి బర్త్ డే రోజు కేకు ఇచ్చే నెపంతో ఇంట్లోకి వచ్చి జనరేటర్ లో పంచదార వేశారంటూ విష్ణు అండ్‌కోపై మనోజ్ ఫిర్యాదు చేయడంతో మరోసారి మొదలైందనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో తాజాగా మోహన్ బాబు భార్య మంచు నిర్మల మోహన్ బాబు స్పందించారు. ఈ సందర్భంగా... ఎస్.హెచ్.ఓ., పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ కు లేఖ రాస్తూ.. కాపీ టు అసిస్టెంట్ కమిషనర్, మహేశ్వరం.. మహేశ్వరం డిప్యూటీ కమిషనర్, రాచకొండ పోలీస్ కమిషనర్ అని వెల్లడించారు. డిసెంబర్ 14వ తేదీన తన పుట్టిన రోజు సందర్భంగా... పెద్ద కుమారుడు విష్ణు జల్ పల్లి ఇంటికి వచ్చి కేకూ తీసుకొచ్చి సెలబ్రేట్ చేశాడని... అయితే, ఇంటికి వచ్చిన మంచు విష్ణు ఫుటేజ్ ని బయటపెట్టి, గొడవ చేసినట్లు మనోజ్ లేనిపోని అభాండాలు వేసి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసిందని అన్నారు. అయితే... నా పుట్టిన రోజు సందర్భంగా విష్ణు కేక్ తీసుకొని ఇంటికి వచ్చాడు.. గదిలో ఉన్న తన సామాను తీసుకున్నాడు.. ఉన్న కొద్ది సేపు నాతో ఉండి, కేక్ కట్ చేయించి, సెలబ్రేట్ చేశాడు అని తెలిపారు. ఈ సందర్భంగా... ఆ ఇంట్లో మనోజ్ కి ఎంత హక్కు ఉందో.. విష్ణుకి అంతే హక్కు ఉందని మంచు నిర్మలా మోహన్ బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా... తన పెద్ద కుమారుడు విష్ణు ఎటువంటి దౌర్జన్యంతో కానీ, మనుషులతో కానీ ఇంట్లోకి రాలేదని.. గొడవ చేయలేదని.. మనోజ్ ఇచ్చిన ఫిర్యాదులో నిజం లేదని.. ఇంట్లో పని చేస్తున్నవాళ్లు వారికి వారే మానేశారని.. వారు పని మానేయడంలో విష్ణు ప్రమేయం ఏమాత్రం లేదని.. స్పష్టం చేశారు. దీంతో... మంచు ఫ్యామిలీలో మంటలు ఎపిసోడ్ లో తాజాగా పోలీసులకు మంచు నిర్మలా మోహన్ బాబు రాసిన లేఖ బిగ్ ట్విస్ట్ అని అంటున్నారు నెటిజన్లు. మరి ఈ వ్యవహారంలో మరెన్ని కీలక పరిణామాలు చోటూ చేసుకుంటాయనేది వేచి చూడాలి.

## చేనేత వస్త్రాల ధరలు పెంపు

**అమరావతి-నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ శాఖలు, సొసైటీలు చేనేత సహకార సంఘాల నుంచి ఆప్కో ద్వారా కొనుగోలు చేసే వస్త్రం ధరలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరేళ్ల క్రితం(2018లో) పెంచిన ధరలు ఇప్పుడు గిట్టుబాటు కావట్లేదని ఆప్కో ఎండీ ప్రభుత్వానికి విన్నవించడంతో పరిశీలించిన కూటమి ప్రభుత్వం విద్యార్థుల దుస్తుల ధరలు పెంచింది. ఇప్పటి వరకూ ప్రభుత్వ సంక్షేమ శాఖలు ఒక విద్యార్థి చొక్కా (91 సెం.మీ వస్త్రం) ధర రూ.67.10, ప్యాంట్ (137సెం.మీ వస్త్రం) రూ.143.60 చొప్పున చెల్లిస్తున్నాయి. విద్యార్థినులకు లంగా(113 సెం.మీ) ధర రూ.78.70 ఇస్తున్నాయి. ఈ ధరలు గిట్టుబాటు కావడం లేదని ఆప్కో ఎండీ చేసిన ప్రతిపాదనతో చంద్రబాబు సర్కారు విద్యార్థి చొక్కా వస్త్రం ధర రూ.98.90బీ ప్యాంట్ వస్త్రం రూ.175.40బీ విద్యార్థినుల లంగా ధర రూ.116.30కు పెంచుతూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. 2024-25 సంవత్సరానికి ఈ ధరలు వర్తిస్తాయంటూ, ఇకపై ఏటా పది శాతం చొప్పున పెంచుకోవడానికి అనుమతిచ్చింది. చేనేత కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ సంక్షేమ శాఖలు ఆప్కో ద్వారా వస్త్రం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. చేనేత వస్త్రాల ధరల పెంపుపై రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలు పెదవి విరుస్తున్నాయి. వస్త్రం ధర పెంపు తమ కోసం కాదని, పొరుగు రాష్ట్రాల్లోని వస్త్ర వ్యాపారుల కోసమని బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసి, కమీషన్ల కోసం ఇతర రాష్ట్రాల నుంచి బడి పిల్లల యూనిఫామ్ కొనుగోలు చేసిందని చెబుతున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత రాష్ట్రంలోని చేనేత కార్మికులకు నూలు, ముడిసరుకు సబ్సిడీ ధరలకు అందించి.. కార్మికులకు పని కల్పిస్తుందని ఆశిస్తే అదేమీ జరగడం లేదంటున్నారు. అధికారులకు, మంత్రికి గోడు వివరించినా పట్టించుకోవట్లేదని వాపోతున్నారు. కర్నూలు, కడప, రాజమండ్రి, శ్రీకాకుళంలాంటి జిల్లా షర్టింగ్ క్లాత్ అందుబాటులో ఉన్నా ఇప్పటికీ తెలంగాణలో కొనుగోలు చేయడం ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జేపీసీకి జమిలి

**(1వపేజీ తరువాయి)**జమిలి బిల్లుల్ని మరోసారి న్యాయమంత్రి లోక్ సభలో ప్రవేశపెట్టారు. దీంతో మధ్యాహ్నం 3 గంటల వరకూ లోక్ సభ వాయిదా పడింది. అనంతరం ఈ బిల్లులపై చర్చ కొనసాగించనున్నారు. లోక్ సభలో జమిలి ఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టిన కేంద్రం తగినంత మెజార్టీ లేకపోవడంతో వీటిని జేపీసీకి పంపేందుకు ముందే నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అందుకే బిల్లులు ప్రవేశపెట్టిన తర్వాత జేపీసీకి పంపేందుకు సిద్ధమని విపక్షాల నిరసనల మధ్యే హోంమంత్రి అమిత్ షా, న్యాయమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ స్పష్టం చేశారు. అయితే విపక్షాలు నేరుగా బిల్లులు వెనక్కి తీసుకోవాలని కోరడంతో ఓటింగ్ నిర్వహించాల్సి వచ్చింది. అయితే ఓటింగ్ లో మెజార్టీ ఎంపీలు బిల్లుల్ని జేపీసీకి పంపే విషయంలోనూ క్లారిటీ ఇచ్చేయడంతో చర్చ అనంతరం వీటిని జేపీసీకి పంపడం లాంఛనమే.

## ఏ క్షణమైనా.. కేటీఆర్ అరెస్ట్?

**(1వపేజీ తరువాయి)**కేటీఆర్ అరెస్ట్‌కు రంగం సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేటీఆర్ అధ్యక్షతన ఫార్ములా ఈ-కార్ రేసు నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో కేటీఆర్ భారీ అవినీతికి పాల్పడినట్టు కాంగ్రెస్ నేతలు మొదటి నుంచి ఆరోపిస్తున్నారు. అయితే ఈక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఫార్ములా ఈ-కార్ రేసులో భారీ అవినీతికి పాల్పడినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. దీనిలో భాగంగానే కేటీఆర్‌ను విచారించేందుకు అనుమతి కోరుతూ గవర్నర్‌కు ఫైల్ పంపింది కాంగ్రెస్ ప్రభుత్వం. తాజాగా కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ న్యాయ నిపుణుల సలహా తీసుకుని అనుమతి ఇచ్చారని తెలుస్తోంది. దీంతో ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు గవర్నర్ ఆమోదం లభించినట్లు అయింది. కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం తెలిపారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన కార్ రేసుకు సంబంధించి ఉల్లంఘనలు జరిగాయని, నిర్వహణ సంస్థకు విదేశీ కరెన్సీ రూపంలో, ఒప్పందానికి ముందే నిధులు చెల్లించారని, ఇది నిబంధనలకు విరుద్ధమని, దీనిపై విచారణ చేయాలని ఎంఏయూడీ.. అక్టోబరులో ఏసీబీకి ఫిర్యాదు చేసింది. తాజాగా గవర్నర్ ఆమోదంతో కొత్త మలుపు తిరిగే పరిస్థితి కనిపిస్తుంది. సిఐడీ విచారణ జరిగితే కేటీఆర్ అరెస్ట్ అవ్వడం ఖాయమన్న ప్రచారం జరుగుతుంది. అయితే తన అరెస్ట్ విషయాన్ని ముందే గ్రహించిన కేటీఆర్, తాను ఏ కేసులకు భయపడేది లేదని.. అవసరమైతే అరెస్ట్ చేసుకున్నా పర్లేదని గతంలోనే ప్రకటించారు.

## నాకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే

**(1వపేజీ తరువాయి)**కార్యకర్తల సమావేశంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలోనే అంజన్ కుమార్ యాదవ్ తన కోరికను బయట పెట్టారు. దీంతో కార్యకర్తల సమావేశంలో వివాదం చోటు చేసుకుంది. వివాదం పెద్దది కావడంతో దీపాదాస్ మున్షీ అక్కడి నుంచి వెళ్లిపోయారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తయింది. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో మంత్రివర్గ విస్తరణ చేపట్టలేదు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈక్రమంలోనే అంజన్ కుమార్ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.


## ఆళ్లగడ్డ కేంద్రంగా మంచు పాలిటిక్స్

**(1వపేజీ తరువాయి)**పోటీ చేసి, ఘన విజయం సాధించారు. అప్పట్లో పవన్ కల్యాణ్ సైతం ఆమె కోసం ప్రచారం చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి మెగా కుటుంబంతో భూమా ఫ్యామిలీకి సన్నిహిత సంబంధాలు ఉంటూ వస్తోన్నాయి. ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ గెలుపు కోసం జనసేన నాయకులు సైతం పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమె రోడ్ షోలను విజయవంతం చేశారు!" ఈ క్రమంలో ఇక మంచు మనోజ్- మౌనిక రెడ్డి దంపతులు జనసేనలో చేరడం ఖాయమని, దీనికి సరైన ముహూర్తాన్ని చూసుకొంటోన్నారని చెబుతున్నారు. ఆళ్లగడ్డకు వచ్చిన మంచు మనోజ్ కూడా ఈ విషయాన్ని తోసిపుచ్చట్లేదు. అలాగనీ దాన్ని బలపరచనూ లేదు. జనసేనలో చేరికపై ఇప్పట్లో ఏ విషయాన్ని చెప్పలేనని అన్నారు. ప్రస్తుతం మంచు మనోజ్.. బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్‌తో కలిసి భైరవం సినిమాలో నటిస్తోన్నారు. గజపతి వర్మ పేరుతో ఓ పవర్ ఫుల్ క్యారెక్టర్‌ను పోషిస్తోన్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్, పెన్ స్టూడియోస్ సంయుక్తంగా దీన్ని సమర్పిస్తోన్నాయి. విజయ్ కనకమేడల దర్శకుడు. కేకే రాధామోహన్ నిర్మాత. ఈ మూవీ తరువాత పూర్తిస్థాయిలో క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారని సమాచారం.

## ఏపీలో రిజిస్ట్రేషన్ విలువల పెంపు

**(1వపేజీ తరువాయి)**కార్యాలయాల్లో నోటీసు బోర్డుల్లో పెడతారు. 24 వ తేదీ వరకూ అభ్యంతరాలు స్వీకరించి 27న వాటిని పరిశీలిస్తారు. అనంతరం నెలాఖరు కల్లా వీటిని ఖరారు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతారు. ప్రభుత్వం వీటిని ఆమోదించి జనవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ విలువల్ని అందుబాటులోకి తెస్తుంది. తాజా సమాచారం మేరకు రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువలు 10 నుంచి 15 శాతం పెరిగే అవకాశముంది.

## నేడు టీడీపీలోకి ఆళ్ల నాని



**(1వపేజీ తరువాయి)**గతంలో అధికారంలో ఉండగా టీడీపీ నేతలు, కార్యకర్తలను అణచివేసిన ఆళ్ల నాని... ఇప్పుడు అదే పార్టీలో చేరేందుకు చేస్తున్న ప్రయత్నాలపై ఏలూరులో పార్టీ నేతలు భగ్గుమంటున్నారు. ఆళ్ల నానిని చేర్చుకునేందుకు టీడీపీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే దీనిపై విమర్శలు ప్రారంభించారు. అయినా టీడీపీ అధిష్టానం ఇవేవీ పట్టించుకోలేదు. చివరికి పార్టీలో ఆళ్ల నాని చేరికకు ముహూర్తం కూడా ఫిక్స్ చేసేసింది. దీంతో టీడీపీ నేతలు భగ్గుమంటున్నారు. ముఖ్యంగా ఏలూరులో టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన బడేటి చంటి.. ఆళ్ల నాని తమ పార్టీలో చేరికపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. తమ నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులు కూడా ఆళ్ల నాని చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన ఇవాళ తెలిపారు. అయినా అధిష్టానం నిర్ణయాన్ని ఆమోదిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆళ్ల నాని చేరికపై టీడీపీలో ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చు. కానీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టీడీపీ కాపు నేత అయిన ఆళ్ల నానికి రెడ్ కార్పెట్ పరుస్తున్నట్లు తెలుస్తోంది.

నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

3 | హైదరాబాద్ బుధవారం 18 । డిసెంబర్ । 2024


# ఆడబిడ్డలకు దేశంలో రక్షణ లేదు






**న్యూఢిల్లీ-నవభూమి:** దేశాన్ని కుదిపేసిన భయంకరమైన నిర్భయ సామూహిక హత్యాచార ఘటన జరిగి 12 ఏండ్లు దాటుతున్నా, దేశంలో ఇప్పటికి పరిస్థితులు మారలేదని, ఈ దేశంలో ఆడబిడ్డలకు రక్షణ లేదని నిర్భయ తల్లి ఆశా దేవి ఆందోళన వ్యక్తం చేశారు. 16 డిసెంబర్ 2012న చోటుచేసుకున్న ఈ ఘటన దేశ ప్రజల్ని కలిచివేసింది. సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో నిర్భయ తల్లి ఆశాదేవి ప్రసంగించారు. నిర్భయకు ముందునాటి పరిస్థితులే ఇప్పుడూ కొనసాగుతున్నాయని, కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ హత్యాచార ఘటనే ఇందుకు ఉదాహరణగా ఆమె పేర్కొన్నారు. ఈ కేసులో వాస్తవం ఏమిటన్నదీ ఇప్పటికీ బయటకు రాలేదని అన్నారు. 'నా కూతురు ఇప్పుడు లేదు. కానీ ఆమె చెప్పిన మాటలు నాకు ఇంకా గుర్తు ఉన్నాయి. మళ్లీ ఇలాంటి ఘటన జరగకుండా దోషులకు శిక్ష పడాలని నా కూతురు కోరుకుంది. అయితే నిర్భయ ఘటన జరిగి 12 ఏండ్లు అవుతున్నా.. ఈ దేశపు ఆడబిడ్డలకు రక్షణ లేదు' అని అన్నారు.

## ఇండోనేషియా రక్షణమంత్రితో భారత నేవీ చీఫ్ భేటీ.. ఏం చర్చించారంటే..!



**ఇండోనేషియా-నవభూమి:** ఇండోనేషియా పర్యటనలో ఉన్న భారత నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కే త్రిపాఠి . ఆ దేశ రక్షణ మంత్రి, లెఫ్టినెంట్ జనరల్ జాఫ్రీ జంషుద్దీన్ తో భేటీ అయ్యారు. భారత్-ఇండోనేషియా రక్షణ సంబంధాల కు ఈ భేటీని కీలక ముందడుగుగా చెప్పవచ్చు.భారత్-ఇండోనేషియా మధ్య రక్షణ సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ సమావేశంలో చర్చించారు. రక్షణ పరిశ్రమలో రెండు దేశాల నడుమ పరస్పర సహకారాన్ని విస్తరించడంపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది. భారత నేవీ అధికార ప్రతినిధి ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు.

## ఆ బిల్లు ఏవిధంగా రాజ్యాంగ విరుద్ధం..? : కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్




**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర ప్రభుత్వం ఇవాళ లోక్‌సభ ముందుకు తీసుకొచ్చిన 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్షాలు ఆరోపిస్తుంటే.. ఏరకంగా రాజ్యాంగ విరుద్ధమో చెప్పాలని అధికార పక్షం డిమాండ్ చేస్తోంది. దేశమంతటా (లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలు) ఒకే దఫా ఎన్నికలు నిర్వహించేందుకు వీలుపడేలా రాజ్యాంగంలో మార్పు చేయడం కోసం.. కేంద్రం 129వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది.కేంద్ర న్యాయశాఖ మంత్రి ప్రతిపాదన మేరకు లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించి బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. జేపీసీ బిల్లుపై సంపూర్ణ అధ్యయనం చేయనుంది. ఇదిలావుంటే ఆ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ప్రతిపక్షాల ఆరోపణలపై లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మండిపడ్డారు.వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు ఏవిధంగా రాజ్యాంగ విరుద్ధమో చెప్పాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు మాట్లాడటం, అబద్ధపు ప్రచారం చేయడం ప్రతిపక్షాలకు అలవాటుగా మారిందని ఆరోపించారు. నిజంగా ఆ బిల్లు రాజ్యాంగ విరుద్ధమైతే, ఏవిధంగా రాజ్యాంగ విరుద్ధమో చెప్పవచ్చు కదా.. అని వ్యాఖ్యానించారు. ఒక్క ప్రతిపక్ష ఎంపీ కూడా ఆ బిల్లు ఏవిధంగా రాజ్యాంగ విరుద్ధమో చెప్పలేదని విమర్శించారు.

## వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం : డీఎంకే ఎంపీ కనిమొళి




**న్యూఢిల్లీ-నవభూమి:** 'ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్లును తాము వ్యతిరేకిస్తున్నట్లు లోక్‌సభలో ఖరాఖండిగా చెప్పామని డీఎంకే ఎంపీ కనిమొళి చెప్పారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, అందుకే తాము దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆమె తెలిపారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు సమాఖ్య హక్కులకు, ప్రజల ఆకాంక్షలకు కూడా విరుద్ధమని అన్నారు.ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాలను ఐదేళ్ల కాలానికి ఎన్నుకుంటారని, కానీ మీరు వాళ్ల హక్కును దూరం చేస్తారని అనుకోవడం లేదని కనిమొళి వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఎన్నేళ్లు ఉండాలనే అధికారాన్ని ప్రజల నుంచి లాక్కుని కేంద్ర ఎన్నికల సంఘానికి ఇవ్వడం కరెక్ట్ కాదని అన్నారు. అలా చేయడం రాష్ట్రాలకు, సమాఖ్య స్ఫూర్తికి, రాజ్యాంగానికి వ్యతిరేకమని అన్నారు.కేంద్రం ఆ బిల్లును అమల్లోకి తీసుకొస్తే రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు విఘాతం కలుగుతుందని అన్నారు. కాబట్టి తాము ఈ బిల్లును అంగీకరించబోమని అన్నారు. ఇవాళ కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాంతోపాటే బిల్లును జేపీసీకి పంపాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనపై లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించి జేపీసీకి అప్పగించారు.

## ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లకు కేంద్రం వార్నింగ్..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లో కంటెంట్‌పై ఎలాంటి నియంత్రణ లేదు. ఇటీవల సినిమాలు, వెబ్ సిరీస్‌ను తప్పనిసరిగా సెన్సార్ చేయాలనే డిమాండ్లు వస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లకు హెచ్చరికలు జారీ చేసింది. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఓటీటీ ఫారమ్‌లకు అడ్వైజరీని జారీ చేసింది. డ్రగ్స్ వినియోగాన్ని ప్రోత్సహించడం, గ్లామరైజ్ కంటెంట్‌ను చూపిస్తే.. దానిపై దర్యాప్తు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించింది. సిరీస్‌లు, ఇతర కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న సమయంలో డ్రగ్స్‌పై ప్రచారం చేయొద్దని సూచించింది. సినిమాలు, సీరియల్స్‌లో నటులు మాదకద్రవ్యాల వినియోగాన్ని ప్రోత్సహించే సన్నివేశాలను యూజర్ వార్నింగ్ లేకుండా ప్రసారం చేయకూడదని చెప్పింది. డ్రగ్స్ వినియోగాన్ని చూపించడం వల్ల తీవ్ర పరిణామాలు ఉంటాయని చెప్పింది. అలాంటి సున్నితమైన కంటెంట్ ద్వారా యువత ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. డ్రగ్స్ వినియోగానికి సంబంధించిన సీన్స్ చూపించే సమయంలో తప్పనిసరిగా హెచ్చరికలు ఉండాల్సిందేనని చెప్పింది.

# రైలు ప్రయాణానికి 5 నిమిషాల ముందు టికెట్ బుకింగ్..!



**న్యూఢిల్లీ-నవభూమి:**భారతీయల రైల్వేలు ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా వేలాది సంఖ్యలో రైళ్లను నడుపుతున్నది. ఈ క్రమంలోనే దేశంలోని అతిపెద్ద రవాణా వ్యవస్థగా నిలిచింది. టికెట్ల ధర తక్కువ ఉండడంతో పాటు మెరుగైన భద్రతను దృష్టిలో పెట్టుకొని రైళ్లలోనే ప్రయాణం చేసేందుకు మక్కువ చూపుతారు. ముఖ్యంగా ఎక్కువ దూరం ప్రయాణించే వారంతా సుఖవంతంగా ప్రయాణం చేసేందుకు వీలుంటుంది. ఇక రైలులో ప్రయాణించడానికి టిక్కెట్లు బుక్ చేసుకోవాల్సిందే.

దాదాపు ప్రయాణానికి 60 రోజుల ముందే టికెట్ల బుక్ చేసుకునేందుకు రైల్వేశాఖ అవకాశం కల్పిస్తుంది. అలాగే, అత్యవసర సమయాల్లో ప్రయాణించాలనుకునే కోసం సైతం తాత్కాల్ టికెట్లను అందుబాటులో ఉంచుతుంది. అయితే, ఈ టికెట్లకు ఫుల్ డిమాండ్ ఉంటున్నది. చాలామంది ప్రయాణికులకు బెర్తులు కన్ఫర్మ్ కావడంలో లేదు. దాంతో చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే, రైలు ప్రయాణానికి ముందు చార్ట్ సిద్ధమయ్యే విషయం అందరికీ తెలిసిందే. చార్ట్ ప్రిపేర్ అయ్యాక కూడా రైలులో కన్ఫర్మ్ టికెట్ బుక్ చేసుకునే అవకాశం ఉంది. ఈ కానీ, ఈ విషయం చాలామందికి తెలియదు. భారతీయ రైల్వే దేశంలోని అనేక స్టేషన్లలో కరెంట్ బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేసింది. ఆయా కౌంటర్లలో ప్రయాణికులు రైలు బయలుదేరే కొద్దిసేపటి ముందు రైలులో మిగిలిపోయిన బెర్తులను బుక్ చేసుకోవచ్చు.చాలాసార్లు రైలులో చార్ట్ సిద్ధమయ్యాక సీట్లు ఖాళీగా మిగిలిపోతుంటాయి. ఈ క్రమలో ఖాళీ సీట్లను దృష్టిలో పెట్టుకొని రైల్వేశాఖ కరెంట్ టికెట్ బుకింగ్ సదుపాయాన్ని ప్రారంభించింది. రైలు బయలుదేరే నాలుగు గంటల ముందు చార్ట్ తయారవుతుంది. చార్ట్ రెడీ అయ్యాక రైలు బయలుదేరే ఐదు, పదినిమిషాల ముందు సైతం కరెంట్ టికెట్ బుకింగ్ ద్వారా టికెట్లు తీసుకోవచ్చు. చార్ట్ తయారు చేసిన తర్వాత, రైలులో సీట్లు ఖాళీగా ఉంటే.. ప్రయాణికులకు కరెంటు బుకింగ్ విధానంలో టికెట్ జారీ చేస్తారు. అయితే, రైలులో బెర్తులు ఖాళీగా ఉంటే మాత్రమే బెర్తులు కన్ఫర్మ్ అవుతాయి. లేకపోతే బెర్త్ దొరికే అవకాశం ఉండదు.

# టెక్ రంగంలో ఎలాన్ మస్క్ మరో ఇంట్రస్టింగ్ మూవ్!



**న్యూఢిల్లీ-నవభూమి:**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం అనంతరం ఎలాన్ మస్క్ కు శుక్రమహర్ధశ మరింత బలంగా మొదలైందనే చర్చ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... ఇంతకాలం ప్రపంచంలోని టాప్ వన్ కుబేరుడిగా ఉన్న మస్క్, వ్యాపార రంగంలో దూసుకుపోతున్న మస్క్, ఇకపై యూఎస్ పరిపాలనలోనూ కీలక పాత్రను పోషించబోతున్నారు! అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ 2.0లో ప్రతిపాదిత డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ ద్వారా రాబోయే అమెరికా పరిపాలనలో తనదైన పాత్రను పోషించబోతున్నారు. దీంతో... ఇటీవల జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తనదైన పెర్ఫార్మెన్స్ చూపించిన మస్క్.. ఇకపై పరిపాలనలోనూ తన క్రియేటివిటీ చూపించే అవకాశాలున్నాయనే చర్చ నడుస్తుంది. ఈ ప్రభావమో ఏమో కానీ... ప్రపంచ ఆర్థిక చరిత్రలో తొలిసారిగా 400 బిలియన్ డాలర్ల సంపదతో దుసుకుపోతున్నారు. ఈ క్రమంలో.. ఫోర్బ్స్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం ప్రస్తుతం ఎలాన్ మస్క్ నికర సంపద విలువ 454.5 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ సమయంలో ఎలాన్ మస్క్ మరో కీలక స్టెప్ తీసుకోబోతున్నారని అంటున్నారు. అవును... ప్రపంచ టెక్ రంగంలో "ఎక్స్" పేరుతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఎలాన్ మస్క్.. అంతరిక్ష రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ సమయంలో మరో సంచలన ప్రకటనకు సిద్ధమయ్యారని అంటున్నారు. దీంతో.. ప్రపంచ టెక్ సామ్రాజ్యంలో మరింత కీలక పాత్ర పోషించబోతున్నారని చెబుతున్నారు. ఇందులో భాగంగా... "ఎక్స్ మెయిల్" పేరుతో కొత్త ఇ-మెయిల్ సేవలను ప్రారంభించేందుకు చర్చలు, చర్యలు మొదలుపెట్టినట్లు చెబుతున్నారు. తాజాగా ఎక్స్ వేదిక్గా.. "ఎక్స్ మెయిల్" గురించి ఓ యూజర్ చేసిన సూచనతో కూడిన ప్రశ్నకు స్పందించిన మస్క్... "అవును... చేయాల్సిన పనుల జాబితాలో ఇది కూడా ఉందని చెప్పుకొచ్చారు. దీంతో... ఎలాన్ మస్క్ త్వరలో "ఎక్స్ మెయిల్" సేవలను కూడా ప్రారంభించబోతున్నారనే చర్చ తెరపైకి వచ్చింది. అయితే... మస్క్ కి ఉన్న అనుభవం, బ్యాక్ గ్రౌండ్ గురించి అవగాహన ఉన్నవారు.. ఇది కచ్చితంగా యాపిల్ మెయిల్, జీమెయిల్ లకు గట్టిపోటీ ఇచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ప్రపంచ ఈ-మెయిల్ మార్కెట్ లో యాపిల్ మెయిల్ అత్యధికంగా 56 శాతం యూజర్స్ తో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తుండగా.. తర్వాత స్థానంలో 32 శాతంతో గూగుల్ జీమెయిల్ కొనసాగుతుంది. ఇక తర్వాత స్థానాల్లో మైక్రోసాఫ్ట్ అవుట్ లుక్, యాహూ మెయిల్, శాంసంగ్ మెయిల్ వంటి ఇతర సర్వీసులు ఉన్నాయని అంటున్నారు.

## త్వరలో ఢిల్లీ ఎన్నికల తేదీల ప్రకటన..? సన్నాహక సమావేశానికి పిలుపునిచ్చిన ఈసీ




**న్యూఢిల్లీ-నవభూమి:** వచ్చే ఏడాది ఆరంభంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా ఢిల్లీ ఎన్నికలపై సన్నాహక సమావేశానికి పిలుపునిచ్చింది. ఈ వారంలోనే ఎన్నికల నిర్వహణపై అధికారులతో భేటీ కానున్నట్లు తెలిసింది. సమావేశం అయిన వెంటనే ఎన్నికల తేదీలను ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.ఇక ఈ ఎన్నికల కోసం అధికార ఆప్ తన అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ స్థానం నుంచి పోటీ చేస్తుండగా ముఖ్యమంత్రి అతిశీ గతంలో పోటీ చేసిన కల్కాజీ స్థానం నుంచే పోటీ చేస్తున్నారు. తమ పార్టీ పూర్తి విశ్వాసంతో, పూర్తి సన్నద్ధతతో ఎన్నికల్లో పోటీ చేస్తోందని కేజ్రీవాల్ తెలిపారు.

# సినీ నటికి సైబర్ నేరగాళ్ల టోకరా! సైబర్ నేరగాళ్లు..



**హైదరాబాద్-నవభూమి:** దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. కళ్లు మూసి తెరిచే లోపే బ్యాంకు ఖాతాల్లోని నగదును కేటుగాళ్లు ఇట్టే మాయం చేస్తున్నారు. లక్కీ డ్రాలు, బ్యాంక్ ఖాతా అప్డేట్, స్టాక్ మార్కెట్ పెట్టుబడులు, మీ పేరు మీద పార్శిల్ వచ్చిందంటూ అనేక రకాలుగా అమాయకులను బురిడీ కొట్టిస్తారు. వారి చేతుల్లో మోసపోయి వేలు, లక్షలే కాదు ఒక్కోసారి కోట్ల రూపాయలు సైతం ప్రజలు పోగొట్టుకుంటున్నారు. అయితే ఇందులో సామాన్య ప్రజలే కాదు.. విద్యావంతులు, రాజకీయ నాయకులు, నటీనటులు, ప్రముఖులు సైతం ఉంటున్నారు.తాజాగా అటువంటి ఘటనే ఒకటి హైదరాబాద్ నగరంలో చోటు చేసుకుంది. ఓ సినీనటిని సైబర్ కేటుగాళ్లు బురిడీ కొట్టించారు. ఆమె నుంచి వేల రూపాయలు స్వాహా చేశారు. అప్రమత్తమైన బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ కుందన్‌బాగ్ ప్రాంతంలో సినీ నటి మహిమా గౌర్ నివాసం ఉంటోంది. ఈమె మంచు విష్ణు హీరోగా నటించిన మోసగాళ్లు సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా చేశారు. అయితే ఈనెల 6వ తేదీన రంజన్ షాహీ అనే వ్యక్తి నుంచి మహిమాకు ఫోన్ వచ్చింది. తాను ఓ సినీ నిర్మాతనంటూ అతను పరిచయం చేసుకున్నాడు. అనంతరం కాసేపటి తర్వాత రంజన్ షాహీ పేరు చెప్తూ అనిత అనే మహిళ మహిమాకు ఫోన్ చేసింది. తాను సినీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్(సింటా)లో హెచ్‌ఆర్ డైరెక్టర్‌నంటూ పరిచయం చేసుకుంది.అయితే రూ.50,500లు చెల్లిస్తే సింటాలో జీవితకాలం పని చేసే కార్డును అందిస్తానని మహిమాకు అనిత తెలిపింది. ఆమె మాటలు నమ్మిన నటి మూడు దఫాలుగా నగదు చెల్లించింది. అయినప్పటికీ అనిత ఇంకా నగదు ఇవ్వాలంటూ మరోసారి ఫోన్ చేసింది. అనుమానం వచ్చిన మహిమా వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేసి విషయం చెప్పింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు మహిమా ఖాతా నుంచి రూ.20,200 సైబర్ కేటుగాళ్ల చేతుల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు.

## నిన్న పాలస్తీనా.. నేడు బంగ్లాదేశ్ బ్యాగ్.. వినూత్న రీతిలో ప్రియాంక గాంధీ నిరసన




**న్యూఢిల్లీ-నవభూమి:** పార్లమెంట్‌కు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పలు అంశాలపై వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు. నిన్న 'పాలస్తీనా' బ్యాగ్‌తో పార్లమెంట్‌కు హాజరైన ప్రియాంక.. ఇవాళ 'బంగ్లాదేశ్' బ్యాగ్‌తో దర్శనమిచ్చారు.బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'బంగ్లాదేశ్ మైనారిటీల పక్షాన నిలవండి'అంటూ రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు సైతం ఇదే బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో నిరసన తెలిపారు.

# అమెరికాలో ప్లస్ టూ విద్యార్థి కాల్పులు..




**న్యూఢిల్లీ-నవభూమి:**అగ్రరాజ్యంలో గన్ కల్చర్ మరోసారి తీవ్ర విషాదాన్ని నింపింది. స్కూల్లో చదువుకునే ప్లస్ టూ విద్యార్థి కాల్పులకు తెగబడిన ఉదంతంలో ఐదుగురు అమాయక విద్యార్థులు మృత్యువాత పడ్డారు. మరో ఐదుగురు గాయపడ్డారు. ఈ షాకింగ్ ఉదంతం విస్కాన్సిన్ స్టేట్ మాడిసన్‌లోని ఒక క్రిస్టియన్ స్కూల్లో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్ష్యులు అందించిన సమాచారం ప్రకారం అబండంట్ క్రిస్టియన్ స్కూల్లో ప్లస్ టూ (పన్నెండో తరగతి) విద్యార్థి విచక్షణ రహితంగా కాల్పులకు తెగబడ్డాడు. కాల్పుల్లో మరణించిన వారిలో విద్యార్థులు ఉన్నారు. కొద్ది రోజులు ఆగాల్సిందే? కిండర్ గార్డెన్ నుంచి ప్లస్ టూ వరకు ఉన్న ఈ స్కూల్లో మొత్తం 400 మంది విద్యార్థులు చదువుతున్నట్లుగా మాడిసన్ పోలీస్ విభాగం ప్రకటన జారీ చేసింది. గాయపడిన వారి శరీరాల్లో పలు బుల్లెట్ల గాయాలు ఉన్నట్లుగా వైద్య వర్గాలు వెల్లడిస్తున్నాయి. కాల్పుల ఘటనతో ఒక్కసారిగా ఆ ప్రాంతం ఉలిక్కిపడింది. కాల్పుల సమాచారం అందుకున్న అధికారులు పెద్ద ఎత్తున పోలీసు వాహనాలు.. అంబులెన్స్ లు.. ఫైరింజన్లను స్కూల్ ఆవరణలో మోహరించారు. రెస్క్యూ నిర్వహించి స్కూల్లో ఉన్న విద్యార్థుల్ని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. కాల్పుల సమాచారం అందిన వెంటనే.. విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ ప్రాంగణానికి చేరుకున్నారు. వారంతా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇదిలా ఉండగా.. కాల్పులకు తెగబడిన నిందితుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారా? లేదా? అన్నది తేలాల్సి ఉంది. విద్యార్థి కాల్పులు జరిపిన ఉదంతానికి సంబంధించిన సమాచారాన్ని దేశాధ్యక్షుడు బైడెన్ కు అందించారు. ఈ ఘటనపై మాడిసన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాల్పులకు తెగబడిన విద్యార్థి వివరాల్ని పోలీసులు వెల్లడించలేదు. తాజా ఉదంతం అగ్రరాజ్యంలోని గన్ కల్చర్ మీద మరోసారి చర్చకు తెర తీసింది. గన్ నియంత్రణ.. స్కూళ్ల భద్రత ఇప్పుడు ఆ దేశంలో రాజకీయ.. సామాజిక సమస్యగా మారటం తెలిసిందే. ఇటీవల కాలంలో స్కూళ్లలో కాల్పుల ఘటనలు అంతకంతకూ ఎక్కువ అవుతున్న విషయాన్ని ఒక నివేదిక వెల్లడించింది. కే12 స్కూల్ షూటింగ్ డేటాబేస్ వెబ్ సైట్ ప్రకారం.. ఈ ఏడాది అమెరికాలో 322 కాల్పుల ఘటనలు చోటు చేసుకున్నాయని సదరు రిపోర్టు పేర్కొంది. . గడిచిన కొన్ని సంవత్సరాలతో పోలిస్తే.. స్కూళ్లలో కాల్పుల ఘటనలు పెరుగుతున్న వైనం ఆందోళనకు గురి చేస్తోంది. 1966 నుంచి ఇప్పటివరకు చోటు చేసుకున్న కాల్పుల ఉదంతాల్లో ఈ ఏడాది రెండో అత్యధికంగా పేర్కొంటున్నారు. గత ఏడాది 349 విషాద ఉదంతాలు చోటు చేసుకుంటే.. ఈ ఏడాది 322 ఘటనలు చోటు చేసుకున్నాయి.

## ఢిల్లీలో మరోసారి తీవ్రస్థాయికి వాయు కాలుష్యం.. 400 మార్క్‌ను దాటిన ఏక్యూఐ



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి తీవ్ర స్థాయికి చేరింది. మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 400 మార్క్‌ను దాటింది. గాలి కాలుష్యానికి తోడు చలి తీవ్రతకూడా పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 5 డిగ్రీల కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి.

కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ డేటా ప్రకారం.. ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో ఢిల్లీ %-% ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 421గా నమోదయ్యాయి. నగరంలోని 37 మానిటరింగ్ స్టేషన్లలోని 26 స్టేషన్లు 400 మార్క్‌ను దాటాయి. జహంగీర్‌పురిలో ఏక్యూఐ లెవల్స్ 466గా నమోదయ్యాయి. ఆనంద్ విహార్‌లో 465, బవానా ప్రాంతంలో 465, రోహిణి ప్రాంతంలో 462, లజ్‌పత్ నగర్‌లో 461, అశోక్ విహార్‌లో 456, పంజాబి భాగ్‌లో 452గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైంది.గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.రాజధానిలో కాలుష్యం మరోసారి తీవ్రస్థాయికి చేరడంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గాలి నాణ్యత పెంచేందుకు చర్యలు చేపట్టింది. మంగళవారం నుంచి ఢిల్లీలో మరోసారి గ్రాఫ్ 4ఆంక్షలను విధించినట్లు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించారు.

### మంత్రగాడి మాట విని.. సంతానం కోసం
# కోడిపిల్లను మింగాడు.. ప్రాణాలు కోల్పోయాడు



**రాయ్‌పూర్-నవభూమి:** సంతానం కోసం మంత్రగాడి మాట విన్న ఓ వ్యక్తి బతికున్న కోడిపిల్లను మింగి ప్రాణాలు కోల్పోయాడు. భూమి మీద నూకలు మిగిలే ఉన్న ఆ కోడిపిల్ల మాత్రం ప్రాణాలతో బయటపడింది. ఛత్తీస్‌గఢ్‌లోని ఛింద్కా గ్రామంలో ఈ వింత ఘటన జరిగింది. ఆనంద్ యాదవ్(35) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో స్పృహ కోల్పోయి పడిపోవడంతో గ్రామస్థులు అంబికాపూర్‌లో మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించాడని గుర్తించి పోస్టుమార్టం చేశారు. గొంతు వద్ద కోయగా ప్రాణంతో ఉన్న కోడిపిల్ల ఇరుక్కోని ఉందని వైద్యులు గుర్తించి బయటకు తీశారు. 20 సెంటీమీటర్ల పొడవున్న ఈ కోడిపిల్ల ఆనంద్ గొంతులో ఇరుక్కోవడంతో ఊపిరి అందక మరణించాడని వైద్యులు తేల్చారు. తన కెరీర్‌లో 15 వేల పోస్టుమార్టంలు చేశానని, ఇలాంటి కేసు మాత్రం ఎన్నడూ చూడలేదని వైద్యుడు సంతుబాగ్ పేర్కొన్నారు. కాగా, సంతానం కోసం ప్రయత్నిస్తున్న ఆనంద్ ఓ మంత్రగాడి సూచనతోనే బతికున్న కోడిపిల్లను మింగాడని గ్రామస్థులు చెప్తున్నారు.



## హష్ మనీ కేసు.. ట్రంప్‌కు భారీ షాక్

న్యూఢిల్లీ-నవభూమి: ఈ కేసులో తనకు ఉపశమనం కల్పించాలంటూ ట్రంప్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై మన్‌హట్టన్ న్యాయమూర్తి సోమవారం విచారణ చేపట్టారు. అధ్యక్షులకు విస్తృతమైన రక్షణ కల్పించే సుప్రీంకోర్టు నిర్ణయం.. ఈ కేసుకు వర్తించదని పేర్కొన్నారు. అధికారిక చర్యలకు సంబంధించిన కేసుల్లో మాత్రమే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అనధికార ప్రవర్తనకు రక్షణ వర్తించదని వ్యాఖ్యానించారు.
ఇదీ కేసు..డోనాల్డ్ ట్రంప్ 2006లో తనతో శృంగారం చేశారని.. పోర్న్ సినిమాల్లో నటించే స్టార్మీ డేనియల్స్ ఆరోపించారు. 'ఆ విషయాన్ని' బయటపెట్టకూడదంటూ తనను బెదిరించినట్లు వెల్లడించారు. 2016 ఎన్నికలకు ముందు, ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు



ట్రంప్ లాయరు తనకు 1.30 లక్షల డాలర్లు ఇచ్చారని స్టార్మీ డేనియల్స్ చెప్పారు. ఆ తరువాత, ట్రంప్ లీగల్ టీంలోని ఓ న్యాయవాదే డేనియల్స్ ఆరోపణలు నిజమేనంటూ ప్రకటించారు. ట్రంప్ మాజీ లాయర్ మైఖేల్ కోహెల్ 1,30,000 డాలర్లు డేనియల్స్‌కు ముట్టజెప్పారని, తరువాత ఆ మొత్తాన్ని కోహెన్‌కు ట్రంప్ అందజేశారని న్యాయవాది రూడీ గియూలియానీ చెప్పారు. రికార్డుల్లో ఈ మొత్తాన్ని 'లీగల్ ఫీజు' కింద చెల్లించినట్టు ఉందన్నారు. ఈ కేసులో ఐదేండ్లుగా ట్రంప్‌పై విచారణ కొనసాగుతున్నది.


## హైదరాబాద్‌లో వికసిస్తున్న ఎఐ

మానవ కార్యకలాపాలను వినూత్నంగా మార్చివేస్తున్న అధునాతన సాంకేతికత కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. ప్రపంచ దేశాలు ఎఐ సామర్థ్య విస్తృతిని అన్వేషించడంలో పోటీపడుతున్నాయి. ఆ శక్తిని ఉయోగించుకుంటూ అందులో మరింత నైపుణ్యాన్ని సముపార్జిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'గ్లోబల్ ఎఐ సమ్మిట్%-%2024' ఆ సమూల పరివర్తన సాధక సాంకేతికతలో అతినూతన పోకడలపై వెలుగులు ప్రసరించనున్నది. ఆరోగ్య భద్రత, జీవశాస్త్రాలు, విద్య, వ్యవసాయం, న్యాయవ్యవస్థ, తయారీ రంగం, పౌర సేవలు ఇత్యాది రంగాలలో ఎఐ ఆధారిత నవీకరణల ప్రగాఢ, విస్తార ప్రభావ ప్రాబల్యాలను అధ్యయనం చేసి, సంబంధిత మార్పులపై మన అవగాహనను మరింతగా మెరుగుపరచుకునేందుకు ఆ సమ్మిట్ దోహదం చేయనున్నది. ట్రాఫిక్ జామ్‌లను తగ్గించడం నుంచి అధిక దిగుబడులు సాధించడంలో రైతులకు తోడ్పడడం వరకు ప్రభుత్వాలు తమ పౌరులకు అందిస్తున్న సేవల తీరుతెన్నులను ఎఐ సాంకేతికత కొత్త పుంతలు తొక్కిస్తోన్నది. గ్లోబల్ టెక్నాలజీ కేంద్రంగా శీఘ్రగతిన వినుతికెక్కుతున్న హైదరాబాద్ ఎఐ ఆధారిత భవిష్యత్తు కల్పించే అవకాశాలను సమగ్రంగా ఉపయోగించుకునేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నది. ప్రెడిక్టివ్ ఎనలిటిక్స్, మెషీన్ లెర్నింగ్, ఆటోమేషన్ తదితర వ్యవస్థాపిత ఎఐ సాంకేతికతలు ప్రభవిస్తోన్న జెనరేటివ్ ఎఐతో కలిసి ఒక కొత్త పారిశ్రామిక విప్లవానికి దారితీస్తున్నాయి. నిన్న ఒక స్వప్నంగా, భవిష్యద్దర్శనంగా మాత్రమే ఉన్న (సకల పారిశ్రామిక కార్యకలాపాలలోనూ) ఎఐను ఉపయోగించుకోవడమనేది నేడు ఒక యథార్థంగా ఉన్నది. తెలంగాణలో సంప్రదాయక వ్యవసాయక సవాళ్లు అధిగమించేందుకు ఎఐని ఫలప్రదంగా ఉపయోగిస్తున్నారు. పంట సమాచారం, సాగు భూముల పరిస్థితులను విశ్లేషించడం ద్వారా ఎఐ, రైతుల వైయక్తిక అవసరాలకు అనుగుణమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తూ దిగుబడులను అధికం చేస్తోంది. ఎఐని ఉపయోగించుకున్న రైతులు ఎకరాకు సగటున 21 శాతం అధిక దిగుబడిని సాధించారు. పంటల సాగులో వారు ఉపయోగించే క్రిమిసంహారక మందుల వినియోగం 9 శాతం, ఎరువుల వాడకం 5 శాతం తగ్గిపోగా దిగుబడుల విక్రయ ధరలు 8 శాతం మేరకు పెరిగాయి. హైదరాబాద్‌లోను, ప్రపంచ వ్యాప్తంగా అనేక నగరాలలోను రోడ్లపై వాహనాల రాకపోకలను మరింత సమర్థంగా క్రమబద్ధం చేసేందుకు ఎఐ తోడ్పడుతున్నది. ఎఐ శక్తిదాయక వ్యవస్థలు వాహనాల రాకపోకల తీరుతెన్నులను వాస్తవ సమయం (రియల్ టైమ్)లో విశ్లేషిస్తూ, ట్రాఫిక్ లైట్లను నియంత్రించడం ద్వారా ట్రాఫిక్ రద్దీని కూడళ్లలో 30 శాతం మేరకు, కాలుష్యకారక ఉద్గారాలను 10 శాతం మేరకు తగ్గించగలుగుతున్నాయి. అంటువ్యాధుల విజృంభణను ముందస్తుగా మదింపు వేయడం, నిధులు అధికంగా, అత్యవసరమైన వ్యాధి నిరోధక కార్యకలాపాలకు కేటాయింపులు చేయడంలో సహాయపడడం ద్వారా ఆరోగ్య భద్రతలో ఎఐ కీలకపాత్ర వహిస్తోంది. కొవిడ్ మహమ్మారి కాలంలో ఆ అనారోగ్య హానికి గురయ్యేందుకు ఎక్కువ అవకాశమున్న ప్రజా సమూహాలను గుర్తించేందుకు ప్రెడిక్టివ్ ఎనలిటిక్స్‌ను ఉయోగించి మంచి ఫలితాలను సాధించారు. ఎఐ ఆధారిత ఆరోగ్య భద్రతా పద్ధతులు మారుమూల గ్రామాల ప్రజలకు సైతం అత్యవసర వైద్య సలహాలు సత్వరమే, సుగమంగా సమకూరేందుకు విశేషంగా తోడ్పడుతున్నాయి. ప్రభుత్వాల పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు ఎఐ ఆధారిత సాధనాలు, దోహదం చేస్తున్నాయి. భారీ పరిమాణంలో ఉన్న సమాచారాన్ని విద్యుత్ వేగంతో మథించి, ప్రభుత్వ వ్యయాలలో అవకతవకలను కనుగొని వనరులను మరింత వివేకవంతంగా వినియోగించేందుకు ఎఐ తోడ్పడుతున్నది విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఎఐని ఉపయోగించి వారి అభ్యసన అనుభవాలను సమున్నతం చేసేందుకు ఎఐని ఉపయోగిస్తున్నారు. ఎఐ ఆధారిత విద్యా వేదికలు వైయక్తిక అభ్యసన శైలిని మదింపు చేసి, అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను మార్చి ప్రతి విద్యార్థికి వైయక్తికమైన విద్యాబోధన చేయడంలో ఎఐ విశేష పాత్ర వహిస్తోంది. అలాగే విద్యాసంస్థల దైనందిన పాలనా ప్రక్రియలను ఆటోమేట్ చేయడం ద్వారా ఉపాధ్యాయులు తమ దృష్టిని పూర్తిగా బోధన విధులపై కేంద్రీకరించేందుకు ఎఐ తోడ్పడుతున్నది. పారిశ్రామిక రంగంలో వివిధ సంస్థలు తమ యూనిక్ డేటా నుంచి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు, సమస్త వేల్యూ చైన్స్ (ముడిపదార్థాల సేకరణ, ఉత్పత్తి వినియోగం, త్యజించడం, రీసైక్లింగ్ ప్రక్రియతో సహా ఒక ఉత్పత్తి సంపూర్ణ జీవితచక్రాన్ని ఉద్దేశించిన భావన)ను తిరిగి ఊహించేందుకు, తమ సిబ్బంది, యంత్రాల పనితీరును విస్తారంగా మెరుగుపరచుకునేందుకు, కొత్త కల్పనలను ప్రోత్సహించేందుకు ఎఐ విశేషంగా తోడ్పడుతున్నది. బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, బీమా రంగంలో అపార సమాచారాన్ని తరచిచూసి దూరదృష్టితో కూడిన నిర్ణయాలు తీసుకునేందుకు ఎఐ సహాయపడుతున్నది. తద్వారా ముందస్తు అంచనా సామర్థ్యాన్ని మెరుగుపరిచి వాస్తవ సమయంలో మోసాలు, అక్రమాలను గుర్తించి నిరోధించడం సాధ్యమవుతోంది. మన సమస్త జీవిత పార్శ్వాలను విప్లవీకరించే శక్తి ఎఐకి ఉన్నది. ఈ అధునాతన సాంకేతికతను ఉపయోగించుకోవడం అంతకంతకూ పెరుగుతున్నందున తత్ఫలితంగా ఉత్పన్నమవుతున్న పలు క్లిష్ట విషయాలనూ నిశితంగా పరిశీలించి వాటిని పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాల్సిన అవసరమున్నది. వ్యక్తిగత గోప్యత, పారదర్శకత, వివరణీయత, నిష్పాక్షికత, జవాబుదారీతనం, అనువర్తన, భద్రత, రక్షణ మొదలైన వ్యవహారాలలో ఎఐ మూలంగా పలు సమస్యలు నెలకొంటున్నాయి. ఎఐ మూలంగా తలెత్తే సమస్యలు, ఇక్కట్లను జరూరుగా గుర్తించి, సకాలంలో సంపూర్ణంగా పరిష్కరించుకోవాలి. ఎఐ వ్యవస్థలు సేకరిస్తున్న సమాచారం గోప్యత భంగానికి, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగానికి దారితీసే ప్రమాదమున్నది.

# మాకొద్దీ తెల్లదొరతనము



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులలో తన పాటలతో భారతజాతి గుండెల్లో విప్లవ స్ఫూర్తిని రేకెత్తించిన ఎందరో మహానుభావులలో గరిమెళ్ళ సత్యనారాయణ ఒకరు. ఈయన తెలుగువాడు. గాంధీబాటలో అహింసా పోరాట పద్ధతికి జైకొట్టిన గరిమెళ్ళ " బ్రిటీషువారు మన ప్రజల మధ్య రకరకాల భేదాలు సృష్టించి దేశ ప్రజల్ని చీల్చి పబ్బం గడుపుకుంటున్నారని, భారతీయుల అనైక్యతే వారి బలమని" అందువల్లే మనం విదేశీయులకు బానిసలయ్యామని వాపోయి వీరావేశంతో ఉద్యమంలోకి దూకారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఈయన రాసిన చాలా పాటలలో "మాకొద్దీ తెల్లదొరతనము..." అనే గీతం తెలుగువాడి నరాలలో ప్రవహిస్తున్న రక్తాన్ని మండించి విప్లవభావల వరదలను పొంగించింది. ఈ పాట ఆనాడు ప్రతి తెలుగు వాడి నోటా మార్మోగేది. ఆయనే స్వయంగా ఈ పాట పాడేవారు. ఈ ప్రత్యేక గీతం స్వాతంత్ర్యోద్యమ కాలంలో తెలుగువారి ఇళ్ళలో ప్రాచుర్యం పొందింది. ఈ పాటను స్వాతంత్ర్య సమరయోధులే కాకుండా పిల్లలు, యాచకులు, వివాహ వేడుకల్లో కూడా ఆలపించేవారు. ఆనోటా ఈనోటా ఈ పాట గురించి ఆనాటి తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్ బ్రేకన్ చెవినపడి గరిమెళ్ళను పిలిపించి తన సమక్షంలో పాట పాడమన్నారు. గరిమెళ్ళ తన గాఢమైన, ఉప్పొంగుతున్న స్వరంతో పాట పాడినప్పుడు, కలెక్టర్ దాని తీవ్రత శక్తికి పూర్తిగా ఆకర్షితులయ్యారు. అది వినగానే ఆయనకు తెలుగు రాకపోయినా ప్రజల్లో విప్లవ స్ఫూర్తిని మేల్కొలిపే పాట శక్తిని గ్రహించి ఇలా అన్నారు. "నాకు భాష రాకపోయినా అది స్థానికుల్లో



నింపే భావోద్వేగాన్ని నేను ఇప్పుడు అర్థం చేసుకున్నాను." అని తలచి గరిమెళ్లను వెంటనే అరెస్టు చేసి ఏడాది కఠిన కారాగార శిక్ష విధించారు. అయితే అప్పటికే ఈ పాట విస్తృతంగా వ్యాపించింది. కాంగ్రెస్ కార్యకర్తలు దీనిని పాడటం ప్రారంభించారు. వీధుల్లో కవాతు చేశారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. జైలు నుండి విడుదలైన తరువాత మరోసారి ప్రజల మధ్య నిరసన గీతాలను పాడటం ప్రారంభించారు. అతడిని వదిలేస్తే ప్రమాదమని గ్రహించిన కాకినాడ మేజిస్ట్రేట్ మళ్లీ రెండేళ్ళు జైలుశిక్ష విధించారు. ఆయన జైలులో ఉండగానే 1923లో ఆయన తండ్రి మరణించారు. క్షమాపణ చెబితే జైలునుండి ఒదులుతామని బ్రిటిష్ వారు చెప్పినా కూడా నిరాకరించి జైలులోనే ఉన్నాడు. అంతటి దేశభక్తుడు ఆయన. "దండాలు దండాలు భారత మాత " అనే గీతం కూడా ప్రజలను ఎంతగానో జాగృతం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలోకి ఉరికే తెగువను కలగజేసింది. గరిమెళ్ళ గేయాలు జాతీయ వీరరసంతో తొణికిసలాడుతూ పాఠక జనాన్ని ఉగ్రూతలూగించాయి. ఆయనంత ప్రసిద్ధినొందిన జాతీయకవి ఆ రోజుల్లో మరొకరులేరు. తెలుగునాట జాతీయ కవిత్వానికి ఒరవడి పెట్టిన కవి ప్రముఖుడు గరిమెళ్ళ. దేశభక్తి కవితలు వ్రాసి జైలుశిక్ష అనుభవించిన వారిలో ప్రథముడు గరిమెళ్ళ. తన దేశభక్తి గీతాలు, రచనలతో బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా ప్రజలను ప్రభావితం చేసి, సమీకరించి అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారు. నిజాయితీకి, నిర్భీతికి గరిమెళ్ళ మారుపేరుగా నిలిచారు

స్వేచ్ఛా ప్రియుడు:

గరిమెళ్ళ సత్యనారాయణ 1893 జూలై 14న ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా ప్రస్తుత పోలాకి మండలం ప్రియాగ్రహారం గ్రామంలో 1893 జూలై 14న వేంకట నరసింహం,
సూరమ్మ దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య స్వగ్రామమైన ప్రియాగ్రహారంలో సాగింది. విజయనగరం, మచిలీపట్నం, రాజమహేంద్రవరం మొదలైనచోట్ల పైచదువులు చదివారు. బిఏ చేశాక గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తాగా కొంతకాలం పనిచేశారు. ఆ తరువాత విజయనగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా కొంతకాలం పనిచేశారు. అతని స్వేచ్ఛాప్రియత్వం వల్ల ఎక్కువకాలం ఏ ఉద్యోగమూ చెయ్యలేకపోయారు. గరిమెళ్ళ తెలుగు, తమిళం, కన్నడ భాషలలో అనర్గళంగా మాట్లాడగల పండితుడు. బహుభాషా కోవిదుడు. 1921లో స్వరాజ్య గీతాలు, 1923లో హరిజనులు పాటలు, దళితుల పాటలు రాశారు. తమిళం నుంచి తిరుక్కురళ్, నందియార్, కన్నడ నుంచి తాళ్లికోటను తెలుగులోకి అనువదించారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య రచించిన ఎకనామిక్ కాంక్వెస్ట్ ఆఫ్ ఇండియా పుస్తకాన్ని, అలాగే హార్ట్ ఆఫ్ ది నేషన్ అనే మరో ఆంగ్ల కవితను తెలుగులోకి అనువదించారు. దుందుభి, వికారి అనే కలం పేరుతో వివిధ వారపత్రికలలో కూడా రాశారు. జీవనోపాధి కోసం 1933లో మద్రాసుకు మకాం మార్చి గృహలక్ష్మి పత్రికకు సంపాదకుడిగా పనిచేశాడు. తరువాత ఆచార్య ఎన్.జి.రంగా పత్రిక వాహినిలో సబ్ ఎడిటర్ గా చేరారు. ఆంధ్రప్రభ, ఆనందవాణి, ఆ తర్వాత ఫ్రీలాన్స్ జర్నలిస్టా పనిచేసారు.

చివరి రోజులు:

జైలు నుంచి విడుదలైన ఆయనను ఎక్కడికక్కడ ప్రజలు ఘనంగా సన్మానించారు. అయితే ఆయనను వరుస సమస్యలు చుట్టుముట్టాయి. అతని భార్య మరణించింది. అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అప్పులు పెరగడంతో ఆస్తిని అమ్ముకోవాల్సి వచ్చింది. ఆయన అనేక పుస్తకాలు వ్రాశారు. కొంతకాలం లైబ్రరీ అధికారిగా పనిచేశారు. కాని పుస్తకాలు పెద్దగా అమ్ముడుపోలేదు. ఇది అతనిని ఆర్థికంగా దెబ్బతీసింది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో వావిలాల వేంకటేశ్వర శాస్త్రితో పాటు, కాశినాధుని నాగేశ్వరరావు పంతులు కూడా ఆయనకు సహాయం చేశారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం ఆయనను చుట్టుముట్టాయి.
చివరి సంవత్సరాల్లో ఒక కన్ను కోల్పోయారు. పక్షవాతం కూడా వచ్చింది. తన పాటలతో ప్రజలలో విప్లవ స్ఫూర్తిని రేకెత్తించిన వ్యక్తి పూర్తిగా దిక్కుతోచని స్థితిలో మంచానపడ్డారు. స్వాతంత్ర్యానంతరం మన పాలకుల వల్ల కూడా గరిమెళ్ళకు చెప్పుకోదగ్గ సహాయం లభించలేకపోవడం మనకు చాలా సిగ్గుచేటు. చరమ దశలో దుర్భరదారిద్ర్యాన్ని అనుభవించిన గరిమెళ్ళ 1952 డిసెంబర్ 18వ తేదీన ఒక నిరుపేదగా మరణించారు.

**జనక మోహన రావు దుంగ**
**ఫోన్ 8247045230**

# అంతరిస్తోన్న అమ్మభాష



రావుల రాజేశం

భలే మంచి బాష పసందైన బాష,తేనె లోలుకూ బాష తెలుగు బాష. అమ్మ వంటి బాష,విన సొంపు బాష మన తెలుగు భాష.
ఒక తరంలో నూటికి 33 మంది మాతృభాషను నేర్చుకోనట్లయితే ఆ భాష తర్వాతి తరాల్లో చచ్చిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 6000 భాషలు ఉంటే రానున్న కొద్ది సంవత్సరాలలో అందులో సగం అనగా 3000 లకు పైగా అంతరించ బోతున్నాయి,అని ఐక్యరాజ్య సమితి విస్తృత అధ్యయనం చేసి తేల్చింది. యూనిసెఫ్, యునెస్కో, ఇతర ప్రపంచ స్థాయి సంస్థలు మాతృభాషపై తమ పరిశోధనా ఫలితాలను తెలియజేసి, మాతృభాష పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలను గూర్చి అన్ని దేశాలను కోరినప్పటికీ పరభాషా మోజులో పడి మాతృభాషను చిన్న చూపు చూడడం తో అవి అంతరించే దుస్థితి దాపురించింది.
మాతృ భాష అనేది ఆది మానవుల జన్యువుల్లో నే రూపుదిద్దుకుంటుంది. మనము తెలియని విషయాలన్నిటినీ కూడా మాతృభాషలోనే నేర్చుకుంటామని భాషాశాస్త్రవేత్తలు చెబుతున్నారు.

లిఅభివృద్ధి చెందిన దేశాల్లో మాతృభాషకు ప్రాధాన్యంలి

రష్యా,జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ లాంటి దేశాలలో మాతృభాషలోనే ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు విద్యాభ్యాసం ఉన్నందువలన అక్కడ శాస్త్ర సాంకేతిక పరిశోధనలు అభివృద్ధి చెందాయి. ధనిక దేశాలు మాతృభాష ప్రాధాన్యతను గుర్తించి వారి విద్యా విధానాలు మార్చుకుంటున్నాయి. విలువైన విజ్ఞానము మాతృభాష ద్వారానే అందుతుంది.

**త్వరలో అమలు కాబోయే నూతన విద్యా విధానంలో మాతృ భాషకు తగిన ప్రాధాన్యత**

కస్తూరి రంగన్ అధ్యక్షతన ఏర్పడిన నూతన విద్యా విధానం కూడా ప్రాథమిక స్థాయిలో మాతృ భాష బోధన జరగాలని సిఫారసు చేసింది. అమ్మ భాషను అంతరించేలా చూడకూడదని, మిగతా



భాషలకు ప్రాధాన్యత ఇస్తూనే మాతృ భాషకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వీలైతే పదవ తరగతి వరకు కూడా మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని నూతన విద్యా విధానం చైర్మన్ కస్తూరి రంగన్ తన నివేదికలో తెలిపారు.

**వ్యక్తికి గుర్తింపు వచ్చేది మాతృభాష వలననే**

ఒక వ్యక్తికి, సమాజానికి గుర్తింపు వచ్చేది మాతృ భాష మరియు సంస్కృతి వలననే. ఇవి రెండు లేనప్పుడు మనుషులు విలువలు కోల్పోతారు. వ్యక్తిత్వాన్ని కోల్పోతారు ప్రాచీన విజ్ఞానాన్ని శాశ్వతంగా దూరం చేసుకుంటారు. ప్రతి సంవత్సరము మాతృ భాషను వదిలి పరభాష చదువుతున్న విద్యార్థుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తద్వారా కొద్ది సంవత్సరాల్లోనే మాతృ భాషలు అంతరించిపోయే ప్రమాదం పొంచి ఉంది. ప్రైవేట్ పాఠశాలలో దాదాపు వంద శాతం ప్రాథమిక విద్యా బోధన కూడా ఇంగ్లీష్ లోనే జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అధికశాతం ఆంగ్ల మాధ్యమంలోనే బోధించ పడుతోంది.

**మాతృభాషను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి విధి**

పాలకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మాతృ భాషా సంస్కృతుల ప్రాధాన్యాలు గుర్తిస్తేనే మాతృభాష బతుకు బట్టకట్టుతుంది. సామాన్యుడికి తెలిసిన మాతృభాషలో ప్రభుత్వ వ్యవహారాలు జరిగేలా పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి. దూరదృష్టితో వ్యవహరించి ప్రాథమిక స్థాయి వరకు కనీసం మాతృభాషలో విద్యాబోధన జరిపితే మాత్రమే మాతృభాష జీవిస్తుంది. మాతృ భాష గొప్పది. మాతృభాష ని గౌరవించుధాం. బాష పరిరక్షణ కి నడుం బిగించి కాపాడుకుంధాం.

**రచయిత:తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి....తెలంగాణ రాష్ట్రం. 9848811424.**

## ఉపసంహరించుకోవడమే వివేకం

భక్తి



"తాబేలు తన అవయవాలను అన్ని వైపుల నుంచి లోపలికి ముడుచుకున్నట్టు... ఇంద్రియాలను విషయాసక్తుల నుంచి అన్ని విధాలా ఉపసంహరించుకున్న వ్యక్తి బుద్ధి స్థిరంగా ఉన్నట్టు భావించాలి" అని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు చెబుతున్నాడు. ఉపసంహరించుకోవడమే వివేకం"తా

బేలు తన అవయవాలను అన్ని వైపుల నుంచి లోపలికి ముడుచుకున్నట్టు... ఇంద్రియాలను విషయాసక్తుల నుంచి అన్ని విధాలా ఉపసంహరించుకున్న వ్యక్తి బుద్ధి స్థిరంగా ఉన్నట్టు భావించాలి" అని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు చెబుతున్నాడు. శ్రీకృష్ణుడు ఇంద్రియాలకు చాలా ప్రాధాన్యం ఇస్తాడు. ఎందుకంటే అవి మన అంతర్గత ప్రపంచానికి, బాహ్య ప్రపంచానికి మధ్య ద్వారాలలాంటివి. తాబేలును ఉదాహరణగా తీసుకుంటే... అది ప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడు తన అవయవాలను లోపలికి ముడుచుకుంటుంది. అదే విధంగా ఇంద్రియాలను ప్రేరేపించే, ప్రలోభపెట్టే విషయాలతో ఇంద్రియాలు జతకూడడం గమనించినప్పుడు... మన ఇంద్రియాలను లోపలికి ఉపసంహరించుకోవాలని శ్రీకృష్ణుడు సలహా ఇస్తున్నాడు. ప్రతి ఇంద్రియానికి రెండు భాగాలు ఉంటాయి. ఒకటి బయటికి కనిపించే కన్ను లాంటి బాహ్యమైన భాగం.. రెండవది కన్నును నియంత్రించే మెదడులోని ఇంద్రియ నియంత్రిత భాగం. ఇంద్రియాలు, ఇంద్రియార్థాల మధ్య పరస్పర స్పందనలు రెండు స్థాయిలలో జరుగుతాయి. మొదటిది... కాంతి తాలూకు కణాలు (ఫోటాన్లు) బాహ్య ఇంద్రియ పరికరమైన కన్నును చేరినప్పుడు.. కన్ను దానంతట అదే కాంతికి స్పందిస్తుంది. అదే విధంగా మిగిలిన ఇంద్రియ పరికరాలు కూడా తమతమ ఇంద్రియ విషయాలకు వాటంతట అవే స్పందిస్తాయి. ఇక రెండవ స్థాయి అనేది... ఇంద్రియాలకు, వాటిని నియంత్రించే మెదడులోని భాగాలకు మధ్య జరుగుతుంది. చూడాలనే కోరికే కంటి వికాసానికి కారణం. ఆ కోరిక ఇంద్రియాన్ని నియంత్రిచే భాగంలో ఉంది. సాంకేతికపరంగా దాన్ని 'ప్రేరేపిత దృష్టి' (మోటివేటెడ్ పర్సెప్షన్) అని పిలుస్తారు. ఇక్కడ మనం చూడాలనుకున్నవాటినే చూస్తాం. వినాలనుకున్నవాటినే వింటాం. కానీ సమగ్రంగా చూడలేం, సంపూర్ణంగా వినలేం. కృష్ణుడు ఇంద్రియాల గురించి ప్రస్తావించినప్పుడు... కోరికలను ఉత్పత్తి చేసే ఇంద్రియ నియంత్రక భాగం గురించి వివరిస్తున్నాడు. మనం ఇంద్రియాలను భౌతికంగా మూసేసినా... మన కోరికలను సజీవంగా ఉంచడం కోసం మనస్సు తన ఊహాశక్తిని ఉపయోగిస్తుంది. ఎందుకంటే మనస్సు ఈ నియంత్రణలన్నిటి కలయిక కాబట్టి. ఇంద్రియాలను నియంత్రించేవాటిని. ఇంద్రియాల భౌతిక భాగం నుంచి వేరు చేయాలని శ్రీకృష్ణుడు మనకు మార్గనిర్దేశం చేస్తున్నాడు. తద్వారా మనం ఎల్లప్పుడూ ఉత్తేజపరిచే లేదా నిరుత్సాహపరిచే బాహ్య పరిస్థితుల నుంచి స్వేచ్ఛను (మోక్షాన్ని) పొందుతాం. ఏ పరిస్థితుల్లో ఎప్పుడు వెనకడుగు వెయ్యాలో, అంటే ఇంద్రియాలను ఎప్పుడు ఉపసంహరించుకోవాలో తెలుసుకోవడమే వివేకం.

## ఇలా ఆరోగ్యం బ్రహ్మాండం



మూడు పూటలా సుష్టుగా భోంచేయకుండా, తక్కువ పరిమాణాల్లో ఎక్కువసార్లు తినాలి
ఆకుపచ్చని కూరగాయలు, ముదురు రంగు పళ్లు తినాలి
యవ్వనంగా కనిపించడం కోసం సౌందర్య సాధనాల మీద ఆధారపడకుండా, ఆ ఫలితం ఆహారం ద్వారా పొందే ప్రయత్నం చేయాలి
వ్యాయామం కష్టపడి కాకుండా ఇష్టపడి చేయాలి. డాన్స్, ఒంటిని శ్రమ పెట్టే ఆటలు కూడా వ్యాయామాలే!
ఆహారంలో తెల్లని పదార్థాలను తగ్గించి, గోధుమలతో తయారైన పాస్తా, బ్రెడ్, బ్రౌన్ రైస్ వాడకం పెంచాలి
ఉదయం అల్పాహారం మానకూడదు. నిద్ర లేచిన రెండు గంటల్లోపే బ్రేక్‌ఫాస్ట్ ముగించాలి. దాన్లో ప్రొటీన్లు, పిండి పదార్థాలు తప్పక ఉండేలా చూసుకోవాలి
బరువులు ఎత్తే వ్యాయామాలతో కండలు పెరుగుతాయి అనేది అపోహ! కాబట్టి ఎముకల సాంద్రత, పటుత్వాలను పెంచే వెయిట్ ట్రైనింగ్ నిస్సంకోచంగా చేయవచ్చు.
ఎంతో అరుదుగా తప్ప జంక్ ఫుడ్ జోలికి వెళ్లకూడదు
చిన్న దూరాలకు వాహనాలు వాడడం మానేయాలి. లిఫ్టుకు బదులుగా మెట్లు వాడాలి.

# ఈ కాలం కోయిలమ్మల రాగాలు



వసంతకాలం అనగానే విరబూసిన పూలు, లేలేత మావి చిగుళు మదిలో మెదులుతాయి. అలాగే, ఈ సీజన్‌లో తమ గానామృతంతో మనల్ని అలరిస్తూ సందడి చేస్తున్నారు దాసరి పార్వతి, దివ్యజ్యోతి, దుర్గవ్వలు. టాలెంట్ ఉంటే ఏ మూలన ఉన్నా అవకాశాలు అవే వెతుక్కుంటూ వస్తాయి అనే మాటలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు. పని కష్టం మర్చిపోవడానికి నోటినుండి వెలువడే పదాలే పాటలుగా ఆకట్టుకుంటాయి. అవే జానపదాలై గ్రామీణుల గొంతుల్లో విరాజిల్లుతాయి. అలా మట్టిపరిమళం నుంచి వచ్చిన గొంతుక దుర్గవ్వది. తను పాట పాడితే వెన్నెల చల్లదనమంతా కురుస్తుందా అనిపించే గొంతుక పార్వతిది. అలసిన వేళ పాటే తోడు అంటూ విరిసిన గొంతుక జ్యోతి ది. తెలుగువారి హృదయాలను గెలుచుకున్న ఈ కోయిలమ్మలు తమ కమ్మటి రాగాల వెనక దాగి ఉన్న కష్టాన్ని, తమ పాట తమను నిలబెట్టిన తీరును సాక్షితో పంచుకున్నారు.

**ఊరంతా వెన్నెల... పార్వతి**

ఓ టీవీ కార్యక్రమంలో 'ఊరంతా వెన్నెల మనసంతా చీకటి...' పాటతో యావత్ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది దాసరి పార్వతి. తమ ఊరికి బస్సు రావాలని కోరిన ఆమె మంచి మనసుకు ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకుంది. తెలుగునాట నెట్టింట పార్వతి పాడిన పాటను సెర్చ్ చేయని వాళ్లు లేరు అనేంతగా గుర్తింపు పొందింది. పార్వతి స్వస్థలం కర్నూల్ జిల్లా, లక్కసాగర గ్రామం. వ్యవసాయ కుటుంబం. 'చిన్నప్పటి నుంచి పాటలు పాడుతుండేదాన్ని. ఊళ్లో అందరూ గొంతు కోయిలలా ఉందని మెచ్చుకుంటుండేవారు. స్కూల్లో ఏ కార్యక్రమం జరిగినా నా పాట ఉండేది. చదువుకుంటూనే పొలం పనులకు వెళ్లేదాన్ని.

పొలం పనులకు వచ్చేవాళ్లు కూడా నా చేత పాటలు పాడించుకునేవారు. ఇంటర్మీడియెట్ తర్వాత ఏం చేస్తే బాగుంటుందని ఆలోచించినప్పుడు మా అన్నయ్యల స్నేహితులు మ్యూజిక్ కాలేజీలో చేరమన్నారు. అలా ఇప్పుడు తిరుపతి మ్యూజిక్ కాలేజీలో ఎం.ఎ చేస్తున్నాను. టీవీ ప్రోగ్రామ్ వాళ్లు పెట్టిన ఆడిషన్స్‌లో సెలెక్ట్ అయ్యాను. ఆ సందర్భంగా పాడిన పాటకు మంచి గుర్తింపు వచ్చింది. ఎంతో మంది ప్రశంసిస్తున్నారు. సినిమాల్లో పాడే అవకాశాలూ వస్తున్నాయి. ఇంత గుర్తింపు రావడం అదృష్టంగా భావిస్తున్నాను" అని అలనాటి జ్ఞాపకాలను ఆనందంగా పంచుకుంది పార్వతి.

**మట్టిగొంతుక... దుర్గవ్వ**

పల్లె పాటలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నది మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి దుర్గవ్వ. కూలిపనులు చేసుకుని, జీవనం సాగించే దుర్గవ్వకు ఇటీవల ఓ స్టార్ హీరో సినిమాలో పాట పాడే అవకాశం దక్కింది. ఆమె పాడిన 'అడవి తల్లి..' పాట రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ మార్మోగింది. సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. పల్లె పాటను ప్రాణం పెట్టి పాడిన ఈ సింగర్ కోసం నెటిజన్లు తీవ్రంగా వెతుకుతున్నారు. దుర్గవ్వ పాటకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. కొడుకు, కూతురు ఉన్న దుర్గవ్వ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటుంది.

కాయకష్టంలో వచ్చే పల్లె పదాలు ఎన్నో. "చిన్నతనం నుంచి పాటెన్నడూ నన్ను వీడలేదు. ఓ రోజు నా బిడ్డ నా చేత నాలుగు పాటలు పాడించి చానళ్లలో పెట్టింది. ముందు వద్దన్న. కానీ, పిల్లలు వినలేదు. ఆ పాటలకు మంచి గుర్తింపు వచ్చింది. దీంతో మా దగ్గర కొంతమంది జానపద కళాకారులు నా చేత ఇంకొన్ని పాటలు పాడించారు. అక్కడి నుంచి సినిమాలో పాడే అవకాశం వచ్చింది. ఎక్కడో కూలి చేసుకుని బతికే నేను ఇలా అందరి ముందు పాటలు పాడటం, పేరు రావడం ఆనందంగా ఉంది' అని వివరిస్తుంది దుర్గవ్వ. ప్రైవేట్ ఆల్బమ్‌లలో దుర్గవ్వ పాడిన పాటల్లో 'సిరిసిల్ల చిన్నది..', 'నాయితల్లే.., ఉంగురమే.. రంగైనా రాములాల టుంగూరమే' అనే పాటలకు మంచి గుర్తింపు వచ్చింది.


**ఊరటనిచ్చిన పాట..**

అనుకోకుండా ఎగిసిన గొంతుకలా నెట్టింట వైరల్ అయ్యింది దివ్యజ్యోతి. కరీంనగర్ జిల్లా నర్సింగపురం నుంచి పొట్ట చేతపట్టుకొని హైదరాబాద్ చేరిన కుటుంబం జ్యోతిది. భర్త కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు. జ్యోతి ప్రైవేట్ కంపెనీలలో హౌస్ కీపర్‌గా ఉద్యోగం చేస్తుంది. ఇద్దరు కూతుళ్లు చదువుకుంటున్నారు. యాక్సిడెంట్ అయ్యి భర్త కాలు తీసేయడంతో కుటుబానికి జ్యోతి సంపాదనే ఆదరవు అవుతోంది. "కష్టంలో నాతో పాటు ఎప్పుడూ తోడుండేది పాటనే.

ఆనందమేసినా నోటికొచ్చిన పాటలు పాడుకునేదాన్ని. చాలాసార్లు మాటలే పాటలవుతుంటాయి. నేను పనిచేసే చోట నాగవల్లి మేడం నాచేత పాట పాడించింది. ఆ పాటను సోషల్ మీడియాలో పెట్టడంతో నా గొంతుకు మంచి పేరొచ్చింది. ఇప్పుడు ప్రైవేట్ ఆల్బమ్‌లలో పాటలు పాడుతున్నాను. ఉదయం పూట డ్యూటీ చేస్తున్నాను. రాత్రిపూట పాటలు ప్రాక్టీస్ చేసుకుంటున్నా. నీ గొంతు చాలా బాగుంది. సినిమాల్లోనూ నీ చేత పాటలు పాడిస్తామని పెద్దోళ్లు చెబుతున్నరు" అని ఆనందంగా వివరిస్తుంది జ్యోతి.

మనసు పెట్టి వినాలే కానీ, మన ఇరుగు పొరుగు, మనతోపాటు పని చేసేవారి గొంతుకలలో గమకాలు పలుకుతుంటాయి. గుర్తించి ఆస్వాదించాలి. పదిమందికీ వినిపించాలి. అప్పుడే పాటకు పట్టాభిషేకం జరుగుతుంది.

# ప్రేమించుకోవడం నేర్చుకోవాలి!



2.5 మిలియన్ల ఫాలోవర్లు.. రెండు కవితా సంపుటులు బాగా అమ్ముడవుతున్న రచయిత్రి.. రూపీ కౌర్. ఈ రచయిత్రి ఇప్పుడు ఆడవాళ్లు తమని తాము ప్రేమించుకోవడంలో ఫెయిల్ అవుతున్నారని అంటున్నది.

25 సంవత్సరాల ఈ అమ్మాయి భారత సంతతికి చెందిన కెనడా అమ్మాయి. ఇప్పటిదాకా మహిళ వివక్ష మీద ఎన్నో కవితలు రాసింది. అంతేకాదు.. మహిళల సంరక్షణ, నెలసరి, ఇతర విషయాలపై కూడా గళమెత్తింది. ఆమె చేసిన పోస్ట్ కొన్ని నెలల క్రితం పెద్ద చర్చనీయాంశమయింది. పీరియడ్స్ సమయంలో ప్యాడ్స్ లేకుండా ఆ మరకను చూపిస్తూ ఉన్న ఫొటోతో అందరూ ఆమెపై విమర్శలు కురిపించారు. అయినా కూడా ఆమె ఎక్కడా తగ్గలేదు. తను ఏం చెప్పదలుచుకున్నదో ఆ విషయాన్ని ఆ తర్వాత స్పష్టంగా తెలియచేసింది. ఈ మధ్య ఒక కెనడా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. భారత మహిళలు స్వార్థపరులు, పైగా అమాయకులు అన్నది. అంతటితో ఆగకుండా.. వాళ్లకు తమని తాము ప్రేమించుకోవడం తెలియదంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది. దీంతో సోషల్ మీడియాలో పెద్ద దుమారమే లేస్తున్నది. దీని మీద చర్చ లేవనెత్తడానికి కూడా కారణం ఉందంటున్న ఆమె మాటలు ఇప్పుడంతటా చర్చనీయాంశమైంది.

# నిగనిగలాడే జుట్టుకు..!

–చిక్కటి పెరుగును జుట్టుకు రాసి మెల్లగా మసాజ్ చేయాలి. ఆ తర్వాత పావుగంట పాటు అలాగే వదిలేయాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో షాంపూతో తలస్నానం చేయాలి.

–తేనెలో క్యాస్టర్ ఆయిల్, ఆల్మండ్ ఆయిల్ కలిపి ఒక మిశ్రమంలా తయారుచేసుకోవాలి. బ్రష్‌తో జుట్టు మొత్తం దీన్ని ఐప్లె చేయాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఆ తర్వాత కండీషనర్‌ని వాడడం మరువద్దు.

–రెండు గుడ్లలోని తెల్లసొనను ఒక గిన్నెలోకి తీసుకోవాలి. దీంట్లో పాలు, ఒక టీస్పూన్ ఆలివ్ ఆయిల్, కొద్దిగా నిమ్మరసం వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి 20 నిమిషాల వరకూ అలాగే ఉండనివ్వాలి. తర్వాత చల్లని నీళ్లతో కడిగిస్తే మంచి ఫలితం ఉంటుంది.



# చర్మసౌందర్యం కోసం 'నయా'సినమైడ్!



చర్మ సౌందర్యం, ఆరోగ్యం కోసం సి విటమిన్ తీసుకోవాలని వింటూ ఉంటాం. కానీ అంతకుమించి ఉపయోగకరమైన మరో విటమిన్ గురించిన సమాచారం ఇప్పుడు సౌందర్య ప్రపంచంలో వెలుగులోకి వచ్చింది. అదే 'నియాసినమైడ్'. దీని అసలు రూపం విటమిన్ బి3! చర్మానికి ఇది చేసే మేలు ఏమిటంటే...

చర్మం అడుగున కొల్లాజెన్ కణజాలం ఉత్పత్తిని వృద్ధి చేయడం ద్వారా చర్మం తనంతట తాను మరమ్మతు చేసుకునే స్వభావాన్ని పెంచే గుణం 'నియాసినమైడ్ (విటమిన్ బి3)'కు ఉంది. కాబట్టి చర్మ సౌందర్య చికిత్సలో ఈ విటమిన్‌ను జోడించడం ఎంతో అవసరం. అయితే అంతకన్నా ముందుగా నయాసినమైడ్ గురించి మరిన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం.

**నియాసినమైడ్ అంటే?**

నీటిలో కరిగిపోయే తత్వం ఉన్న నియాసినమైడ్ చర్మ రంధ్రాలు కుంచించుకుపోయేలా చేసి, ముడతలు, సన్నని గీతలను తొలగిస్తుంది. అలాగే చర్మం నిర్జీవంగా మారకుండా నియంత్రిస్తుంది. పిగ్మెంటేషన్‌ను తొలగిస్తుంది. మన శరీరంలో జీవక్రియలు పెరగడానికి ఈ విటమిన్ ఎంతో అవసరం కూడా! అయితే నియాసినమైడ్‌ను మన శరీరం తనంతట తాను సరిపడా తయారు చేసుకోలేదు కాబట్టి బయట నుంచి ఈ విటమిన్ అందేలా చూసుకోవాలి.

**ఎందుకు అవసరం?**

విటమిన్ బి3తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఎనిమిది వారాలు క్రమం తప్పకుండా ఈ విటమిన్ తీసుకుంటే చర్మం బిగుతుగా మారుతుంది. ముడతలు మాయమవుతాయి. మొటిమలకు కారణమయ్యే చర్మపు జిడ్డును నియంత్రించే గుణం కూడా దీని సొంతం. అదే విధంగా విటమిన్ బి3ని సోయా, గ్లిజరిన్, కోజిక్ యాసిడ్‌లతో కలిపి తీసుకుంటే రెట్టింపు ఫలితాలు పొందే వీలుంది. కాబట్టి నియాసినమైడ్‌ను క్రీమ్‌లు, సీరమ్, సన్‌స్క్రీన్ రూపంలో వాడవచ్చు.

ఎవరికి అవసరం?..విటమిన్ బి3తో తయారైన సౌందర్య సాధనాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించవచ్చు. అయితే సున్నితమైన చర్మం కలిగిన వారు కొంత అప్రమత్తంగా ఉండాలి. పొడిచర్మం కలిగిన వారు నియాసినమైడ్ రాసు కుంటే చర్మం తేమగా మారి, మాయిశ్చరైజర్లు, సీరమ్‌లు తేలికగా చర్మంలోకి ఇంకుతాయి. సౌందర్య ప్రపంచంలోకి సరికొత్తగా వచ్చిన ఈ పదం ప్రస్తుతం ఒక ట్రెండ్‌గా మారింది.

# వానల్లో మరింత జాగ్రత్తగా!



వానాకాలంలో ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటాం. అలానే ఈ సీజన్‌లో పెంపుడు జంతువుల ఆరోగ్యం, సంరక్షణ మీద కూడా దృష్టి పెట్టాలి. రెయినీ డేలోనూ పెట్స్ హుషారుగా ఉండేందుకు ఏం చేయాలంటే...

పొడిగా ఉండేలా: పెంపుడు కుక్కలు, పిల్లులు వానలో తడవకుండా చూసుకోవాలి. వాటి పాదాలు తడిగా లేకుండా పొడి వస్త్రం లేదా బ్లాటింగ్ పేపర్‌తో తుడవాలి. తర్వాత యాంటీ ఫంగల్ పౌడర్‌ను రోజుకు ఒకసారి వాటి పాదాల కింద చల్లాలి.

హెయిర్‌కట్: ఈ సీజన్‌లో పెట్స్ జుత్తు ఎక్కువగా ఉంటే వానల్లో తడిస్తే దురద పుడుతుంది. తొందరగా ఆరదు కూడా! కాబట్టి వాటి జుత్తు చిన్నగా కత్తిరించాలి. ముఖ్యంగా పాదాల మధ్య వెంట్రుకలను కత్తిరించాలి. అలానే కాలి గోళ్లను కూడా చిన్నగా కట్ చేయాలి.

క్రిమి, కీటకాలకు దూరంగా: వర్షాకాలంలో రకరకాల క్రిమి కీటకాలు పెట్స్‌ను ఇబ్బందికి గురిచేస్తాయి. అందుచేత పెట్స్ ఒంటి మీద, చెవులు, పాదాల దగ్గర ఇన్‌ఫెక్షన్లు ఉన్నాయేమో గమనించాలి. క్రిములు ఉంటే వెంటనే తొలగించాలి. అలానే వాటి జుత్తును స్పెషల్ షాంపూతో శుభ్రం చేయాలి. వెటర్నరీ డాక్టర్‌ను సంప్రదించి యాంటీ–టిక్ ఆయింట్ మెంట్ తీసుకోవాలి. వాక్‌కు తీసుకెళ్లడం: వర్షాల వల్ల మీ పెంపుడు కుక్కను సాయంత్రం నడకకు తీసుకెళ్లడం మానేసి ఉంటారు. ఎండ ఉన్నప్పుడు కొద్దిసేపు మీ పెట్‌ను ఆరుబయటకు తీసుకెళ్లండి. అకస్మాత్తుగా వర్షం వస్తే తడవకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా వాటికి డాగీ రెయిన్‌కోట్ వేయండి.


# కథలు రాస్తూ.. ఊహలు నిజం చేస్తూ..



కొవిడ్ ప్రబలిన రోజులవి. కామారెడ్డి దగ్గర్లోని ఓ పల్లె. అక్కడ ఓ పాతికేండ్ల యువతి భర్తను కరోనా కబళించింది. ఇద్దరు పిల్లల ఆ తల్లికి ఏం చేయాలో పాలుపోలేదు. భర్త బ్యాంకు ఖాతాలో ఎంత డబ్బుందో కూడా ఆమెకు తెలియదు. ఎలా తెలుసుకోవాలో అర్థం కాలేదు. ఆమె దీనస్థితిని ఎవరో సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ పోస్టును చూసింది శ్రీఊహ. క్షణం ఆలస్యం చేయకుండా ఆయువతి దగ్గరికి వెళ్లింది. తనకు చేతనైన సాయం చేసి వచ్చింది. అయినా.. ఆమె మనసు కుదుటపడలేదు. స్మార్ట్‌ఫోన్ల రూపంలో అరచేతిలోకి వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోలేని స్థితిలో ఎందరో ఉన్నారు. వారికోసం కార్పొరేట్ కొలువును కాదనుకొని.. వీహబ్‌తో సరికొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టింది ఊహ.

'ఎవరీ ట్యాంక్‌బండ్ శివ?..' అని ఆరాతీసింది ఊహ. హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడేవారిని కాపాడటమే లక్ష్యంగా బతుకుతున్నవాడు. కాలుష్య కాసారంలోకి దిగడమే ఆశ్చర్యమైతే, ఎందరి ప్రాణాలో కాపాడటం అద్భుతం అనుకుంది. అతణ్ని కలిసింది. తన గాథంతా తెలుసుకుంది. 'శివ అంటే ఈడే' అనే కథను రాసింది. అదికాస్తా వైరల్ కావడంతో అప్పటి ఐటీ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కేటీఆర్ ట్యాంక్‌బండ్ శివకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ప్రకటించారు.

ఇంతకీ ఎవరీ ఊహ. కొందరి వ్యథలు తీర్చాలనీ, మరికొందరి గాథలు ప్రపంచానికి చాటిచెప్పాలని భావిస్తున్న శ్రీఊహ చిక్కటి రచన చేసే చక్కటి సాహితీమూర్తి. సామాజిక కోణంలో సాగే ఆమె సాహితీ ప్రస్థానంలో రెండు పుస్తకాలు వెలుగు చూశాయి. ఆమెకు ప్రతిష్ఠాత్మక అవార్డులు తెచ్చిపెట్టాయి. సోషల్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ ద్వారా ఎందరో మహిళల ఊహలకు రెక్కలు తొడుగుతున్న శ్రీఊహ కథ ఇది..శ్రీఊహ సజ్జ.. పుట్టింది, పెరిగింది హైదరాబాద్‌లోనే! కోల్‌కతా ఐఐఎంలో ఎంబీఏ చేసింది. తర్వాత నల్సార్ లా యూనివర్సిటీలో పీజీ డిప్లొమా చదివింది. చదువు పూర్తవడంతోనే సాఫ్ట్‌వేర్ కొలువు కొట్టింది. ఏడాదికి రూ.30 లక్షల ప్యాకేజీ. తండ్రి జర్నలిస్ట్. తల్లి బ్యాంకర్. అన్నీ ఉన్నా.. ఏదో వెలితి. కామారెడ్డి యువతి కన్నీటి గాథ ఊహను కలిచివేసింది. కార్పొరేట్ ఉద్యోగానికి టాటా చెప్పింది. సామాజిక జీవనానికి శ్రీకారం చుట్టింది. నలుగురికీ మేలు చేయాలనే లక్ష్యంతో వీహబ్‌లో ఇన్నొవేషన్ ఎకో సిస్టమ్ సోషల్ సెక్టార్‌లో డైరెక్టర్‌గా పనిచేస్తున్నది.



'మహిళా సామాజిక వ్యవస్థాపకత' (సోషల్ ఆంత్రప్రెన్యూర్‌షిప్) ద్వారా అనేకమంది గ్రామీణ మహిళలను ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నది. ఆంత్రప్రెన్యూర్‌గా ఎదిగే క్రమంలో అతివలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరిస్తున్నది. సమాజంలో సానుకూల మార్పులను తీసుకురావడానికి వ్యాపారాత్మక నమూనాలను వివరించి.. గ్రామీణ మహిళలను వ్యాపార రంగం వైపు అడుగులు వేయిస్తున్నది. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, సామాజిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, విద్య, ఆరోగ్యం లాంటి అంశాల్లో మార్పు కోసం తనవంతుగా కృషి చేస్తున్నది.

వీహబ్‌లో చేరాక మహిళా ఆంత్రప్రెన్యూర్లను గుర్తించడం, వారిని ప్రోత్సహించడం పనిగా పెట్టుకుంది ఊహ. వారి ప్రయాణంలో ఉన్న ప్రతిబంధకాలను అధిగమించేందుకు చేయూతను ఇస్తున్నది. 'మహిళా పారిశ్రామికవేత్తల కోసం వ్యాపార ఆలోచనల అభివృద్ధి, వ్యాపార ప్రణాళికలు రూపొందించడం, ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగ సంస్థలు, పెట్టుబడిదారులు వంటి వ్యాపార భాగస్వాములతో సుస్థిర సంబంధాలు ఏర్పరచడం, కొత్త కార్యక్రమాలు రూపొందించడం, ప్రభుత్వ పథకాలు సంబంధిత ఆంత్రపెన్యూర్స్‌కు ఉపయోగపడేలా చూడటం, ఇన్నొవేషన్ ప్రోత్సాహకాలు, నిధుల సమీకరణ వంటి కార్యక్రమాలను పర్యవేక్షించడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడం, మారెట్ రీసెర్చ్, గవర్నమెంట్ రిలేషన్స్ తదితర టాస్కులు చేస్తుంటాను.



సృజనాత్మకత, పట్టుదల ఉన్న మహిళలను ప్రోత్సహిస్తే అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయి. వారి ప్రతిభకు తగ్గ వేదికను అందించడానికి అహరహం పనిచేస్తున్నాను' అని చెబుతున్నది ఊహ. ఈ ప్రయాణంలో కేవలం వీహబ్ టవర్‌కే పరిమితం కాలేదామె! కొండలు, గుట్టలు, వాగులు, వంకలు దాటి.. వేలాది మందికి వ్యాపార పాఠాలు నేర్పింది. ఎంతోమంది పట్టణ, గ్రామీణ మహిళలను వీహబ్‌కు రప్పించగలిగింది. ప్రభుత్వం నుంచి ఆర్థికంగా తోడ్పాటు అందేలా కృషి చేస్తున్నది.

**సాహితీ సాగు..**

ఊహకు సాహిత్యమంటే ప్రాణం. తీరిక సమయాల్లో మనసు కదిలించే కథలు రాయడం తనకు వారసత్వంగా అబ్బిన వ్యసనం అంటుందామె. ఈ సాహితీ సాగులో వెలువడిన సంకలనాలే 'ఇసుక అద్దం', 'బల్కావ్'. 'ఇసుక అద్దం'లో స్త్రీల సహజమైన శరీరధర్మాల చుట్టూ సమాజం అల్లిన మార్మిక భావజాలం, నిర్దేశించిన సౌందర్య ప్రమాణాలు, కెరీర్ కోసం పోటీ, కుటుంబ సంబంధాల్లో దూరాలు, నైతిక ప్రమాణాల్లో హిపోక్రసీ, పిల్లల పెంపకంలో సమస్యలు తదితర అంశాలను అధారంగా చేసుకొని అందమైన కథలు రాసిందామె! ఊహ తన కథల్లో పాత్రలను బాధితులుగా చిత్రీకరించదు. బలమైన వ్యక్తిత్వం ఉన్నవారిగా చూపుతుంది. ఇక రెండో పుస్తకం 'బల్కావ్'! అంటే బాల్కనీ అని అర్థం. తన సోలో బ్యాక్‌ప్యాక్ విహారాల్లోంచి ఇందులోని కథలు పుట్టాయి. వీటిలో కొన్ని ప్రత్యక్షంగా చూసి రాసినవైతే, మరికొన్ని ఊహించి రాసినవి. ఆమె కథా వస్తువులు ఇప్పటి కాలజాలం నుంచి కొన్ని పుడితే వందలేండ్ల కిందటి గాథలు మరికొన్ని.

**వృత్తి.. ప్రవృత్తి.. సంతృప్తి..**

'ఇసుక అద్దం' పుస్తకానికి యండమూరి వీరేంద్రనాథ్ ఉగాది పురసారం, పురాణం శ్రీనివాస శాస్త్రి కథా పురసారం లభించాయి. అందులోని 'చుక పొడిచింది'కి వాయిస్ అఫ్ తెలంగాణ అవార్డు, హాసిని రామచంద్ర ఫౌండేషన్ కథా పురసారం, ఖమ్మం ఈస్థటిక్స్ పురసారం దక్కాయి. అలాగే ఈ పుస్తకం ద్వారా ఊహ కొన్ని సామాజిక సమస్యల గురించి ప్రస్తావించింది. దీనికిగానూ, గతేడాది విడుదలైన '50 ఇన్‌స్పైరింగ్ విమెన్ ఆఫ్ తెలంగాణ' ఫీచర్‌లో ఊహకు చోటు లభించింది. ఇసుక అద్దంలోని 'వాష్' అనే కథను ఢిల్లీలో కేంద్ర సాహిత్య అకాడమీ పెద్దల సమక్షంలో ప్రెజెంట్ చేసే అవకాశం కూడా దక్కింది. 'ఇసుక అద్దం'లో ప్రస్తావించిన పలు అంశాలు కేస్ స్టడీస్‌లా తీసుకుంటామని ఢిల్లీ యూనివర్సిటీలో ఓ ప్రొఫెసర్ పేర్కొనడం ఊహ రచనా వైచిత్రిని తెలియజేస్తుంది. 'కొందరు చేస్తున్న వృత్తిలో సంతృప్తిని వెతుక్కుంటారు. మరికొందరు తమ ప్రవృత్తికి తగ్గ పనులు చేస్తూ ఆనందాన్ని పొందుతారు. నేను ఈ రెండిటినీ ఎంజాయ్ చేస్తున్నా' అంటున్న ఊహ మరెందరికో ఆదర్శమని చెప్పకుండా ఉండలేం!




## యూఎస్ ఫెడ్ రిజర్వ్ ఎఫెక్ట్.. ఒక్క రోజే రూ.4.92 లక్షల కోట్ల సంపద ఆవిరి..!

**ముంబై-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లలో మంగళవారం ఒక్కరోజే రూ.4.92 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. మంగళవారం వరుసగా రెండో రోజు దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టపోయాయి. మంగళవారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30 1,064.12 పాయింట్ల పతనంతో 80,684.45 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 1,136.37 పాయింట్ల వరకూ నష్టపోయి 80,612.20 పాయింట్ల కనిష్టానికి పతనమైంది. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,92,644 కోట్ల నష్టంతో రూ.4,55,13,913.24 కోట్లకు పడిపోయింది. బుధవారం యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయం వెలువడనుండటంతో ఇండెక్సులు పతనం కావడం ప్రాధాన్యం సంతరించుకున్నది. బీఎస్ఈ-30లోని బ్లూ చిప్ కంపెనీలన్నీ నష్టాలతో ముగిశాయి. భారతీ ఎయిర్ టెల్, ఇండస్ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఏషియన్ పెయింట్స్, లార్సెన్ అండ్ టర్బో, రిలయన్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ స్టాక్స్ భారీగా నష్టపోయాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. యూరోపియన్ యూనియన్ మార్కెట్లలో అత్యధికం పతనంతో స్థిరపడ్డాయి. వాల్ స్ట్రీట్ మార్కెట్ సోమవారం లాభాలతో ముగిసింది. ఇదిలా ఉంటే, దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు సోమవారం రూ.278.70 కోట్ల పెట్టుబడులు ఉపసంహరించారు.



## స్టాక్ మార్కెట్లు క్రాష్.. వెయ్యి పాయింట్లకుపైగా పతనమైన సెన్సెక్స్..!




**ముంబై-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు క్రాష్ అయ్యాయి. సెన్సెక్స్ వెయ్యి పాయింట్లకుపైగా పతనం కాగా.. నిఫ్టీ 330 పాయింట్లకుపైగా దిగజారింది. రూపాయి పతనం, అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఈ క్రమంలో స్టాక్ అమ్మకాల నేపథ్యంలో ఒక్కసారిగా కుదేలయ్యాయి. మంగళవారం సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 81,511.81 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇక మళ్లీ ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 81,613.64 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,612.20 పడిపోయింది. చివరకు 1,064.12 పాయింట్లు పతనమై.. 80,684.45 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 332.25 పాయింట్ల నష్టపోయి.. 24,336.00 వద్ద స్థిరపడింది. మార్కెట్‌లో దాదాపు 1,497 షేర్లు పురోగమించగా.. 2,360 షేర్లు పతనమయ్యాయి. మరో 85 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, హీరో మోటోకార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ టాప్ లూజర్‌గా నిలిచాయి. కేవలం సిప్లా మాత్రమే లాభపడింది. ఆటో, బ్యాంక్, ఎనర్జీ, మెటల్, ఆయిల్, గ్యాస్ షేర్లు శాతం చొప్పున పతనం కాగా.. అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం పడిపోయాయి.

## రూపీ @ 84.91
## ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ



**న్యూఢిల్లీ-నవభూమి:** రూపాయి విలువ మరింత క్షీణించింది. సోమవారం ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపీ మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే మరో 11 పైసలు పడిపోయి మునుపెన్నడూ లేనివిధంగా 84.91 స్థాయికి పతనమైంది. పెరిగిన అమెరికా బాండ్ ఈల్డ్స్, దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్.. రూపీని కూలదోశాయని ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. ఇక ఉదయం ఆరంభంలో రూపీ ట్రేడింగ్ 84.83 వద్ద మొదలైంది. ఈ క్రమంలోనే ఒకానొక దశలో 84.93 స్థాయికి తగ్గింది. అయితే చివర్లో కాస్త కోలుకొని 84.91 వద్ద స్థిరపడింది. శుక్రవారం కూడా రూపాయి 8 పైసలు కోల్పోయి రికార్డు స్థాయిలో 84.80 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. కాగా, గతకొద్ది రోజులుగా ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్ ముందు రూపాయి వెలవెలబోతూనే ఉన్నది. దీంతో దేశీయ దిగుమతులు భారంగా మారుతున్నాయి. పరిస్థితులు మరింత దిగజారకుండా రిజర్వ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

## మ్యూచువల్ ఫండ్స్ ఆస్తులు రూ.67.81 లక్షల కోట్లు



**న్యూఢిల్లీ-నవభూమి:** మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్) విభాగంలో అప్‌ట్రెండ్ కొనసాగుతోంది. ఈ ఏడాది జనవరి 1న రూ.52.44 లక్షల కోట్లుగా ఉన్న ఓపెన్ ఎంఎఫ్ పథకాల నిర్వహణలోని ఆస్తులు గత నెలాఖరు నాటికి 29 శాతం పెరిగి రూ.67.81 లక్షల కోట్లకు చేరాయి. ఇదే సమయంలో ఈక్విటీ పథకాల నిర్వహణలోని ఆస్తులు రూ.22.5 లక్షల కోట్ల నుంచి రూ.30.35 లక్షల కోట్లకు, మల్టీక్యాప్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తులు రూ.1.94 లక్షల కోట్ల నుంచి 38 శాతం వృద్ధి రేటుతో రూ.2.68 లక్షల కోట్లకు చేరాయి. ఇండెక్స్ ఫండ్స్, ఈటీఎఫ్, గోల్డ్ ఈటీఎఫల నిర్వహణలోని ఆస్తుల విలువ కూడా 28 శాతం వృద్ధితో రూ.8.83 లక్షల కోట్ల నుంచి రూ.11.29 లక్షల కోట్లకు చేరింది. హైబ్రిడ్, డెట్, లిక్విడ్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తుల విలువ సైతం భారీగా పెరిగింది. అధిక రాబడులతో ఇన్వెస్టర్లు ప్రస్తుతం బ్యాంకు డిపాజిట్లపై కంటే ఈక్విటీ, మల్టీకాప్ ఫండ్స్‌పై ఆసక్తి చూపడం ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

## ఐపీఓ మార్కెట్ కళకళ

**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ నెల ప్రైమరీ మార్కెట్ పబ్లిక్ ఆఫరింగ్‌లతో (ఐపీఓ) కళకళలాడుతోంది. ఇప్పటికే నాలుగు కంపెనీల ఐపీఓలు పూర్తి కాగా.. ఇంటర్నేషనల్ జెమ్మోలాజికల్ ఇష్యూ మంగళవారంతో ముగియనుంది. తాజాగా మరో 6 కంపెనీలు తమ ప్రణాళికలను ప్రకటించాయి. దాంతో సంఖ్య 11కు చేరనుంది. నెలాఖరు నాటికి మరో 2-3 కంపెనీలు కూడా ఐపీఓ పూర్తి చేసుకునే అవకాశాలున్నాయి. దాంతో ఈ ఏడాదిలో అత్యధిక కంపెనీలు ఐపీఓకు వచ్చిన నెలగా డిసెంబరు నిలిచిపోనుంది. ఈ సెప్టెంబరులో 12 కంపెనీలు ఐపీఓకి వచ్చాయి. కాగా, అక్టోబరులో 6 కంపెనీలే ఇష్యూకు వచ్చినప్పటికీ, అత్యధికంగా రూ.38,689 కోట్లు సమీకరించాయి.

# బంగారం ఆభరణాల వాడకం బాగానే పెరుగుతోంది.. ఇక్రా అంచనా..!



**ముంబై-నవభూమి:** బంగారం అంటే మహిళలకు ఎంతో మక్కువ. ప్రతి ఒక్కరూ పండుగలు, కుటుంబ శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేయాలని తలపోస్తారు. సాధ్యం కాకుంటే ఉన్న బంగారం ఆభరణాలే ధరిస్తారు. కానీ, కొనేండ్లుగా బంగారం ఆభరణాల వినియోగం క్రమంగా వృద్ధి చెందుతోంది. దీనికి తోడు దేశీయంగా బంగారం దిగుమతిపై సుంకాల తగ్గింపు.. అంతర్జాతీయ మార్కెట్లతోపాటు దేశీయంగా బంగారం ధరల్లో ఒడిదొడుకులు.. వినియోగదారుడి సెంటిమెంట్ బలోపేతం.. పెండ్లిండ్లు పండుగల సీజన్ల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో బంగారం ఆభరణాల వినియోగం 14-18 శాతం పెరుగుతుందని ప్రముఖ రేటింగ్ సంస్థ 'ఇక్రా' అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో బంగారం ఆభరణాల వినియోగం 18 శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ద్వితీయ త్రైమాసికంలో బంగారం కడ్డీలు, బంగారం నాణెల కొనుగోళ్లు పెరిగాయి. 2024 జూలైలో బంగారం దిగుమతిపై సుంకం 900 బేసిక్ పాయింట్లు తగ్గించడం, దరిమిలా కొంతకాలం బంగారం ధరల్లో సర్దుబాట్లు నమోదయ్యాయి. సాధారణంగా ప్రతి ఆర్థిక సంవత్సరంలో ద్వితీయ త్రైమాసికంలో బంగారం ఆభరణాల కొనుగోళ్లు బలహీనంగా ఉంటాయి. కానీ, సుంకాల తగ్గింపుతోపాటు నైరుతి రుతుపవనాల్లో వర్షాలు కురవడం, పవిత్ర దినాలు, పెండ్లిండ్ల సీజన్ నేపథ్యంలో బంగారం ఆభరణాలకు గిరాకీ పెరిగింది. సంఘటిత మార్కెట్లో సానుకూల వాతావరణం నెలకొంది. ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాల్లో స్టోర్ల ఏర్పాటుకు వివిధ జ్యువెల్లరీ సంస్థలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలోనూ పవిత్ర దినాలు ఎక్కువగా ఉండటం వల్ల బ్రాండెడ్ బంగారం ఆభరణాలకు గిరాకీ పెరుగుతున్నదని ఇక్రా తెలిపింది. జూలైలో దిగుమతి సుంకాలు తగ్గింపు, నవంబర్ నెలలో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత స్వల్పకాలం బంగారం ధరల్లో సర్దుబాటు నెలకొంది. గత ఏడు త్రైమాసికాలుగా బంగారం ధరలు పెరుగుతూ వస్తున్నాయి. గ్లోబల్ ఆర్థిక రంగాల్లో ఒడిదొడుకులు, భౌగోళిక ఉద్రిక్తతలతో బంగారంపై ఇన్వెస్టర్ల పెట్టుబడులు పెరిగిపోతున్నాయి.

# ఎడాపెడా రైటాఫ్‌లు



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ బ్యాంకింగ్ రంగం మెడకు నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ లేదా మొండి బకాయిలు) గుదిబండలా తయారయ్యాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత ప్రధానమైన వాణిజ్య బ్యాంకులు గత పదేండ్లలో వదిలించుకున్న ఎన్‌పీఏల తీరే ఇందుకు నిదర్శనం. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు కొలువుదీరిన దగ్గర్నుంచి ఏకంగా రూ.12 లక్షల కోట్లకుపైగా లోన్లను బ్యాంకర్లు రైటాఫ్ చేశారు. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు దేశీయ కమర్షియల్ బ్యాంకులు రూ.12.3 లక్షల కోట్ల రుణాలను ఖాతా పుస్తకాల నుంచి తొలగించినట్టు తాజాగా పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

**రూ.6.5 లక్షల కోట్లు**

గడిచిన ఐదేండ్లలో బ్యాంకుల్లో జరిగిన రైటాఫ్‌ల్లో అత్యధికం ప్రభుత్వ బ్యాంకులు చేసినవే కావడం గమనార్హం. ఏకంగా రూ.6.5 లక్షల కోట్ల లోన్లను ఎన్‌పీఏలుగా నిర్ధారించి ఖాతా పుస్తకాల నుంచి తీసేశాయి. ఇక గత ఆర్థిక సంవత్సరం (2023-24) బ్యాంకు రుణాల్లో ఒక శాతం రైటాఫ్‌ల కిందికే పోయాయి. ఈ నేపథ్యంలోనే కొత్త రుణాల్లో ప్రభుత్వ బ్యాంకుల వాటా 51 శాతానికి పడిపోయింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది 54 శాతంగా ఉన్నది. మరోవైపు ఈ ఏడాది సెప్టెంబర్ ఆఖరునాటికి ప్రభుత్వ బ్యాంకుల మొత్తం రుణాల్లో స్థూల నిరర్థక ఆస్తులు 3.01 శాతానికి పెరిగాయి. ప్రైవేట్ బ్యాంకుల్లో ఇవి 1.86 శాతమే.

**ఎస్బీఐ టాప్**

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ).. లోన్ రైటాఫ్‌ల్లో టాప్‌లో ఉన్నది. గత పదేండ్లలో ఎస్బీఐ తమ ఖాతా పుస్తకాల నుంచి తీసేసిన రుణాల విలువ రూ.2 లక్షల కోట్లుగా ఉన్నది. ఆ తర్వాత పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రూ.94,702 కోట్లతో కొనసాగుతున్నది. కాగా, లోన్ రైటాఫ్ అంటే రుణాలను తీసుకున్నవారిని పూర్తిగా వదిలేయడం కాదని, వారి నుంచి రుణ బకాయిలను వసూలు చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి చెప్తున్నారు. రికవరీ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని అంటున్నారు. అయితే ఇచ్చిన రుణం, దానిపై వడ్డీ మొత్తాల్లో ఎంతో కొంతే చివరకు తిరిగొస్తుందని, కొన్ని కేసుల్లో బ్యాంకులు పెద్ద ఎత్తున నష్టపోయిన సందర్భాలూ ఉంటున్నాయని బ్యాంకింగ్ ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి. కోర్టులు, డెట్ రికవరీ ట్రైబ్యునళ్లు, సెటిల్మెంట్లు ఇలా అనేక ఖర్చుల్ని బ్యాంకులు భరించాల్సి వస్తున్నదని కూడా గుర్తుచేస్తున్నారు.

ఇదీ సంగతి..

సామాన్యులు, సగటు వేతన జీవులు, చిరు వ్యాపారులు రుణాల కోసం వెళ్తే లక్ష ప్రశ్నలతో, సవాలక్ష విచారణలు, పరిశీలనలు చేస్తున్న బ్యాంకులు.. కార్పొరేట్లకు మాత్రం రెడ్ కార్పెట్ పరుస్తున్నాయి. అడిగిందే ఆలస్యం కోట్ల రూపాయల్లో లోన్లను మంజూరు చేస్తున్నారు. ప్రభుత్వాలు సైతం ఇందుకు వంత పాడుతున్నాయి. చివరకు తీర్చలేమని వారు చేతులెత్తేస్తే.. దివాలా ముసుగులో బ్యాంకర్లూ ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతున్నది. అవును.. బ్యాంకులు రైటాఫ్ పేరిట ఖాతా పుస్తకాలను క్లీన్ చేసుకుంటున్న రుణాల్లో బడా వ్యాపార, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు పొందిన రుణాలే ఎక్కువ మరి. నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ, విజయ్ మాల్యా తదితర కేసులే ఇందుకు ఉదాహరణ. బ్యాంకులను మోసం చేసి వేల కోట్ల రూపాయల రుణాలను తీసుకుని వీరంతా దేశం విడిచి పారిపోయిన సంగతి విదితమే. ఈ కేసులను సీబీఐ, ఈడీలు విచారిస్తుండగా.. విదేశీ కోర్టుల్లో న్యాయం కోసం పోరాడాల్సిన దుస్థితి నెలకొన్నది.

2018-19లో గరిష్ఠంగా రూ.2.4 లక్షల కోట్ల **రుణాల రైటాఫ్.**

2023-24లో 1.7 లక్షల కోట్లు.

కొత్తగా రుణాలనిచ్చేందుకు వెనుకాడుతున్న ప్రభుత్వ బ్యాంకులు.

ఈ సెప్టెంబర్ 30నాటికి పీఎస్‌బీల జీఎన్‌పీఏ రూ.3,16,331 కోట్లు.

ప్రైవేట్ బ్యాంకుల్లో 1,34,339 కోట్లే.

ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య ప్రభుత్వ బ్యాంకుల లోన్ రైటాఫ్ రూ.42,000 కోట్లు.

## డీలర్ భాగస్వాములతో గ్రామీణ కస్టమర్ కనెక్ట్ కార్యక్రమం

### తెలంగాణ గ్రామీణ మహోత్సవ్‌ను నిర్వహిస్తున్న టొయోటా కిర్లోస్కర్ మోటర్



**న్యూఢిల్లీ-నవభూమి:** కస్టమర్ రీచ్ మరియు కనెక్షన్‌ని పెంపొందించాలనే తమ నిబద్ధతకు అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న దాని అధీకృత డీలర్‌ల సహకారంతో "తెలంగాణ గ్రామీణ మహోత్సవ్"ను నిర్వహించింది . డిసెంబర్ 13 నుండి 15, 2024 వరకు జరిగిన మూడు రోజుల కార్యక్రమం , తెలంగాణ ప్రాంతంలోని ప్రముఖ ప్రదేశాలలో సౌలభ్యం మరియు యాక్సెసిబిలిటీని నిర్ధారిస్తూ టొయోటా యొక్క సమగ్రమైన ఉత్పత్తులు మరియు సేవలను వినియోగదారులకు చేరువ చేస్తుంది.

హర్ష టొయోటా , కాకతీయ టొయోటా , మోడీ టొయోటా మరియు ఫార్చ్యూన్ టొయోటా లచే నిర్వహించ బడిన ఈ కార్యక్రమం మహబూబ్‌నగర్, మహబూబాబాద్, జనగాం మరియు చేవెళ్ల వంటి ప్రముఖ ప్రదేశాలలో జరుగుతోంది. తెలంగాణ గ్రామీణ మహోత్సవ్ వినియోగదారులకు అమ్మకాలు, సర్వీస్ (టొయోటా సర్వీస్ ఎక్స్‌ప్రెస్ ఆఫర్ కార్ సర్వీస్) యూజ్డ్ కార్ సొల్యూషన్‌లు (కార్ ఎక్స్‌ఛేంజ్ ఆఫర్‌లు) వాహనాలతో పాటు రూ 10,000 వరకు ప్రత్యేక స్పాట్ బుకింగ్ ప్రయోజనాలతో కూడిన సమగ్ర అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. సందర్శకులు విభిన్న అవసరాలు మరియు ప్రాధాన్యతలకు అనుగుణంగా రూపొందించబడిన అర్బన్ క్రూయిజర్ టైసర్, గ్లాంజా, అర్బన్ క్రూయిజర్ హైరైడర్, రూమియన్, ఇన్నోవా క్రిస్టాతో సహా ప్రముఖ టొయోటా మోడళ్లను అన్వేషించవచ్చు.

✓ లిటొయోటా మోడళ్లపై ఆఫర్ ముఖ్యాంశాలు:

- అర్బన్ క్రూయిజర్ టైజర్: రూ. 1,16,500/- వరకు ప్రయోజనాలు
- గ్లాంజా : రూ. 1,38,000/- వరకు ప్రయోజనాలు
- అర్బన్ క్రూయిజర్ హైరైడర్: రూ. 1,38,000/- వరకు ప్రయోజనాలు
- రూమియన్: రూ. 98,500/- వరకు ప్రయోజనాలు
- ఇన్నోవా క్రిస్టా: రూ. 1,20,000/- వరకు ప్రయోజనాలు
- ఫార్చ్యూనర్ మరియు హిలక్స్: ప్రత్యేక ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి

# ఎగుమతులు బెదుర్స్
# నవంబర్‌లో 5 శాతం తగ్గిన ఎక్స్‌పోర్ట్స్




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ ఎగుమతులు మళ్లీ నీరసించాయి. అక్టోబర్ నెలలో రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న ఎగుమతులు ఆ మరుసటి నెలలో ప్రతికూలానికి పడిపోయాయి. గత నెలలో ఎగుమతుల్లో వృద్ధి మైనస్ 4.85 శాతం తగ్గి 32.11 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఇదే సమయంలో దిగుమతులు ఏడాది ప్రాతిపదికన 27 శాతం ఎగబాకి 69.95 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. వంటనూనెలు, ఎరువులు, పసిడి, వెండి దిగుమతులు పుంజుకోవడంతో వాణిజ్యలోటు చారిత్రక గరిష్ఠ స్థాయి 37.48 బిలియన్ డాలర్లుగా నమోదైంది.

ఈ సందర్భంగా వాణిజ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ మాట్లాడుతూ..చమురు ధరల్లో హెచ్చుతగ్గుదలు కారణంగా ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపాయన్నారు. గత నెలలో పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 50 శాతం తగ్గి 3.71 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. చమురేతర ఉత్పత్తుల ఎగుమతులు రికార్డు స్థాయికి చేరుకున్నాయని, దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఎగుమతులు 800 బిలియన్ డాలర్లు అధిగమించే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు.

పసిడి దిగుమతులు హైజంప్

పసిడి దిగుమతులు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గత నెలలో భారత్ 14.86 బిలియన్ డాలర్ల విలువైన పసిడి దిగుమతైంది. క్రితం ఏడాది ఇదే నెలలో చేసుకున్న 3.44 బిలియన్ డాలర్లతో పోలిస్తే నాలుగు రెట్లు పెరిగింది. ముఖ్యంగా పండుగ సీజన్‌తోపాటు పెళ్లిళ్ల సీజన్ కూడా తోడవడంతో బంగారానికి అనూహ్యంగా డిమాండ్ నెలకొన్నదని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు పసిడి దిగుమతులు ఏడాది ప్రాతిపదికన 49 శాతం ఎగబాకి 49 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

గతేడాది ఇది 32.93 బిలియన్ డాలర్లుగా ఉన్నది. బంగారం 25 శాతం వార్షిక రిటర్నులు పంచింది. ప్రస్తుతేడాది అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఆస్తులు ఇదే కావడం విశేషం. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం, బ్యాంకుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటం, పుత్తడిపై దిగుమతి సుంకాలు తగ్గించడం కూడా డిమాండ్ పెరగడానికి ప్రధాన కారణమని విశ్లేషించింది. ప్రస్తుతేడాది బంగారం ధర 23 శాతం ఎగబాకి రూ.78,350కి చేరుకున్నది.

ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్యకాలంలో ఎగుమతులు 2.17 శాతం పెరిగి 284.31 బిలియన్ డాలర్లకు చేరుకోగా, దిగుమతులు 8.35 శాతం ఎగబాకి 486.73 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

దీంతో వాణిజ్యలోటు 202.42 బిలియన్ డాలర్లుగా ఉన్నది. అంతక్రితం ఏడాది ఇది 170.98 బిలియన్ డాలర్లు.

గత నెలలో సర్వీసుల ఎగుమతులు 28.11 బిలియన్ డాలర్ల నుంచి 35.67 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

క్రూడాయిల్ దిగుమతులు 7.9 శాతం అధికమై 16.11 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

## వాణిజ్య లోటు రికార్డు గరిష్ఠం

**న్యూఢిల్లీ-నవభూమి:** ఎగుమతుల రంగం మరోసారి నిరాశావహమైన పనితీరు ప్రదర్శించింది. అక్టోబరు నెలలో రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న ఈ రంగం నవంబరులో మరోసారి తిరోగమనం బాట పట్టింది. కేంద్ర వాణిజ్య శాఖ సోమవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం..నవంబరు నెలలో ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 4.85 శాతం తగ్గి 3,211 కోట్ల డాలర్లకు (రూ.2,72,646 కోట్లు) పడిపోయాయి. అదే సమయంలో దిగుమతులు 27 శాతం పెరిగి రికార్డు స్థాయి 6,995 కోట్ల డాలర్లకు (రూ.5,93,945 కోట్లు) చేరుకున్నా యి. ఫలితంగా వాణిజ్య లోటు ఆల్ టైం గరిష్ఠ స్థాయి 3,784 కోట్ల డాలర్లకు (రూ.3.21 లక్షల కోట్లు) పెరిగింది.

**ఏప్రిల్-నవంబరు కాలానికి..**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-నవంబరు కాలానికి ఎగుమతులు 2.17 శాతం వృద్ధితో 28,431 కోట్ల డాలర్లకు (రూ.24.14 లక్షల కోట్లు), దిగుమతులు 8.35 శాతం పెరుగుదలతో 48,673 కోట్ల డాలర్లకు (రూ.41.33 లక్షల కోట్లు) చేరాయి. వాణిజ్య లోటు 20,242 కోట్ల డాలర్లుగా నమోదైంది.

**చమురు ధరల్లో హెచ్చుతగ్గుల వల్లే ఎగుమతుల క్షీణత**

ముడిచమురు ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు మన ఎగుమతులపై ప్రభావం చూపాయని వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ భరత్వాల్ అన్నారు. గత నెలలో పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 50 శాతం తగ్గి 371 కోట్ల డాలర్లకు పరిమితమయ్యాయని ఆయన వెల్లడించారు. అంతేకాదు, గడిచిన 8 నెలల కాలానికి పెట్రో ఉత్పత్తుల ఎగుమతులు 19 శాతం తగ్గి 4,460 కోట్ల డాలర్లకు పడిపోయాయని ఆయన తెలిపారు. చమురేతర ఉత్పత్తుల ఎగుమతులు మాత్రం మంచి వృద్ధిని నమోదు చేయగలిగాయన్నారు. సేవల ఎగుమతులతో కలిపి ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఎగుమతులు 80,000 కోట్ల డాలర్లకు చేరవచ్చన్నారు. గత నెలలో సేవల ఎగుమతులు 3,567 కోట్ల డాలర్ల (రూ.3.03 లక్షల కోట్లు) స్థాయిలో జరిగి ఉండవచ్చని అంచనా. 2023 నవంబరులో సేవల ఎగుమతులు 2,811 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి.

# భారీ నష్టాల్లో దేశీయ సూచీలు..
# వెయ్యి పాయింట్లకు పైగా కోల్పోయిన సెన్సెక్స్..




**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా ఫెడరల్ బ్యాంక్ బుధవారం వడ్డీ రేట్లను ప్రకటించనున్న నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. బ్యాంకింగ్, ఆటో, ఐటీ, మెటల్స్ రంగంలో అమ్మకాలు వెల్లువెత్తడంతో దేశీయ సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన మార్కెట్ రోజంతా అదే ధోరణిలో కొనసాగింది. ఈ దెబ్బకు సెన్సెక్స్ వెయ్యి పాయింట్లకు పైగా నష్టపోయింది. నిఫ్టీ మళ్లీ 24, 350 దిగువకు పడిపోయింది. సోమవారం ముగింపు (81, 748)తో పోల్చుకుంటే 200 పైగా పాయింట్ల నష్టంతో మంగళవారం ఉదయం మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత నష్టాలు మరింత పెరిగాయి. ఒక దశలో 1100 పాయింట్లకు పైగా కోల్పోయి 80, 612 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. చివరకు 1064 పాయింట్ల నష్టంతో 80, 684 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. వంద పాయింట్లకు పైగా నష్టంతో రోజును ప్రారంభించింది. రోజంతా నష్టాల్లోనే కొనసాగి చివరకు 332 పాయింట్ల నష్టంతో 24, 336 వద్ద రోజును ముగించింది.



## గూగుల్ మ్యాప్ తెచ్చిన తంటా.. బురదలోకి దూసుకెళ్ళిన కారు



**చెన్నై-నవభూమి:** గూగుల్ మ్యాప్ చూపిన మార్గంలో ఓ డాక్టర్ దంపతులు కారులో వెళ్లి చేతిబిడ్డతో పాటు బురదలో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ధర్మపురి జిల్లా నల్లంపల్లికి చెందిన పళనిస్వామి (27), కృత్తిక (27) అదే ఇద్దరు డాక్టర్లు నాలుగు నెలల చంటిబిడ్డ, కృత్తిక బంధువు పావేందర్ (25) అనే డాక్టర్ కలిసి కారులో పళని మురుగన్ ఆలయానికి బయలుదేరారు. కారును పావేందర్ నడిపాడు. ఆదివారం వేకువజామున ఆ కారు కరూరు - దిండుగల్ ఫోర్‌వేలో తమ్మనపట్టి ఫ్లైఓవర్ దాటింది. అక్కడి నాలుగురోడ్ల కూడలిలో కారు ఎటువైపు నడపాలో తెలియక పావేందర్ గూగుల్ మ్యాప్ ఆన్ చేశారు. ఆ మ్యాప్ ద్వారా వచ్చిన మెసేజ్ ప్రకారం కారును కుడి వైపు తిప్పారు. ఆ కారు బురదగా ఉన్న మట్టిరోడ్డులో చిక్కుకుంది. ముందుకు, వెనుకకు కదలలేక బురదలో కారు కూరుకుపోయింది. వేకువజాము కావటంతో ఆ మార్గంలో జనసంచారం కూడా లేకపోవడంతో పళనిస్వామి, పావేందర్, కృత్తిక ముగ్గురూ కలిసి కారును కదిల్చేందుకు ప్రయత్నించినా కుదరలేదు. అగ్నిమాపక శాఖ అధికారులకు ఫోన్ చేయడంతో వేడచందూరు నుండి అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని కారును బురదలో నుంచి బయటకు తీశారు. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన మార్గంలో ప్రయాణించిన ఆ డాక్టర్లు చివరకు పళని క్షేత్రానికి చేరుకున్నారు.

# కాంట్రాక్టుకు లంచం

**న్యూఢిల్లీ-నవభూమి:** భారత కుబేరుడు గౌతమ్ అదానీపై అమెరికా సంస్థల ఆరోపణల వేడి చల్లారకముందే.. ఇప్పుడు అలాంటి లంచాల కథే మరొకటి వెలుగుచూసింది. ఈసారి లంచం ఇచ్చింది అమెరికా కంపెనీలు. పుచ్చుకున్నది భారతీయ ప్రముఖ సంస్థల అధికారులు, ఇతర దేశాల్లోని సంస్థలు. అయితే కేసుల్లేకుండా చేయడానికి లంచాలు ఇచ్చిన తమ కంపెనీలపై అమెరికా ప్రభుత్వం భారీ పెనాల్టీ విధించింది. ఆ కంపెనీలు ఇచ్చిన ముడుపులపై 300 శాతం అధికంగా జరిమానా వేసి ప్రాసిక్యూషన్‌ను తప్పించినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (సెక్) ఆదేశాలను బట్టి జరిమానాలు చెల్లించిన కంపెనీల్లో మూగ్ ఇంక్, ఒరాకిల్ కార్పొరేషన్, అల్బెమార్లె కార్పొరేషన్ ఉన్నాయి. మూగ్ ఇంక్‌కు భారత్‌లో అనుబంధ సంస్థ అయిన మూగ్ మోషన్ కంట్రోల్స్ ప్రైవేట్స్ లిమిటెడ్ (ఎంఎంసీపీఎల్) ద్వారా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్), సౌత్ సెంట్రల్ రైల్వే రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (ఆర్‌డీఎసఓ) అధికారులకు లంచం ఇచ్చి కాంట్రాక్టులు దక్కించుకున్నట్లు అక్టోబరు 11న సెక్ పేర్కొంది.

ఆగస్టు 2020లో "ఏజెంట్ ఏ"ని నియమించుకోవడం ద్వారా సౌత్ సెంట్రల్ రైల్వే టెండర్ల జాబితా కంపెనీల్లో మూగ్ చోటు దక్కించుకుందని, ఆ తర్వాత నెలలో 34,323 డాలర్ల విలువైన కాంట్రాక్టు విజేతగా నిలిచిందని సెక్ పేర్కొంది. ఈ కాంట్రాక్టులో 10 శాతం కమిషన్ మూగ్ ఇచ్చినట్లు వెల్లడించింది. ఇక నవంబరు 2021లో హెచ్ఏఎల్‌కు విడిభాగాలు, సేవలు అందించే 13,99,328 డాలర్ల కాంట్రాక్టు దక్కించుకునేందుకు హెచ్ఏఎల్ అధికారి ఒకరికి 2.5% కమిషన్ ఇచ్చినట్లు సెక్ తెలిపింది. హెచ్ఏఎల్, రైల్వేలకు సుమారు 5 లక్షల డాలర్లు మూగ్ లంచం ఇచ్చినట్లు సెక్ చెప్పింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీ)తో పాటు ఇండోనేసియా, వియత్నాంలోని కంపెనీల కాంట్రాక్టుల కోసం అల్బెమార్లె కార్పొరేషన్ భారీగా ముడుపులు ఇచ్చి దక్కించుకున్నట్లు గతేడాది సెక్ పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 700కు పైగా కంపెనీలకు రిఫైనింగ్ సొల్యూషన్స్‌ను అల్బెమార్లే సరఫరా చేస్తోంది. 2009-2017 మధ్య ఐవోసీతో సంబంధాలు నెరిపింది. 2017లో 63.5 మిలియన్ల డాలర్లు లంచం ఇస్తూ అమెరికా అధికారులకు దొరికింది.

**ఒరాకిల్ కూడా అదే దారిలో**

టెక్ దిగ్గజం ఒరాకిల్ కార్పొరేషన్ ఇండియాతో పాటు యూఏఈ, తుర్కియేల్లో అవినీతి చర్యలకు పాల్పడినట్లు సెక్ తెలిపింది. ఓ ట్రాన్స్‌పోర్టేషన్ కంపెనీ నుంచి 2019లో ఒరాకిల్ సేల్స్ ఉద్యోగులు అధిక రాయితీ పొందారని, ఆ కంపెనీలో ఎక్కువ భాగస్వామ్యం రైల్వేకు ఉందని తెలిపింది. రాష్ట్ర యాజమాన్యంలోని ఓ సంస్థ నిధుల విడుదల విషయంలో 6.8 మిలియన్ డాలర్ల ముడుపులు చెల్లించినట్లు వెల్లడించింది.

**జరిమానా ఇలా..**

హెచ్ఏఎల్, రైల్వేల్లో 5 లక్షల డాలర్లకుపైగా ముడుపులు ఇస్తూ దొరికిన మూగ్ ఇంక్‌కు సెక్ 1.68మిలియన్ల డాలర్లకుపైగా ఫైన్ వేసింది.

ఇండియన్ రైల్వేస్, యూఏఈ, తుర్కియేల్లో 6.8 మిలియన్ డాలర్లు లంచం ఇచ్చిన ఒరాకిల్ కార్పొరేషన్‌కు 23 మిలియన్ డాలర్లు పెనాల్టీ విధించి సెక్ కేసు సెటిల్ చేసింది.

ఐవోసీతో పాటు ఇండోనేసియా, వియత్నాంలో 63.5 మిలియన్ డాలర్లకు పైగా లంచాలు ఇచ్చిన అల్బెమార్లె కార్పొరేషన్‌కు 198 మిలియన్ డాలర్ల భారీ జరిమానా విధించింది.

## బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం..

**చెన్నై-నవభూమి:** వరద బాధితులను ఆదుకోవడంలో డీఎంకే ప్రభుత్వం విఫలమైం దని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ఆరోపించారు. టి.నగర్‌లోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయమైన కమలాలయంలో సోమవారం ఉదయం అన్నామలై అధ్యక్షతన పార్టీ కేంద్ర కమిటీ నిర్వాహకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీలంక, బెహ్రైన్ తదితర దేశాల్లోని జైళ్లలో ఖైదీలుగా ఉన్న తమిళుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు, రాష్ట్రంలో బీజేపీ బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలు, 2026లో రాష్ట్ర అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో స్థానిక పార్టీలతో పొత్తు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అన్నామలై మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల గురించి వాతావరణశాఖ ముందే రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ హైకమాండ్ ఇన్‌ఛార్జులు అరవింద్ మేనన్, పొంగులేటి సుధాకర రెడ్డి ప్రిసీడియం కార్యదర్శులు కేశవ వినాయగం, సీనియర్లు పొన్ రాధాకృష్ణన్, డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, హెచ్ రాజా, కేపీ రామలింగం, వీపీ దొరైస్వామి, చక్రవర్తి, ఎమ్మెల్యే నాయనార్ నాగేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌షోలో సందర్శకుల మృతికి ఎవరు బాధ్యులు...



**చెన్నై-నవభూమి:** చెన్నై ఎయిర్ షోలో అపశృతి జరిగి సందర్శకులు మృతిచెందితే ఎవరిని బాధ్యులను చేశారని సినీ నటుడు, బీజేపీ నేత శరత్ కుమార్ ప్రశ్నించారు. హైదరాబాద్ నగరంలోని సంధ్య థియేటర్ వద్ద 'పుష్ప-2' చిత్రం ప్రీమియర్ ప్రదర్శన సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ చనిపోవడంతో ఈ ఘటనకు సంబంధించి హీరో అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడంపై శరత్‌కుమార్ స్పందించారు. ఎయిర్ షోలో అపశృతి జరిగి సందర్శకులు చనిపోతే ఎవరిని బాధ్యులు చేశారని ప్రశ్నించారు. సంధ్య థియేటర్‌కు అల్లు అర్జున్ వస్తారని ముందుగానే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చివుంటారని పేర్కొన్నారు. అయినప్పటికీ సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో కూడా హీరో అల్లు అర్జున్‌ను బాధ్యుడిని చేయడం భావ్యం కాదని, దీన్ని రాచకొండ సీపీ సుధీర్ బాబు పరిశీలించాలని కోరారు. అలాగే, హీరో మోహన్ బాబు నివాసంలోకి హద్దు మీరి కొందరు ప్రవేశించడం వల్లే ఆ దాడి ఘటన జరిగిందన్నారు. ఆయన మంచి నటుడని, కుటుంబ వివాదంలో మీడియా అత్యుత్సాహం ప్రదర్శించిందని శరత్ కుమార్ విమర్శించారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. రెండు రోజులు భారీ వర్షసూచన



**చెన్నై-నవభూమి:** దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య ప్రాంతంలో తాజాగా అల్పపీడనం ఏర్పడిందని, ఇది మరో రెండు రోజుల్లో మరింత బలపడి సముద్రతీర జిల్లాల వైపు పశ్చిమ వాయువ్య దిశగా పయనించనున్నదని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ అల్పపీడనం కారణంగా రానున్న రెండు రోజుల్లో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.


ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా సోమవారం దక్షిణ బంగళాఖాతం మధ్య ప్రాంతంలో ఓ అల్పపీడనం రూపుదిద్దుకుందని, అది బలపడి పడమర, వాయువ్య దిశలలో సముద్రతీర ప్రాంతాల వైపుగా కదులుతుందని, ఇప్పటికే దీని ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిశాయని అధికారులు వివరించారు. అవార్డు అందిన మరునాడే ఆపేశారు.

## స్కూటర్ బాంబు పేలి రష్యా న్యూక్రియర్ డిఫెన్స్ చీఫ్ కిరిలోవ్ మృతి



**మాస్కో-నవభూమి:** రష్యా రాజధాని మాస్కోలో స్కూటర్ బాంబు పేలింది. ఈ ఘటనలో రష్యా న్యూక్లియర్, కెమికల్ అండ్ బయోలాజికల్ డిఫెన్స్ చీఫ్ జనరల్ ఇగోర్ కిరిలోవ్ మృతి చెందడం సంచలనం సృష్టించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అధికారిక నివాసానికి 7 కిలోమీటర్ల దూరంలోనే ఈ పేలుడు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. రైజాన్ స్కీ ప్రాస్పెక్ట్ ప్రాంతంలోని ఓ అపార్ట్ మెంట్ వెలుపల ఈ పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో కిరిలోవ్ సహాయకుడు కూడా మృతి చెందాడు. ఈ స్కూటర్ బాంబు పేలుడు వెనుక ఉక్రెయిన్ హస్తం ఉండొచ్చని రష్యా నాయకత్వం అనుమానాలు వ్యక్తం చేసింది.

## సావర్కర్‌కు భారతరత్న ఇవ్వాలి, కాంగ్రెస్ సైతం ఆ పని మానాలి



**న్యూఢిల్లీ-నవభూమి:** 'మహా వికాస్ అఘాడి'లోని తమ భాగస్వామ్య పార్టీ కాంగ్రెస్‌కు ఉద్ధవ్ థాకరే హితవు పలుకుతూ, సావర్కర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ మాట్లాడటం మానుకోవాలని, బీజేపీ సైతం నెహ్రూను టార్గెట్ చేసి మాట్లాడవద్దని అన్నారు. సావర్కర్‌కు భారతరత్న ఇవ్వాలి, కాంగ్రెస్ సైతం ఆ పని మానాలి

ముంబై: హిందుత్వ సిద్ధాంతకర్త వీర సావర్కర్ కు దేశ అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న" ఇవ్వాలని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన నేత ఉద్ధవ్ థాకరే డిమాండ్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ శీతాకాల సమావేశాల కోసం నాగపూర్‌లో ఉన్న థాకరే మీడియాతో మాట్లాడుతూ, వీరసావర్కర్‌కు బీజేపీ ఎందుకు భారతరత్న ఇవ్వలేదని ప్రశ్నించారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలని పునరుద్ఘాటించారు. "దేవేంద్ర ఫడ్నవిస్ సీఎంగా ఉన్నప్పుడు ఇదే డిమాండ్‌పై ప్రధానమంత్రి మోదీకి లేఖలు రాశారు. దాని సంగతేమైంది? ఇప్పటికీ వీరసావర్కర్‌కు భారతరత్న ప్రకటించలేదు. ఇవాళ కూడా ఆయనే (ఫడ్నవిస్) సీఎంగా ఉన్నారు. ఇప్పుడు కూడా ఆయన డిమాండ్‌ను బీజేపీ పరిశీలించకపోతే వీరసావర్కర్ గురించి మాట్లాడే హక్కు బీజేపీకి లేనట్టే" అని థాకరే అన్నారు.

**కాంగ్రెస్ సైతం దూరంగా ఉండాలి..**

'మహా వికాస్ అఘాడి'లోని తమ భాగస్వామ్య పార్టీ కాంగ్రెస్‌కు ఉద్ధవ్ థాకరే హితవు పలుకుతూ, సావర్కర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ మాట్లాడటం మానుకోవాలని, బీజేపీ సైతం నెహ్రూను టార్గెట్ చేసి మాట్లాడవద్దని అన్నారు. గతం గురించి ప్రస్తావించడం మాని భవిష్యత్ నిర్మాణంపై దృష్టి పెట్టాలన్నారు. ఆ ఇద్దరు నేతలు (సావర్కర్, నెహ్రూ) ఏ నిర్ణయాలు తీసుకున్నారో అవి అప్పటి కాలానికి తగినవని అన్నారు. మోదీ సైతం నెహ్రూ పేరును పదేపదే లేవనెత్తకుండా సంయమనం పాటించాలని సూచించారు.

# మోదీ పోస్టుపై బంగ్లాదేశ్ అక్కసు



**న్యూఢిల్లీ-నవభూమి:** 'విజయ్ దివస్' ను "1971లో భారత్ సాధించిన చారిత్రక విజయం"గా పేర్కొంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (%ఛ్రీతీవఅఎతీఖ వీశీఎఱ%) చేసిన పోస్టుపై మహమ్మద్ యూనుస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంలోని పలువురు మంత్రులతో సహా అక్కడి రాజకీయనేతలు అక్కసు వెళ్లగక్కారు. "ఇండియా కేవలం మిత్రదేశంమాత్రమే, అంతకుమించి చేసిందేమీ లేదు" అంటూ 'విజయ్ దివస్' హుందాతనం తగ్గించేలా వ్యాఖ్యలు చేశారు.

**మోదీ సందేశం**

విజయ దివస్ సందర్భంగా సాహస జవాన్లు, అమరవీరులను మోదీ స్మరించుకుంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు. "ఈరోజు విజయ్ దివస్. 1971లో భారతదేశ చారిత్రక విజయానికి తమ ప్రాణాలు అర్పించిన అమరవీరులు, సాహస జవాన్లను సంస్మరించుకునే రోజు. వారి అంకితభావం, చెక్కుచెదరని పట్టుదల మనదేశానికి రక్షాకవచంగా, గర్వకారణంగా నిలుస్తోంది. వారి అసామాన్య సాహసం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. భవిష్యత్ తరాలకు వీరు స్ఫూర్తిదాయకం" అని మోదీ ప్రశంసించారు. పాకిస్థాన్ సైన్యం 1971 డిసెంబర్‌లో భారత బలగాల ముందు లొంగిపోయిన రోజును 'విజయ్ దివస్'గా జరుపుకొంటాం. బంగ్లాదేశ్ మాత్రం మార్చి 26న 'ఇండిపెండెన్స్ డే' జరుపుతుంది. భారత్ కీలక సాయంతో 'లిబరేషన్ వార్' ముగిసిన తొమ్మిది నెలల తర్వాత డిసెంబర్ 16న బంగ్లా రాజధానిగా ఢాకా ఏర్పడింది.

**బంగ్లా అక్కసు**

కాగా, భారత ప్రధానిమంత్రి నరేంద్ర మోదీ 'విజయ్ దివస్'ను 1971లో భారత్ సాధించిన చారిత్రక విజయంగా పేర్కొంటూ చేసిన పోస్ట్?పై బంగ్లా నేతలు నిరసన వ్యక్తం చేశారు. "బంగ్లేదేశ్ విజయం సాధించిన రోజు 1971 డిసెంబర్ 16. ఈ విజయానికి భారత్ చేయూత నిచ్చిందే కానీ అంతకు మించి ఏమీ లేదు" అని మహమ్మద్ యూనుస్ న్యాయ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ వ్యాఖ్యానించారు. వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమం నేత హస్నత్ అబ్దుల్లా సైతం మోదీ సోషల్ మీడియా పోస్ట్‌పై నిరసన తెలిపారు. "ఇది బంగ్లా విముక్తి పోరాటం. పాకిస్థాన్ నుంచి బంగ్లా స్వాతంత్ర్య కోసం జరిగిన పోరు. కానీ మోదీ మాత్ర ఇండియా చేసిన పోరాటం, విజయం తమదేనన్నట్టు చెబుతున్నారు. తద్వారా బంగ్లాదేశ్ ఉనికిని విస్మరిస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, బంగ్లా నేతల వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ వెంటనే స్పందించలేదు.

**ఇండో-బంగ్లా సంబంధాలు**

1971 డిసెంబర్ 16వ తేదీని పాకిస్థాన్‌పై సాధించిన విజయంగా ఏటా భారత్, బంగ్లాదేశ్ జరుపుకొంటాయి. రెండు దేశాల్లో జరిగే వేడుకలకు నాటి యుద్ధంలో పాల్గొన్న రిటైర్డ్ సైనికులు, సేవలందించిన అధికారులను ఇరుదేశాలు ఆహ్వానించుకుంటాయి. ఈ ఏడాది కూడా బంగ్లా విముక్తి పోరాటంలో పాల్గొన్న ఎనిమిది మంది భారత మిలటరీ వెటరన్లు ఢాకా వెళ్లగా, బంగ్లా ఆర్మీకి చెందిన ఎనిమిది మంది వార్ వెటరన్లు కోల్‌కతా వచ్చారు. బంగ్లాదేశ్‌లో ఇటీవల మైనారిటీ హిందువులపై వరుస దాడులు జరగడంతో భారత్-బంగ్లా మధ్య సంబంధాలు బలహీనపడ్డాయి.

# కలుషితం నుంచి కాపాడుకోవాలి..

## 30 నుంచి 'నిర్మల తుంగభద్ర అభియాన్'



**బళ్లారి(బెంగళూరు)-నవభూమి:** కొప్పళ జిల్లా ప్రజల జీవనాడి తుంగభద్ర నది రోజు రోజుకూ కలుషితమవుతోంది. సాగు, తాగు నీరందించే నది పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నదిలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలతో నిండిపోతోంది. తాలూకాలోని మునిరాబాద్ నుంచి హులిగి మార్గం వరకు కాలుష్య అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తర కర్ణాటకలోని హులిగమ్మ దేవి, హులిగమ్మను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు నదిలో స్నానాలు ఆచరించి బట్టలు, ప్లాస్టిక్ ఆహార పదార్థాలను అక్కడే పారేస్తున్నారు.

దీంతో నదిలో వ్యర్థాలు పెరుగుతూనే ఉన్నాయి. ప్రతి మంగళ, శుక్రవారం, పౌర్ణమి రోజుల్లో లక్షలాది మంది భక్తులు హులిగిని దర్శించుకుంటారు. భక్తుల స్నానాల కారణంగా కాలుష్యం పెరుగుతోంది. ఇక్కడ స్నానాలు చేయవద్దంటూ హులిగి ఆలయ నిర్వాహక బోర్డు ఇప్పటికే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసింది. అయినా భక్తుల ధోరణిలో మార్పు రాలేదు. ఇక ఆనెగొంది చుట్టు ప్రక్కల అధికంగా వ్యర్థాలు నదిలో చేరుతున్నాయి. కంప్లి వంతెన వద్ద చెత్తాచెదారాలు అధికంగా చెత్త పారవేస్తున్నారు. నది సమీపంలోని ఫ్యాక్టరీలు, చుట్టుప్రక్కల పట్టణాలు, గ్రామాల నుంచి అధికంగా వ్యర్థాలు నదిలోకి వదులుతున్నారు. నది కాలుష్యంపై ప్రజల్లో గతంలో జాగృతి కార్యక్రమాలు నిర్వహించినా అవి ఎక్కడా అమలు కావడం లేదు... ప్రజలు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం శివమొగ్గలోని జాతీయ స్వాభిమాన ఆందోళన సమితి, పర్యావరణ ట్రస్ట్ సంయుక్తంగా శృంగేరిలో గంగడికల్లు నుండి గంగావతి తాలూకా కిష్కింద వరకు పాదయాత్ర జరిపి "నిర్మాలా తుంగభద్రా అభియాన" ప్రారంభించింది. ఈ నెల 30న కొప్పళ జిల్లాలో అభియాన ప్రారంభం కానుంది. గంగావతిలో ఈ కార్యక్రమం ముగుస్తుంది. అభియాన కార్యక్రమంలో నది పరిశుభ్రత గురించి ప్రజల్లో జాగృతి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని నిర్వాహకులు తెలిపారు. నదులను ప్రేమిద్దాం... నదులను కాపాడుకుందాం... నదిలో పువ్వులు, ఆకులు, దండలు వేయవద్దని, జీవనదులను కలుషితం చెయ్యరాదంటూ ప్రధాన నినాదాలతో అభియానను చేపట్టనున్నారు.

## అవార్డు అందిన మరునాడే ఆపేశారు



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రఖ్యాత కర్ణాటక సంగీత గాయకుడు టి.ఎం.కృష్ణకు ప్రతిష్ఠాత్మక సంగీత కళానిధి ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారం ప్రదానం చేయడం మలుపులు తిరిగింది. ఆయనకు ఆదివారమే పురస్కారాన్ని బహూకరించగా, ఆయనను పురస్కార గ్రహీతగా గుర్తించకూడదంటూ సోమవారం సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకొంది. అదే సమయంలో ఈ ఉత్తర్వులు టి.ఎం.కృష్ణ విద్వత్తును గానీ, న్యాయ నిర్ణేతల విజ్ఞతనుగానీ తక్కువ చేయడం కిందికి రావని సుప్రీంకోర్టు స్పష్టం చేయడం గమనార్హం. ఎంఎస్ సుబ్బులక్ష్మి అవార్డును ఈ ఏడాది కృష్ణకు ఇవ్వాలని మద్రాస్ మ్యూజిక్ అకాడమీ నిర్ణయించింది. అయితే, సుబ్బులక్ష్మిపై కృష్ణ గతంలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, ఆమె పేరుతో ఉన్న అవార్డును ఆయనకు ఇవ్వకూడదని సుబ్బులక్ష్మి మనుమడు వి.శ్రీనివాసన్ అభ్యంతరం తెలిపారు. దీనిపై ఆయన తొలుత మద్రాసు హైకోర్టును ఆశ్రయించగా అవార్డును ప్రదానం చేయవచ్చంటూ ఈ నెల 13న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన వెంటనే సుప్రీంకోర్టులో అప్పీలు చేశారు. ఆదివారం కృష్ణకు అవార్డును ప్రదానం చేశారు. శ్రీనివాసన్ అప్పీలుపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. "పురస్కారాన్ని ఇప్పటికే అందజేసినందున కృష్ణను అవార్డు గ్రహీతగా గుర్తించకుంటే బాగుంటుందని భావిస్తున్నాం. ఆయన కూడా ప్రస్తుతానికి అవార్డు గ్రహీతనని చెప్పుకోకుంటే మంచిది" అని ఉత్తర్వుల్లో తెలిపింది. అంతకుముందు ధర్మాసనం ఎదుట వాడివేడిగా వాదోపవాదాలు జరిగాయు. పిటిషనర్ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎన్.వెంకట్రామన్ వాదించారు. సుబ్బులక్ష్మిని 'అతి పెద్ద నకిలీ', 'సాధువులా కనిపించే బార్బీ బొమ్మ' అంటూ కృష్ణ విమర్శించారని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

## వృక్షమాత తులసిగౌడ కన్నుమూత



**న్యూఢిల్లీ-నవభూమి:** బెంగళూరు పర్యావరణ ప్రేమికురాలు, వృక్షమాతగా పేరొందిన పద్మశ్రీ పురస్కార గ్రహీత తులసిగౌడ (86) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె సోమవారం తుదిశ్వాస విడిచారు. ఉత్తర కన్నడ జిల్లా అంకోలా తాలూకా హొన్నాళి గ్రామానికి చెందిన తులసిగౌడ హాలక్కి బుడకట్టు (ఆదివాసీ) తెగకు చెందినవారు. ఆమె 30వేలకుపైగా మొక్కలు నాటి, సంరక్షించారు. దీంతో 2021లో ఆమెకు పద్మశ్రీ పురస్కారం దక్కింది. ఉత్తర కన్నడ జిల్లావ్యాప్తంగా ఆమె పర్యావరణంపై సుదీర్ఘకాలం నిస్వార్థంగా పనిచేశారు. బాల్యవివాహం చేసుకున్న ఆమె చిన్న వయసులోనే భర్తను కోల్పోయారు. అప్పటినుంచి పర్యావరణ ప్రేమికురాలిగా కొనసాగారు.

## ఓబీసీలకు కాంగ్రెస్ అన్యాయం

**న్యూఢిల్లీ-నవభూమి:** ఓబీసీలకు కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేసిందని కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ ఆరోపించారు. ఓబీసీలకు దక్కాల్సినవి ఆ పార్టీ దక్కనివ్వలేదని విమర్శించారు. వెనుకబడిన తరగతుల సాధికారత కేంద్రం డైరక్టర్ తూళ్ల వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో 'ఓబీసీలు, సామాజిక సంస్కరణలు, గవర్నెన్స్' అనే అంశంపై డాక్టర్ అంబేద్కర్ ఆంతర్జాతీయ కేంద్రంలో సోమవారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి ఓబీసీలలో పరివర్తన కనిపిస్తోందని, స్వాభిమానంతో జీవించాలని కోరుకుంటున్నారని అన్నారు. ఓబీసీల అభివృద్ధికి ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏపీ, తెలంగాణలో ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేస్తూ, ఓబీసీలకు అన్యాయం చేస్తున్నారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ ఆరోపించారు. కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని, తమ పార్టీ సరైన సమయంలో స్పందిస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని పట్టుకుని రాహుల్‌గాంధీ తిరుగుతున్నారని, అయితే కాంగ్రెస్ హయాంలోనే ఎమర్జెన్సీని విధించారని విమర్శించారు. దేశంలో ప్రజలంతా జమిలి ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నారని, జమిలి ఎన్నికలతో దేశానికి మేలు జరుగుతుందని అన్నారు.



## సికింద్రాబాద్ కాలేజ్‌లో రామ్‌కి ఏం పని..!

ఎనర్జిటిక్ స్టార్ రామ్ ప్రస్తుతం మహేష్ బాబు.పి దర్శకత్వంలో సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుంది. వీరిద్దరి కాంబో కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విభిన్న చిత్రాల దర్శకుడిగా పేరు సొంతం చేసుకున్న మహేష్ బాబు పి ఈ సినిమాను సైతం తనదైన శైలిలో రూపొందిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఈ సినిమా కోసం రామ్ సాగర్ అనే కాలేజ్ కుర్రాడి పాత్రలో కనిపించబోతున్నాడు. ఇటీవలే లుక్ రివీల్ అయ్యి అందరి దృష్టిని ఆకర్షించిన విషయం తెల్సిందే. ప్రస్తుతం షూటింగ్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమా అప్డేట్ కోసం రామ్ ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ప్రస్తుతం చిత్ర యూనిట్ సభ్యులు సికింద్రాబాద్‌లోని ఒక కాలేజ్‌లో షూటింగ్ చేస్తున్నారు. కాలేజ్‌కి సంబంధించిన సన్నివేశాల షూట్ జరుగుతుందని, రామ్‌తో పాటు హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారు. భాగ్యశ్రీ వెంట పడే సన్నివేశాలతో పాటు, కొన్ని కాలేజ్ గొడవలకు సంబంధించిన సీన్స్‌ను సికింద్రాబాద్ కాలేజ్‌లో దర్శకుడు మహేష్ బాబు పి షూట్ చేస్తున్నాడు అంటూ యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. . బాక్సాఫీస్ బ్లాస్ట్ అయ్యిందిగా.. రామ్ గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశ పరిచాయి.

నవచిత్ర






టాలీవుడ్‌లో వరుణ్ తేజ్‌తో కలిసి నటించిన 'కంచె' సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. తక్కువ సమయంలోనే మంచి పాపులారిటీని సొంతం చేసుకున్నా అదృష్టం కలిసి రాకపోవడంతో యంగ్ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కలేదు. బాలకృష్ణ వంటి బడా హీరోతో సినిమా చేసినా అది ఆమె కెరీర్‌ను మలుపు తిప్పలేక పోయింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అవుతున్నా ఈ అమ్మడు ఇంకా ఆఫర్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు, వీడియోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతున్నాయి. కంచె సినిమా తర్వాత ఈ అమ్మడు చేసిన సినిమాల్లో కొన్ని కమర్షియల్‌గా హిట్ అయినా కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. అయినా తన అందం వల్ల ఆఫర్లను సొంతం చేసుకుంటూ ఉంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అయినా అదే అందంతో ముద్దుగుమ్మ ప్రగ్యా ముద్దుగా కనిపిస్తుంది అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈమె అందం కారణంగానే ఇప్పటికీ ఆఫర్లు వస్తున్నాయని, లక్ కలిసి వస్తే ముందు ముందు అయినా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ దక్కించుకుంటుంది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇంత అందం ఉన్నా కాస్త ఎత్తు ఎక్కువ ఉండటం వల్ల కొందరు హీరోలు ఈమెను దూరం పెడుతున్నారు అనేది కొందరి అభిప్రాయం. ఏది ఏమైనా ఇంతటి అందాలకు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అనేది అభిమానుల అభిప్రాయం. సోషల్ మీడియాలో తాజాగా మరోసారి ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసింది.

## పల్చటి చీర కట్టులో అందాల క్లీవేజ్ షో

అందాల ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ మరోసారి క్లీ వేజ్ షోతో ఫోటోలను షేర్ చేసింది. పల్చటి చీర కట్టులో క్లీ వేజ్ షోతో కవ్విస్తున్న ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ ఫోటోలో సోషల్ మీడియాలో మరో సారి వైరల్ అవుతున్నాయి. ప్రగ్యా జైస్వాల్ గతంలో పలు అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసింది, చీర కట్టు ఫోటోలతో కన్నుల విందు చేసింది. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందాల ఆరబోత చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. పల్చటి చీర కట్టులో భలే ఉంది అంటూ ప్రతి ఒక్కరితోనూ ప్రశంసలు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలకృష్ణతో చేస్తున్న డాకు మహారాజ్ సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మరోసారి బాలయ్యతో కలిసి ప్రగ్యా విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకంను ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు.

## చరణ్ స్వామి ఇరుముడితో శబరిమల వెళ్లడం లేదా?



తెలుగు రాష్ట్రాల్లో నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో ఎక్కువగా అయ్యప్ప మాల ధారణ స్వాములు కనిపిస్తూ ఉంటారు. సినిమా ఇండస్ట్రీకి చెందిన కొందరు అయ్యప్ప మాలధారణ చేయడం మనం చూస్తూ ఉంటాం. గతంలో చిరంజీవి రెగ్యులర్‌గా అయ్యప్ప మాల వేసేవారు. కానీ ఇప్పుడు ఆ ఆనవాయితీని రామ్ చరణ్ కొనసాగిస్తున్నారు. ఎంత బిజీగా ఉన్నా, ఏ సినిమాల్లో నటిస్తున్నా, విదేశాల్లో ఉన్నా రామ్ చరణ్ అయ్యప్ప మాల ధరించడం అనేది మనం చూస్తూ ఉంటాం. ఈసారి చరణ్ మాలలో ఉన్నారు. ఇటీవల బిగ్‌బాస్ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్‌లో కనిపించిన చరణ్ అయ్యప్ప మాలలోనే ఉన్న విషయం తెల్సిందే. అయ్యప్ప మాల ధరించి ఉన్న రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమా ప్రమోషన్‌లో భాగంగా యూఎస్ఏ కి వెళ్లబోతున్నారు. డల్లాస్‌లో జరగబోతున్న భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి యూనిట్ సభ్యులతో కలిసి యూఎస్ ఫ్లైట్ ఎక్కబోతున్నారు. మాలలోనే చరణ్ యూఎస్ వెళ్లబోతున్నారు. అయితే వచ్చేప్పుడు మాత్రం ఆయన అయ్యప్ప మాల లేకుండా రాబోతున్నాడు. మెగా కాంపౌండ్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం రామ్ చరణ్ డల్లాస్‌లోని అయ్యప్ప స్వామి గుడిలో మాల విసర్జన చేయబోతున్నాడు. మాల విసర్జన తర్వాత చరణ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొంటారు అంటూ అక్కడి వారి నుంచి సమాచారం అందుతోంది. బాక్సాఫీస్ బ్లాస్ట్ అయ్యిందిగా.. రెగ్యులర్‌గా అయ్యప్ప మాల వేసే రామ్ చరణ్ చాలా అరుదుగా మాత్రమే కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి వారి దర్శనానికి వెళ్తారు. సాధారణంగా అయ్యప్ప భక్తులు ఎక్కువ శాతం మంది శబరిమల వెళ్లి మాల విసర్జన చేస్తారు. కానీ చరణ్‌తో పాటు కొందరు సెలబ్రిటీలు మాత్రం తమకు వీలున్న చోట మాల విసర్జన చేయడం మనం చూస్తూ ఉంటాం. ఈసారి రామ్ చరణ్ అయ్యప్ప మాల విసర్జన డల్లాస్‌లోని దేవాలయంలో చేయబోతున్నారు. మాల విసర్జన ఎక్కడ చేసినా చరణ్ యొక్క అయ్యప్ప స్వామి భక్తి గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఈతరం వారు అయ్యప్ప స్వామి మాల ధరించడం అది కూడా ఒక స్టార్ సెలబ్రిటీ అయ్యి ఉండి ఎన్నో పనులు ఉంటాయి, వాటన్నింటిని మేనేజ్ చేస్తూ మాలలో కొనసాగడం అనేది మామూలు విషయం కాదు. రామ్ చరణ్ డ్యూయెల్ రోల్‌లో నటించిన గేమ్ ఛేంజర్ సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మించాడు. కార్తీక్ సుబ్బరాజు ఈ సినిమాకు కథను అందించాడు. శంకర్ వింటేజ్ సినిమాలను చూసినట్లుగా గేమ్ ఛేంజర్ ఉంటుంది అంటూ మేకర్స్ చెబుతున్నారు.

## ప్రభాస్ కాలి గాయం ఎఫెక్ట్ ఆ మూడు సినిమాలపై..!



ప్రభాస్ సలార్, కల్కి సినిమాలో భారీ విజయాలను సొంతం చేసుకున్న నేపథ్యంలో తదుపరి సినిమాల విషయంలో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. స్త్రీ 2 సినిమా సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో అదే జోనర్‌లో రూపొందుతున్న రాజాసాబ్ సినిమా వెయ్యి కోట్ల సినిమా అంటూ ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. మారుతి అంచనాలకు తగ్గకుండా వరల్డ్ బిగ్గెస్ట్ హర్రర్ మూవీని రూపొందిస్తున్నాడు అనే నమ్మకంను నిర్మాత వ్యక్తం చేశారు. బాక్సాఫీస్ బ్లాస్ట్ అయ్యిందిగా.. రాజాసాబ్ సినిమాతో పాటు ఫౌజీ సినిమాను హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలుస్తుంది అనే నమ్మకంను ప్రతి ఒక్కరు వ్యక్తం చేస్తున్నారు. అంతటి నమ్మకం ఉన్న ఈ రెండు సినిమాలతో పాటు సందీప్ వంగ దర్శకత్వంలో స్పిరిట్ సినిమా మొదలు కాబోతుంది. 2025 ఆరంభంలోనే సినిమా పట్టాలెక్కాల్సి ఉంది. అదే ఏడాది ద్వితీయార్థంలో సినిమా షూటింగ్ పూర్తి కానుంది అంటూ భూషన్ కుమార్ ప్రకటించారు. కానీ ఈ మూడు సినిమాలు ప్రభాస్ కాలి గాయం కారణంగా ప్రభావితం అవుతున్నాయి. ప్రభాస్ రాజాసాబ్ సినిమాను జనవరిలో పూర్తి చేసి ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాల్సి ఉంది. కానీ ఆ పరిస్థితి లేదని ఇప్పుడు సమాచారం అందుతోంది. ప్రభాస్ గాయం కారణంగా కనీసం రెండు నెలల సమయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. దాంతో రాజాసాబ్ సినిమా షూటింగ్ చాలా ఆలస్యం కానుంది. అంతే కాకుండా డిసెంబర్ చివర్లో ఫౌజీ సినిమాకు డేట్లు ఇవ్వాలని ప్రభాస్ అనుకున్నాడు. కానీ ఫౌజీ సినిమాకు ఇప్పుడు డేట్లు ఇచ్చే పరిస్థితి లేదు. రాజాసాబ్, ఫౌజీ సినిమాలు కొలిక్కి వచ్చిన తర్వాత స్పిరిట్ సినిమాను పట్టాలెక్కించాలని ప్రభాస్ భావించాడు. కానీ ఆ రెండు సినిమాలు ఆగి పోవడం స్పిరిట్‌కు డేట్లు లేటు కావడం జరుగుతుంది. ఇటీవల కల్కి సినిమా జపాన్ ప్రమోషన్ కి రావడం లేదు అంటూ అక్కడి ఫ్యాన్స్‌కి లేఖ రాసిన సమయంలో ప్రభాస్ తన కాలికి గాయం అయ్యిందని, విశ్రాంతి తీసుకుంటున్నట్లుగా చెప్పాడు. సినిమా షూటింగ్ సమయంలో గాయం అయినా ఇప్పటి వరకు బయటకు రాలేదు. ప్రభాస్ ఆ విషయాన్ని చెప్తే కానీ తెలియదు. ఏ సినిమా షూటింగ్ సందర్భంగా గాయం అయ్యింది అనేది మాత్రం ప్రభాస్ క్లారిటీ ఇవ్వలేదు. కల్కి సినిమాను జపాన్‌లో భారీ ఎత్తున విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. నాగ్ అశ్విన్‌తో పాటు ఇతర యూనిట్ సభ్యులు జపాన్ వెళ్తున్నారు. జనవరి మొదటి వారంలోనే కల్కి 2898 ఏడీ సినిమా ప్రేక్షకుల ముందుకు వెళ్లబోతోంది.

## పుష్ప 2-. 7 ఏళ్ళ రికార్డ్ బ్రేక్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప 2' మూవీ కలెక్షన్స్ సునామీ ఇంకా కొనసాగుతూనే ఉంది. తగ్గేది లే అంటూ థియేటర్స్ లో ఈ సినిమా వసూళ్ళ పర్వం సాగుతోంది. రెండో వారంలో కూడా ప్రేక్షకులు ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతూ ఉండటం విశేషం. సుకుమార్ రైటింగ్, అల్లు అర్జున్ యాక్టింగ్ కి అన్ని వర్గాల ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. అందుకే ఈ స్థాయిలో కలెక్షన్స్ వస్తున్నాయి. కేవలం 11 రోజుల్లోనే 1300 కోట్ల కలెక్షన్స్ ని అందుకోవడం ద్వారా 'పుష్ప 2' సరికొత్త రికార్డ్ నమోదు చేసింది. హిందీలో కూడా 561 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ ని అందుకొని జెట్ స్పీడ్ తో ఈ చిత్రం దూసుకుపోతోంది. హిందీలో అత్యధిక కలెక్షన్స్ అందుకున్న డబ్బింగ్ మూవీగా 'బాహుబలి 2' ఉండేది. ఏడేళ్లుగా ఈ సినిమా రికార్డ్ పదిలంగా ఉంది. అయితే 'పుష్ప 2' కేవలం 11 రోజుల్లోనే ఈ రికార్డ్‌ని బ్రేక్ చేసేసింది. ఇప్పుడు హిందీలో కూడా అత్యధిక కలెక్షన్స్ అందుకోబోయే చిత్రంగా నెంబర్ వన్ స్థానంలోకి ఈ మూవీ వెళ్లబోతోంది. దేశంలోనే అత్యధిక కలెక్షన్స్ అందుకున్న సినిమాల జాబితాలో కూడా టాప్ 3లోకి 'పుష్ప 2' వచ్చింది. ఈ కలెక్షన్స్ అందుకోవడానికి 'బాహుబలి 2'కి 16 రోజుల సమయం పట్టింది. అయితే 'పుష్ప 2' మాత్రం కేవలం 11 రోజుల్లోనే సాధించింది. అంటే యావరేజ్‌గా ఈ మూవీ రోజుకి 118 కోట్ల మేరకు కలెక్ట్ చేసిందని చెప్పొచ్చు. నార్త్ అమెరికాలో కూడా ఈ మూవీ కలెక్షన్స్ 14 మిలియన్ డాలర్స్‌కి దగ్గరగా ఉంది. సోమవారం నార్త్ అమెరికాలో ఈ చిత్రం 175 డాలర్స్ కలెక్ట్ చేసింది. బాక్సాఫీస్ బ్లాస్ట్ అయ్యిందిగా.. దీంతో టోటల్ నార్త్ అమెరికాలో $13,028,000 కలెక్షన్స్ అందుకుంది. ఇక 12వ రోజైన సోమవారం దేశ వ్యాప్తంగా ఈ సినిమాకి 19474 షోలు పడ్డాయి. తద్వారా 26.49 కోట్ల కలెక్షన్స్‌ని ఈ మూవీ సాధిస్తే అందులో 20.39 కోట్లు కేవలం హిందీ నుంచి వచ్చాయి. రెండో శుక్రవారంతో పోల్చుకుంటే రెండో సోమవారం కేవలం 29% శాతం మాత్రమే కలెక్షన్స్ తగ్గాయి. దీనిని బట్టి ఈ సినిమా సెకండ్ వీక్ డేస్ లో కూడా స్ట్రాంగ్ హోల్డ్‌తో ప్రేక్షకులని థియేటర్స్‌కి రప్పిస్తుందనే మాట వినిపిస్తోంది. సెకండ్ ఫ్రైడే ఈ సినిమా దేశ వ్యాప్తంగా 19,845 షోలలో ప్రదర్శించబడింది. వీటి ద్వారా 37.34 కోట్లు గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. హిందీలోనే 28.48 కోట్లు వసూళ్లు చేసింది. దీనిని బట్టి నార్త్ ఇండియా బెల్ట్ లో పుష్ప 2 సినిమాకి ఏ స్థాయిలో ఆదరణ వస్తుందో అర్థం చేసుకోవచ్చు.

## ఇండియా 252/9.. తప్పిన ఫాలోఆన్ గండం



**బ్రిస్బేన్–నవభూమి:** ఫాలో ఆన్ గండం నుంచి గట్టెక్కింది టీమిండియా. బ్రిస్బేన్ టెస్టులో నాలుగవ రోజు పలుమార్లు వర్షం వల్ల ఆటకు అంతరాయం కలిగినా.. ఆట ముగిసే సమయానికి ఇండియా 9 వికెట్ల నష్టానికి 252 రన్స్ చేసింది. పదో వికెట్‌కు బుమ్రా, ఆకాశ్‌లు కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ ఇద్దరూ అజేయంగా 39 రన్స్ జోడించారు. బుమ్రా 10,ఆకాశ్ దీప్ 27 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు. ఇంకా 193 రన్స్ వెనుకబడి ఉంది భారత్. రేపు అయిదో రోజు ఇరు జట్లు విజయం కోసం తీవ్రంగా శ్రమించే అవకాశాలు ఉన్నాయి.

## హేజిల్‌వుడ్‌కు గాయం.. టెస్టు సిరీస్‌కు దూరం



**బ్రిస్బేన్–నవభూమి:** ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ మళ్లీ గాయపడ్డాడు. దీంతో అతను భారత్‌తో జరిగే మిగితా రెండు టెస్టులకు దూరంకా నున్నాడు. కుడి కాలుకు చెందిన పిక్క కండరాల్లో నొప్పి వస్తోంది. దీని వల్ల ప్రస్తుత టెస్టుతో పాటు రాబోయే రెండు టెస్టులకు కూడా హేజిల్‌వుడ్ దూరం కానున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తన ప్రెస్ రిలీజ్‌లో పేర్కొన్నది. టెస్టు సిరీస్‌కు దూరం అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో.. అతని స్థానంలో మరో బౌలర్‌కు చోటు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. వార్మప్ సమయంలో హేజిల్‌వుడ్ కండరాలకు గాయమైంది. నాలుగవ రోజు కేవలం ఒక్క ఓవర్ మాత్రమే వేశాడు.
అడిలైడ్‌లో గాయం వల్ల ఆడలేకపోయిన హేజిల్‌వుడ్.. బ్రిస్బేన్‌లో ఆడినా మళ్లీ అతనికి గాయమైంది. పిక్క కండరాలకు గాయం వల్ల అతను సిరీస్‌కు దూరం అయ్యే ప్రమాదం ఉన్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. త్వరలో అతని స్థానంలో కొత్త బౌలర్‌ను ప్రకటించనున్నట్లు సీఏ పేర్కొన్నది. అడిలైడ్ టెస్టులో హేజిల్‌వుడ్ స్థానంలో ఆడిన స్కాట్ బోలాండ్.. మళ్లీ ఆసీస్ జట్టులో చేరే ఛాన్సున్నది. బాక్సింగ్ డే టెస్టుకు అతను

నవక్రీడ

## ఆ మహిళా క్రికెటర్‌కు ఫ్యామిలీ ఘన స్వాగతం.. ఎందుకో తెలుసా..?



**ముంబై–నవభూమి:** మహారాష్ట్ర రాజధాని ముంబై లోని ధారవి ఏరియాలో మహిళా క్రికెటర్ సిమ్రాన్ షేక్‌కు ఘన స్వాగతం లభించింది. సిమ్రాన్ కుటుంబసభ్యులు ఆమెను ఘనంగా స్వాగతించారు. మేళ తాళాలతో ఆమెను ఇంట్లోకి ఆహ్వానించారు. ఇంటిముందు పటాసులు కాల్చి సంబురాలు చేసుకునారు. పూల మాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఇదంతా ఎందుకు చేశారు..? ఇంతకూ ఎవరా మహిళా క్రికెటర్..? అని ఆలోచిస్తున్నారా..? అయితే వివరాల్లోకి వెళ్దాం. ఆ యువతి పేరు సిమ్రాన్ షేక్. ఆమె ఒక క్రికెటర్. ఇటీవల జరిగిన ఉమెన్ ప్రీమియర్ లీగ్ వేలంలో ఆమె భారీ ధర పలికింది. గుజరాత్ జియాంట్స్ జట్టు ఆమెను రూ. 1.9 కోట్లకు కొనుగోలు చేసింది. వేలం తర్వాత తొలిసారి ఆమె ఇంటికి చేరుకోవడంతో కుటుంబం ఘనంగా స్వాగతించింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: SHAIK SHAHANAZ, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com RNI No: TEL TEL: 82083